నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం | సెప్టెంబర్ 13, 2023 | www.navatelangana.com

19న ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఈనెల 19న కిల వరంగల్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాయుద్ధ నౌక గద్దర్ సంస్మరణ సభలు నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ కన్వీనర్ బోళ్ల బిక్షపతి తెలిపారు. మంగళవారం ఖిలా వరంగల్ చమన్ వద్ద గద్దర్ సంస్మరణ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ భారతవిప్లవ సాంస్కృతిక ఉద్యమ సేనాని గద్దర్ మరణం విప్లవశక్తులకు పీడిత ప్రజలకు తీరనిలోటన్నారు. 19న జరిగే గద్దర్ సాస్మరణ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగబెల్లి రాజన్ బాబు, మైదం రవన్న, మైదం బాబు, ధనుంజయ్, సారంగపాణి, శ్రీను, ప్రేమ్ సాగర్, రాజు, బిక్షపతి, నర్సింగం పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తున్న కేంద్ర, రాష్ట్రాలు

నవతెలంగాణ-నెక్కొండ



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ ఈ రాష్ట్రంలో దేశంలో కులాల పేరుతో,మతాల పేరుతో పరిపాలన సాగిస్తున్న బిజెపి, బిఆర్ఎస్ తెలంగాణ సెంటిమెంటుతో మరోసారి ప్రజల్ని మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు ముమ్మాటికి కమ్యూనిస్టులేనని సీపీఐ సభ్యులు పంజాల రమేష్ అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో కచ్చిర్ బండ కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం సిపిఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పంజాల రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అక్క పెళ్లి రమేష్, గన్నారపు రమేష్, మియాపురం గోవర్ధనచారి, దామర కృష్ణ, పాలక కవిత, మైదం యాకయ్య, సింగం వెంకటలక్ష్మి, బట్టు నాగరాజ్, నీరటి రజిత, ఎండి ఫయాజ్, దెబ్బేట కవిత, ఐలయ్య, వీరస్వామి, దెబ్బట వీరయ్య, శ్రీనివాస్, సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తల్లా ఆలోచించాలి



'అడుగుదూరంలో అన్ని సేవలు' కార్యక్రమంలో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా
రైతు పంటను ఎఫ్‌పీవోలో విక్రయించుకోవాలి
మహిళలు సమాజానికి ఆర్థిక పాఠాలు నేర్పాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

సమైక్య ప్రతినిధులు వ్యాపారవేత్తలవలే ఆలోచిస్తూ రైతులకు అధిక ధరలు కల్పించే సంస్థలుగా ఎఫ్‌పిఓలు ఎదగాలని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఎఫ్‌పిఓ అధ్యక్షురాలు చిర్ర సృజన ఆధ్వర్యంలో నిర్వహించిన అడుగుదూరంలో అన్నిసేవలు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ జిల్లా కలెక్టర్ అశ్విని తానాజీవాకాడేలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు వివిధరకాల రుణాల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని దానికి తగిన సహాయం చేయడానికి మావంతు కృషి చేస్తామన్నారు. రైతులకు ఆదాయం ఇచ్చే పంటలను ప్రోత్సహించాలని మహిళలు గొప్ప లక్ష్యాలను ముందు పెట్టుకొని మరిన్ని అద్భుత విజయాలను సాధించడానికి కృషి చేయాలన్నారు.

డ్రోన్లతో అధిక లాభాలు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్యం మాట్లాడుతూ వ్యవసాయానికి డ్రోన్లతో అధికలాభాలు సాధించవచ్చునని మహిళలు డ్రోన్ల, ఎంబ్రాయిడరీ శిక్షణ తీసుకొని విజయాలను సాధించాలన్నారు.

సాధించిన విజయాలు ....

ఎఫ్‌పిఓ అధ్యక్షరాలు చిర్ర సృజన మాట్లాడుతూ అక్షయ ఎస్‌పిఓ ద్వారారూ.1.40కోట్ల వ్యాపారం నిర్వహించగా రూ.4,33,415 ఆదాయం, అద్దె కేంద్రం ద్వారా రూ.24 లక్షల టర్నవర్ సాధించి రూ.9.46 లక్షల ఆదాయం సమకూర్చుకోవడం జరిగిందన్నారు.

దక్కని గౌరవం ....

గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సంఘాల సభ్యులకు అడుగుదూరంలో అన్నిసేవా కా ర్యక్రమాలు వివిధ ప్రోటోకాల్ నాయకులు, ఉన్నత అధికారులు, వారివారి సీట్లలో ఆసీనులుకాగా తహశీల్దార్ శ్రీనివాసఫణి కుమార్‌కు మాత్రం అధికారులకు సంబంధించిన సీట్లలో గౌరవం దక్కకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

వెంటనే తాత్కలిక మరమ్మతులు ....

మండల కేంద్రంలోని గత సంవత్సరం నుండి రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డు పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వర్షాలతో రోడ్లు జలమయం కావడంతో ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులకు అడుగు దూరంలో అన్నిసేవా కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యల రాకతో రోడ్డును తాత్కాలిక పనులు చేపట్టారు. అధికారులు, నాయకులు వస్తేనే పనులు చేపడతారా! అని ప్రజల సమస్యలు నాయకులకు తెలియవా అని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రాజెక్టు అధికారులు వైస్ రెడ్డి, రజిత, ప్రాజెక్ట్ డైరెక్టర్ మట్టపల్లి సంపత్ రావు, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, ఎస్పీఎంలు శ్రీనివాస్, వీరమల్లు, ఎంపీడీవో, ఎంపీపీ విజేందర్, జెడ్పీటీసీ పత్తినాయక్, సర్పంచ్ మల్లయ్య, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సరిత, మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, ఏపిఎంలు శ్రీను, కి షన్, కృష్ణమూర్తి, కిరణ్ ఎఫ్ఈఓ మండలాల కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు, నెక్కొండ, రాయపర్తి, పర్వతగిరి, సంగెం మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

నెలాఖరులోపు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

ఆయిల్‌ఫామ్ సాగు సమీక్షలో కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

సెప్టెంబర్ చివరులోగా అయిల్ ఫామ్ సాగు లక్ష్యాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ఆయిల్ ఫామ్ తోటల సాగు, పెంపకంపై వ్యవసాయశాఖ అధికారి ఉషాదయాళ్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్‌రావు, ఫామ్‌ఆయిల్ కంపెనీకి సంబంధించిన క్షేత్ర స్థాయి అధికారులు, డ్రిప్ కంపెనీలకు సంబంధించిన అన్ని కంపెనీలతో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలాఖరులోగా లక్ష్యాలు పూర్తి చేయాలని, అయి ల్ ఫామ్ తోటల విస్తీర్ణం ఏ మేరకు పెంచారు. బిందుసేద్యం ఎంతవరకు జరిగిందనే అంశాలపై జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి అధికారులను వారి వారి లక్ష్యాలు, సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైతే అనుకున్న లక్ష్యాలు సాధించ లేక పోవుటకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం జిల్లాకు సంబంధించిన నిర్దేశిత లక్ష్యం 10 వేల ఎకరాలకుగాను ఈ మూడు నెలల్లో దాదాపు 2007 ఎకరాలకు పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 2007 ఎకరాల్లో ఇప్పటివరకు1250 ఎకరాల్లో ఫామాయిల్ తోటలను నాటడం జరిగిందని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. మిగిలి పోయిన 750 ఎకరాల్లో రెండు, మూడు రోజుల్లో ప్లాంటేషన్ చేయించాలని అన్నిమండలాల వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు చేయవలసిన లక్ష్యం 2800 ఎకరాలకు గాను మిగిలి ఉన్న 800 ఎకరాలకు కొత్తగా రైతులను ఎంపిక చేసి వారి నుండి దరఖాస్తులు స్వీకరించి రైతువాటా డిడి కట్టించాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌కి సంబంధించి దరఖాస్తుల ను స్వీకరించు మొత్తం ప్రక్రియను ఈనెల చివరికల్ల పూర్తి చేయాలి బిందుసేద్య కంపెనీలను ఆదేశించారు. నెలాఖరు వరకు 2800 ఎకరాల లక్ష్యాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వారంలో ప్లాంటేషన్ ప్రోగ్రాం పూర్తి అవ్వాలని, రాబోయే రెండు మూడు వారాలకు సంబందించిన ప్రణాళిక సిద్ధం చేసుకుని దానికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రైతుల అవసరాలను ఉద్దేశించి ఎరువులు ఏమేరకు అందుబాటులో ఉన్నాయి ? యూరియా నిలువల వివరాలు జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉషాదయాళ్‌ను అడిగి తెలుసుకున్నారు. జిల్లావ్యవసాయ అధికారి ఉషాదయాళ్ జిల్లాలోని యూరియా వివరాలు జిల్లా కలెక్టర్ గారికి వివరించారు. జిల్లాలో ప్రస్తుతం అన్ని మండలాల్లో యూరియా నిలువల స్టాక్ వివరాలు తెలంగాణ మార్క్ ఫెడ్,డీలర్స్, కంపెనీ వేర్‌హౌజ్, హోల్‌సేల్స్ డీలర్స్ వద్ద మొత్తం 9407 మెట్రిక్ టన్నులు యూరియా నిలువలు ఉన్నాయని, మండలాల వారిగా 5160 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉన్నదని జిల్లా కలెక్టర్ అన్నారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు, రామ్ చరణ్ ఆయిల్ ఫామ్ ఇండస్ట్రీ జనరల్ మేనేజర్ సతీష్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

'పంచాయతీరాజ్' పునర్వ్యవస్థీకరణ

ఉమ్మడి వరంగల్‌కు కొత్తగా ఆరు కార్యాలయాలు - వరంగల్‌లో చీఫ్ ఇంజనీర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖను పునర్వ్యవస్థీకరించిన నేప థ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కొత్తగా 6 కార్యాలయాలు రానున్నాయి. ఇప్పటికే పలు కార్యాలయాలను వరంగల్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించినా, పూర్తిస్థాయి సిబ్బందిని మరో రెండు నెలల్లోపు నియమించే అవకాశముంది. అధికారులను మాత్రం ఇప్పటికే సర్దుబాటు చేశారు. వరంగల్ జిల్లాకేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ కార్యాలయాన్ని కొత్తగా మంజూరు చేశారు. దీంతోపాటు మరో 5 కొత్త కార్యాలయాలు వచ్చాయి. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమిస్తే పనుల్లో వేగమందుకునే అవకాశముంది.వరంగల్ కేంద్రంలో చీఫ్ ఇంజనీర్, క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి ఎస్ఇ కార్యాలయం, హన్మకొండలో క్వాలిటీకంట్రోల్‌కు సంబంధించి1 డివిజన్ కార్యాలయం,క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి హన్మకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాలకు ఒక్కో సబ్‌డివిజన్ కార్యాల యాలను మంజూరు చేశారు. పూర్తిస్థాయి సిబ్బందిని నియమిస్తే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖ పనులుత్వరితగతిన పూర్తయ్యే అవకాశముంది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌ను పూర్తిస్థాయిలో పునర్వ్యవస్థీకరించింది.

రాష్ట్రవ్యాప్తంగా 4కొత్త సిఇ కార్యాలయాలను, 12 కొత్త సర్కిళ్లు ఇందులో 8 పిఆర్ సర్కిళ్లు కాగా 4 క్వాలిటీ కంట్రోల్ సర్కిళ్లు, 11 డివిజన్లు ఏర్పాటు చేయగా, ఇందులో 7పిఆర్ డివిజన్లు, 4 క్వాలిటీ కంట్రోల్ డివిజన్లు, 60 సబ్ డివిజ న్లలో 37 కొత్త పిఆర్ సబ్ డివిజన్లు, 23 క్వాలిటీ కంట్రోల్ సబ్‌డివి జన్లు ఏర్పాటు చేసింది. నూతన కార్యాలయాల పరిధిని నిర్దేశించా ల్సి వుంది. ఈ పునర్వ్యవస్థీకరణతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కొత్తగా ఆరు కార్యాలయాలు వచ్చాయి. పూర్తిస్థాయి సిబ్బందిని నియమించ డంలో మాత్రం జాప్యం జరుగుతుంది. మరో రెండు నెలల్లో సిబ్బం దిని నియమించే అవకాశాలున్నాయని పంచాయతీరాజ్ ఇంజనీరిం గ్ అధికారులు చెబుతున్నారు. వరంగల్ జిల్లాకేంద్రంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ చీఫ్‌ఇంజనీర్ కార్యాలయాన్ని మంజూరు చేశారు. ఈ కార్యాలయాన్ని మంత్రి దయాకర్‌రావు ప్రారంభించారు. చీఫ్ ఇంజనీర్‌గా సీతారాంను నియమించారు. వరంగల్ జిల్లా కేంద్రంగా క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ కార్యాలయంఏర్పాటు చేసి సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఇ)ని నియమించారు.

ఉమ్మడి వరంగల్‌కు 6 కొత్త కార్యాలయాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు కొత్త కార్యాలయాలను మంజూరు చేశారు. వరంగల్ కేంద్రం గా చీఫ్ ఇంజనీర్‌కార్యాలయం, వరంగల్ కేంద్రంగా సూపరింటెండెంట్ ఇంజనీర్ (క్వాలిటీ కంట్రోల్) కార్యాలయం, హన్మకొండ జిల్లా కేంద్రంలో ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డివిజన్) కార్యాలయం, క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించిన ఒకసబ్‌డివిజన్ కార్యాలయం హన్మకొండకు, మరో సబ్‌డివిజన్ కార్యాలయం జనగామకు, ఒకస బ్ డివిజన్ కార్యాలయం భూపాలపల్లి జిల్లాకు మంజూరు చేశారు.

సిబ్బంది నియామకంలో తీవ్ర జాప్యం

వరంగల్, హన్మకొండ జిల్లా కేంద్రాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ చీఫ్‌ఇంజనీర్, క్యూసీఎస్ఇ కార్యాలయం, హన్మకొండలో డివిజన్‌కార్యాలయాన్ని మంత్రి దయాకర్‌రావు ప్రారంభించి అధికారులను నియమించినా, సిబ్బంది మాత్రం లేరు. పీఆర్ ఇంజనీరింగ్‌శాఖలో పునర్వ్యవస్థీకరణ పూర్తిచేసినా సిబ్బందిని సర్దుబాటు చేయడంలో తీవ్రజాప్యం జరుగుతుంది. ఇందుకు మరో రెండునెలలుపట్టే అవకాశముందని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. ఇదిలావుంటే పీఆర్‌లో ఖాళీలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వాల్సి వుంది. ఈ నియామకాలు పూర్తయితేనే పూర్తిస్థాయి సిబ్బంది నూతన కార్యాలయాలకు వచ్చే అవకాశముంది. కొత్తగా కార్యాలయాలను ఏర్పాటుచేసినా సిబ్బంది లేకపోతే పనులు చేయడం కష్టమేనని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అవినీతి నియంతపాలనకు చరమగీతం పాడాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి నియంత పాలనకు చిమరగీతం పాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని వర్ధన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ లో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ నూతనంగా వర్ధన్నపేట మండల అధ్యక్షులుగా నియమించినందుకు గాను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వరరావు, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నమిండ్ల శ్రీనివాస్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేస్తున్న నియంత పాలనకు చరమగీతంపాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సీని యర్ నాయకుల సహకారంతో వారి సూచనల మేరకు పార్టీ ని బలోపేతం కోసం కృషి చేస్తానని నాయకుల సమన్వయంతో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేకుండా వర్ధన్నపేట లో ఐక్యత తీసుకొస్తానన్నారు. పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తామని అన్నారు. ఈనెల 17న జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పాలనలో దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలు మైనార్టీలు ఎంతో నష్టపోయారని వారికి న్యాయం చేయడం కోసం కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి వారి కలనిజం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ చేసిన సోనియాగాంధీకి 2023 ఎలక్ష న్‌లో విజయం సాధించి ఆమెకు బ హుమతిగా తెలంగాణను ఇవ్వాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు తాళ్ల పెళ్లి యాదగిరి గౌడ్, వర్ధన్నపేట మండలం కిసాన్ సెల్ అధ్యక్షులు గుజ్జ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ సమ్మెట సుధీర్‌గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు కర్రమాలతిరెడ్డి, మల్లెపాక సమ్మయ్య, నల్ల తీగల రవి, చిరుమల భాస్కర్ సీనియర్ నాయకులు మహమ్మద్ అప్సర్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, అడ్వకేట్ బర్లా సహదేవ్, బండారి సతీష్, తాటికాయల దిలీప్, దశర థం, సుధాకర్, కర్ర ప్రశాంత్ రెడ్డి, కళ్లెపు రాజు, దాడి రమేష్ , ఎర్ర శ్రీకాంత్, సమ్మెట రాంబాబు, మహమ్మద్ మసూద్, ఆరెల్లి ప్రభాకర్, సదానందం, జలీల్ , కొంగ సాంబమూర్తి, గజ్జల సదానందం, తాటికాయల రాములు, ఏలియా, అంబేద్కర్, బిర్రు యాకయ్య, మరిపట్ల బాబు, వంగరి వెట్ల ఏలియా, సుదర్శన్ రాజు రమేష్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

నవతెలంగాణ-చెన్నారావుపేట



అక్రమ అరెస్టులకు భయపడేది లేదని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులను స్థానిక పోలీసులు బైండోవేర్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ ఎన్ని భయభ్రాంతులకు గురిచేసినా భయ పడేది లేదని, అక్రమ అరెస్టు లను కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. చెన్నారావుపేట మండలంలో కొన్ని వేల మంది రైతులకు పంట నష్టం చెక్కులు అందలేదని, అధికారులు స్థానిక బీఆర్ఎస్ నాయకుల తో కుమ్మక్కయి కేవలం బిఆర్ఎస్ వారికే ఎక్కువ శాతం పంట నష్ట పరిహార చెక్కులు రాయించు కున్నారన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని ఈ సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ కి బుద్ధి చెప్పడానికే సిద్ధమయ్యారన్నారు. పంట నష్టపోయిన రైతులను పారదర్శకంగా పార్టీలకు అతీతంగా ఆదుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు.

బైండోవర్ అయిన వారిలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ,యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, లక్క విజేందర్ తదతరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రహదారులు త్వరితగతిన పూర్తి చేయాలి : మేయర్

నవతెలంగాణ-వరంగల్



స్మార్ట్ రహదారుల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవా రం కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ అధికారు లతో కలసి నగరంలోని గవిచర్ల ఎక్స్ రోడ్ నుండి కరీమాబాద్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు మూడుకిలోమీటర్ల మేర కొనసాగుతున్న స్మార్ట్‌రోడ్ పనులను మేయర్ గుండు సుధారాణి 42, 41 వడివిజన్ల పరిధి లోని రంగశాయిపేట ఆర్య హాస్పిటల్ జంక్షన్ వద్ద, ఉర్సు రోడ్డు వద్ద అసంపూర్తిగా ఉన్న పనుల ను పరిశీలించారు. రహదారికి మధ్యలో ఉన్న గ్యాప్‌లను, అసంపూర్తిగా ఉన్న డ్రైన్లను నిర్మించాలని, స్థానిక ప్రాంత ప్రజలంతా వారు పడుతున్న ఇబ్బందులపై ఫిర్యాదులు చేస్తున్నారని కార్పొరేటర్లు తెలియజేస్తున్నారని, ఇలాంటిఫిర్యాదులు రాకుండా, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పనులు జరగాలని అన్నారు. ఆయా పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తయ్యేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం వరంగల్ చౌరస్తా వద్ద పూర్తయిన స్మార్ట్ రోడ్ ను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. డ్రైన్స్, ఫుట్ పాత్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. వర్షా కాలం నేపథ్యంలో ఎలాంటి దుర్ఘటనలు కలు గకుండా గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా రహదారులను తక్షణమే పరిశీలించి అవసరమైన చోట మ్యాన్ హోల్స్ కు మూతలు వేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట కార్పొ రేటర్లు గుండు చందన పూర్ణచందర్, పోశాల పద్మ స్వామి, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ శ్రీనివాస్, డీఈ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు : ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో నియోజకవర్గంలో ప్రైవేటు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు ఏర్పాటు చేసుకున్నామని ఎమ్మె ల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సృష్టికి మూల కారణం మహిళా అని మహిళ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షతో ప్రభుత్వం మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించింది అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 272 మహిళా ఆరోగ్య కేంద్రాలు ఉండగా వాటికి 100 కలుపుకుని నేటి నుండి 372 ఆరోగ్య మహిళ కేంద్రాలు మహిళలకు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గం లోని ఖానాపురం మండలానికి మహిళా కేంద్రాన్ని ప్రభుత్వం మంజూరు చేయడం చాలా సంతోషకరమని తెలిపారు.మహిళలు ప్రధానంగా ఎదుర్కొంటున్న ఎనిమిది రకాల ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించి సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్య మహిళకు శ్రీకారం చుడుతూ మహిళ కేంద్రాలు పనిచేస్తాయి అన్నారు. వారంలో ప్రతి మంగళవారం మహిళల కోసం ఎంపిక చేసిన ఆరోగ్య కేంద్రాల్లో మహిళలకు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు వ్యాధి నిర్ధారణ చికిత్సలతో పాటు ఉచితంగా మందులు కూడా అందిస్తారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గం మెడికల్ కాలేజ్ తో పాటు 650 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయడంలో కషిచేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు కతజ్ఞతలు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గం లో 50 పడకలతో ఉన్న ఆసుపత్రిని 450 పడకలకు పెంచుతూ నిర్మాణం చేస్తున్నామన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం దగ్గరలో ఉండడంతో నర్సంపేటలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ ప్రత్యేక కషితో మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడిసి ఎం ఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బత్తిని స్వప్న శ్రీనివాస్,డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్, డాక్టర్లు, నర్సులు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
బుధవారం || సెప్టెంబర్ 13, 2023 || www.navatelangana.com

కళ్లకు గంతలతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-హన్మకొండ

ఎస్ఎస్ఏ ఉద్యోగులను వెంటనే ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని హన్మకొండలో సమగ్రశిక్ష ఉద్యోగులు మంగళవారం న్యాయ దేవత వేషధారణతో ఉద్యోగిని వేడుకున్నారు. కళ్ళకు గంతలు కట్టుకొని ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం పిలుపుమేరకు హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొగిలిచర్ల శ్రీనివాస్, కే శ్రీనివాస్ శశిధర్, స్వాతి, శ్రీధర్ గౌడ్ ల ఆధ్వర్యంలో మలివిడత 9 రోజులుగా హనుమకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. ఇదే సందర్భంలో కళ్ళ గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో డిపిఓ స్టాఫ్, కనకయ్య, మనోజ, స్వాతి, రనూప, రేవతి, యాదగిరి, రాజు, నరేశ్, పబ్బు రాజు, షఫీ, రాంప్రసాద్, నరేశ్, రాజ్ కుమార్, సుద్దాల ఆనందం, ఉమ, హిమాసాగర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు కంప్యూటర్ ఆపరేటర్లు సిఆర్పిలు పీటిఐలు ఐఆర్పిలు మెసెంజర్లు తదితర ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

జగన్ సర్కార్‌ను గద్దెదించే రోజులు దగ్గరపడ్డాయి : టీడీపీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏపీలో సీఎం జగన్ పాలనకు ప్రజలు చమర గీతంపాడి గద్దెదించే రోజులు దగ్గరపడ్డాయని టీడీపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జిఎండి. రహీమ్ అన్నారు. నయీమ్‌నగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మీద అక్రమకేసులు బనాయించి రాజ్యాంగ విరుద్ధంగా అక్రమంగా అరెస్టు చేయడం జగన్ సైకో పాలనకు నిదర్శనమన్నారు. తెలుగు ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి దుర్మార్గ పాలనా అంతం చేస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నేతలు బర్ల యాకుబ్, కుసుమ శ్యామ్‌సుందర్, మడగాని మనోహర్, గొల్లపల్లి ఈశ్వర చారీ, అనిశెట్టి సతీష్, కుమారస్వామి, శివరాత్రి వెంకటేశ్వర్లు, తోట రమేష్,కిన్నెర సుధాకర్ ఉన్నారు.

మహిళల ఆరోగ్య భద్రతకే 'ఆరోగ్య మహిళ కార్యక్రమం'



నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసీఆర్ మహిళల ఆరోగ్య భద్రత కోసమే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం పీహెచ్‌సీ ఆవరణలో జరిగిన సమావేశంలో జెడ్పి చైర్‌పర్సన్ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ వైద్య, విద్య, వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరికి కంటి సమస్యలు ఉండకూడదని కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పరిధిలోని గ్రామాల్లో 70 రోజుల పాటు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి అందరికీ ఉచిత కళ్ళద్దాలు పంపిణీ చేశారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుఖ ప్రసవాలు జరిగిన వారికి కెసిఆర్ కిట్లు, పుట్టిన పిల్లలకు రక్త హీనత రాకుండా న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిలో మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. దీన్ని దష్టిలో పెట్టుకొని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 8న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 ఏళ్లు పైబడిన మహిళలకు ప్రత్యేకంగా ఎనిమిది వ్యాధుల గురించి 57 రకాల రక్త పరీక్షలు, కిడ్నీ, రక్తహీనత, గర్భసంచి సమస్యలు తలెత్తకుండా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి చికిత్స చేస్తారని, అత్యవసర వైద్యం కోసం వరంగల్, హైదరాబాద్కు రిఫర్ చేస్తారని తెలిపారు. ఇటీవలనే డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రారంభించారని, వీటిలో 138 పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు గ్రామాలలోని మహిళలకు ఆరోగ్య మహిళా కార్యక్రమం పై అవగాహన కల్పించి స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించుకునేలా చూడాలని అన్నారు. మహిళలు ఈ సేవలను సద్వినిగం చేసుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఉప సర్పంచ్ సుమన్, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అనిత, క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ హిమబిందు, నాయకులు గుర్రం అశోక్, సదయ్య, శంకరాచారి, శివ, రాకేష్ పాల్గొన్నారు.

విద్య వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహిళల ఆరోగ్య భద్రత కోసం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రారంభోత్సవ ఏర్పాటలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించారు. కార్యక్రమం ప్రారంభోత్సవానికి వచ్చిన వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి మెడికల్ ఆఫీసర్ ఛాంబర్‌ను ప్రారంభించారు. ఛాంబర్ చిన్నదిగా ఉండడంతో వైద్య పరీక్షలు జరపడం కష్టంగా ఉంటుందని, పెద్దగా ఉన్న లేబర్ గదిలో ప్రతీ మంగళవారం మహిళలకు వైద్య పరీక్షలు జరపాలని వైద్యాధికారి డాక్టర్ అనితను ఆదేశించారు. పిహెచ్సి లోపల ఫర్నిచర్ తో ఇరుకుగా మారడంతో అసంతప్తి వ్యక్తం చేశారు. ఇలా ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే మహిళలు ఇబ్బంది పడతారని తెలిపారు. పి హెచ్ సి ప్రాంగణంలో సమావేశ ఏర్పాట్లు చేయకపోవడంతో వైద్యాధికారి అనిత పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం పెద్దఎత్తున కార్యక్రమం చేపడుతుంటే సమావేశ నిర్వహణకు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసిన జడ్పీచైర్‌పర్సన్ ఫోన్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో మాట్లాడారు. సీఎం కేసీఆర్ మహిళల ఆరోగ్యం కోసం మహిళ ఆరోగ్య కార్యక్రమం ప్రారంభం చేస్తుంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం జరపడానికి ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని ఫిర్యాదు చేశారు. డిఎంఅండ్‌హెచ్‌ఓతో మాట్లాడాలని అన్నారు. అనంతరం హుటాహుటిన సమావేశ ఏర్పాట్లు చేయగా జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడి ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు ఆరోగ్య మహిళ కార్యక్రమంపై అవగా హన కల్పించి స్క్రీనింగ్ పరీక్షలు చేసుకునేలా చూడాలని ఆదేశించి వెళ్లిపోయారు.

దర్గా ఉత్సవాలను విజయవంతం చేయండి

దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాం : షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-కాజీపేట

మతసామరస్యానికి ప్రతీకగానిలిచే హాజరత్ సయ్యద్ అఫ్జల్ బియాని 187వ దర్గా ఉత్సవాలు నేటి (ఈనెల 13 బుధవారం) నుంచి ప్రారంభ మవుతాయని, ఉత్సవాలను విజయవంతం చేయాలని బియాబానీ దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా కోరారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 48వ డివిజన్ పరిధి దర్గా ఖాజీపేటలోని దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా నివాస ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దర్గాలోని హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా ఉత్సవాలు నేటి బుధవారం నుంచి ప్రారంభమై (బుధ, గురు, శుక్రవారం) మూడు రోజుల పాటు జరుగుతాయన్నారు. దేశంలోని వివిధప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండ ప్రభుత్వపరంగా అన్ని శాఖల సమన్వయంతో సౌకర్యాలు కల్పించబడ్డాయన్నారు. ఉత్సవాలలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఉత్సవాలలో వివిధ రాష్ట్రాల నుంచి పీఠాధిపతులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరు కానున్నట్లు తెలిపారు. ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించుకు అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. రైళ్ల ద్వార వచ్చే భక్తులకు కాజీపేట, వరంగల్ రైల్వే స్టేషన్ల నుంచి ప్రత్యేక బస్సులు, హైదరాబాద్, ఉప్పల్ పాయింట్ నుంచి ఆర్టీసీ బస్సులలో తరలి వచ్చే భక్తులకు ఫాతిమానగర్ లో ప్రత్యేక బస్ స్టాప్లు ఏర్పాటు చేయించామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఉత్సవాలకు వచ్చే భక్తులకు దర్గా పీఠం ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నామన్నారు.

అంతకు ముందు మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ మూడురోజుల పాటు జరిగే బియాబాని ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకుఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశానుసారం ప్రభుత్వపరంగా అన్నిమౌళికవసతులు, ఏర్పాట్లు చేపట్టామన్నారు. భక్తులు జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు.

లినేడు బుధవారం రాత్రి సంథల్(గ్రంధలేపనం)

మొదటి రోజు బుధవారం రాత్రి 11 గంటలకు సంథల్ (గ్రంధలేపనం)ను బఢాఘర్ నుంచి ఊరేగింపుగా బియాబాని దర్గాకు అర్ధరాత్రి తరువాత తీసుక వచ్చి, మత పెద్దలు సమాధికి గంధలేపనం చేసి, ప్రత్యేక ప్రార్ధనలు చేయడంతో ఉత్సవాలు ప్రారంభమైనట్లు పీఠాధిపతి ప్రకటిస్తారని, రెండోరోజు గురువారం మధ్యాహ్నం దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా, కుమారుడు యువ పీఠాధిపతి సయ్యద్ భక్తియార్ బియాబానీ ప్రత్యేక ప్రార్ధనలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పీఠాధిపతులు ప్రత్యేక ప్రార్ధనలు, మతపెద్దలు సమాధికి చాదర్-ఎ-గుల్ కప్పి ప్రార్ధనలు చేస్తారు. సాయంత్రం 6గంటలకు తదితర ప్రార్ధనలు ఉంటాయన్నారు. శుక్రవారం బధావా (ముగింపు) ఉదయం పీఠాధిపతి ఖుస్రూపాషా ప్రత్యేక ప్రార్ధనలు, ఫకీర్ల విన్యాసాలు, ఖురాన్ పఠనం అనంతరం ఉత్సవాల ముగింపు ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

యూనివర్సిటీ చిత్రాన్ని ఆదరించండి

అక్టోబర్ 13న రిలీజ్

ప్రముఖ నటుడు ఆర్.నారాయణ మూర్తి



నవతెలంగాణ-హన్మకొండ

విద్యార్థుల మనోబావాలకు అద్దం పట్టేదే యునివర్సిటీ సినిమా అని అక్టోబర్ 13న రిలీజ్ కాబోతున్న ఈ సినిమాను ప్రతి ఒక్కరూ చూసి విజయవంతం చేయాలని ప్రముఖ నటుడు ఆర్ నారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు. మంగళవారం యూనివర్సిటీ చిత్రం ప్రమోషన్ కోసం వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఆర్ నారాయణ మూర్తి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సినిమా ప్రతి విద్యార్థి జీవితంలో జరిగే యదార్థ సంఘటన ఆధారంగా రూపొందించామని పాటలు మాటలు నేపథ్య సంగీతం నేపథ్యగానం అందరూ తెలంగాణ కళాకారులు అని వారిని ప్రోత్సహించాలని అన్నారు. సినిమా మొదటి భాగంలో ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి కష్టపడి చదివిన విద్యార్థులకు పేపర్‌లీక్ అయితే ఇలాంటి కష్టాలు ఉంటాయో వివరించామని తెలిపారు. గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగాల కోసం చదువుతున్న విద్యార్థుల కోసం తల్లిదండ్రులు పెళ్లీడుకొచ్చిన కూతురుని కూడా పెళ్లి ఆపేస్తారని కొందరు కొత్తగా నిర్మించుకుంటా కూడా మధ్యలో ఆపేసి విద్యార్థుల చదువుల కోసం రూపాయిరూపాయి కూడా వేసి చదివిస్తే పేపర్ లీకేజీ కారణంగా ఎందరో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేపర్ లీకేజీ ఒక్క తెలంగాణలోనే కాదని గుజరాత్‌లో 17మార్లు, మధ్యప్రదేశ్లో 14మార్లు, యూపీలో 12మార్లు, బీహార్లో 13 మార్లు పేపర్ లీకేజీ జరిగి అనేకమంది విద్యార్థులు ఇక్కట్ల పాలైన విషయాన్ని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక నిరుద్యోగులు కూడా కలిగి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా ప్రధానమంత్రి మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసారని అన్నారు. పేపర్ లీకేజీల కారణంగా పరీక్షలు చూసి రాసిన విద్యార్థులు డాక్టర్లు ఆపరేషన్లు చేస్తే రోగులు బ్రతుకుతారా అని ప్రశ్నించారు. అలాగే ఇంజనీర్లు బ్రిడ్జిలు కడితే కూలిపోతాయని అన్నారు. దేశంలో అతి ప్రధానమైన విద్య వైద్యం ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ఆంగ్ల విద్యను అందించాలని కోరారు. ఇలా అనేక విద్యార్థుల సమస్యల మణిహారంగా రూపొందించిన యూనివర్సిటీ చిత్రాన్ని ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ చిత్రానికి పాటలు రాసిన వారు గద్దరన్న, సుధాకర్, రమేష్, వేల్పుల నారాయణ ములుగు విజయ్, పాడినవారు గద్దరన్న, రమేష్ ,సాయి చరణ్ ములుగు విజయ్ (రెలా) డోలక్ అరవింద్ సహకార గానం రావుల సాయి తదితరులు రూపొందించారు. ఈ సమావేశంలో కేయూ అకాడమీ డైరెక్టర్ భాస్కర్ ,ప్రజా సంఘాల నాయకులు తిరునగరి శేషు, కొమురయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో క్రమశిక్షణ రూపకల్పనే ఎన్‌సీసీ లక్ష్యం

ఎస్సార్‌యూ వీసీ డాక్టర్ దీపక్‌గార్గ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

క్రమశిక్షన కలిగిన విద్యార్థుల రూపకల్పనే ఎన్‌సీసీ లక్ష్యమని ఎస్సార్ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ దీపక్ గార్గ్ అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో ఎన్‌సీసీ వింగ్ ఆఫీసర్ ఎ.రాజేశ్వర్‌రావు అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్‌గా ర్యాంకు సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని సన్మానం చేశారు. ఈస ందర్భంగా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభలో డాక్టర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ దేశ రక్షణలో సైనికుని పాత్ర ఎంత ముఖ్యమో విద్యార్థి దశలో ఎన్‌సీసీ ప్రాధాన్యత అంతముఖ్యమన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్ అంటే బాధ్యత గల దేశ పౌరుడని అర్థమన్నారు. ఎన్‌సీసీ ద్వారా విద్యార్థులు సైన్యంలో చేరడానికి ప్రోత్సహంగా ఉంటుందన్నారు. నాగపూర్ ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమిలో మూడు నెలల కఠిన శిక్షణ పొందిన రాజేశ్వర్‌రావు అసోసియేట్ ఆఫీసర్ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. యూనివర్సిటీ ట్రైనింగ్‌కు పంపడం ఎంతో సంతోషమని ఈ అవకాశమిచ్చిన ఎస్సార్ యూనివర్సిటీ యాజమాన్యానికి, ఎన్‌సీసీ విభాగానికి రాజేశ్వర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ యూనివర్సిటీ



రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.అర్చనారెడ్డి, డీన్ ఫ్యాకల్టీ డాక్టర్ వి.మహేష్, డీన్ స్టూడెంట్ డాక్టర్ శివానిగోయల్, అసోసియేట్ డీన్ స్టూడెంట్ డాక్టర్ ముస్తాక్‌అహ్మద్, అసోసియేట్ కేర్ టేకర్ ఎన్‌సీసీ డాక్టర్ డి.రాజబాబు, డీన్స్, హెడ్స్, ఎన్‌సీసీ ట్రైనర్ హరిబాబు, డిసిప్లిన్ ఇంచార్జి ఆర్.విజయ్‌కుమార్, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

కమలాపూర్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తా : ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



నవతెలంగాణ-కమలాపూర్

కమలాపూర్ మండలాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పులపల్లె నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ కమలాపూర్ మండలాన్ని మున్సిపాలిటీగాఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పాటు మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో, చర్చిం చి కమలాపూర్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంతో పాటు స్పోర్ట్స్ స్టేడియం కట్టిస్తామన్నారు.నూతనమండలాలుగా ఉప్పల్, శనిగరం గ్రామాలు ఏర్పాటు జరుగుతుంద న్నారు. కమలాపూర్‌లో మహిళ డిగ్రీకళాశాల పెద్ద చెరువును, మినీ ట్యాంక్‌బండ్, టూరిస్ట్ స్పాట్‌గా చెరువును తీర్చి దిద్దుతా అని హామీఇచ్చారు. హుజురాబాద్‌ను జిలాగా ఏర్పాటు చేయకున్నా మినీ కలెక్టర్ కార్యాలయం కడుతున్నమని అన్నారు. కెసిఆర్ మూడోసారి సీఎం కెసిఆర్ కాబోతున్నాడని అని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తమని ధీమావ్యక్తం చేశారు. ఇక్కడి ఎమ్మెల్యే మాజీ మంత్రి ఈటెల కూడా చేయని పనులను చేస్తామన్నారు. మాట ఇస్తే తప్పం, మడమతిప్పం అని ప్రభుత్వ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అన్నారు.నేను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత నేనుచేసే పనులను ప్రకటించిన అని కౌశిక్ రెడ్డి సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణరావు, సర్పంచు లుఅధి కారులు పాల్గొన్నా రు.

హసన్ పర్తి పెద్ద చెరువులో అనకొండ

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ పరిధి హసన్‌పర్తి పెద్ద చెరువులో మంగళవారం తెల్లవారు ఝామున చెరువు తూము పక్క నుండి ఓ అనకొండ (కొండచిలువ) పాకుతూ వెళ్ళడం వాకర్ లను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇద్దరు మనుషుల పొడవు గల కొండచిలువ చెరువులోకి వెళ్ళడం ప్రత్యక్ష సాక్షులు చెప్పడం తోటి వాకర్లను భయాబ్రాంతులకు గురి చేస్తోంది. స్విమ్మర్లు, వాకర్లు, మత్స్య కార్మికులు కొంత జాగ్రత్తగా వ్యవహరించి మెదలాలని పలువురు కోరుతున్నారు.



ఎస్ఎస్ఏ నిరాహార దీక్షలకు డీవైఎఫ్ఐ మద్దతు



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్‌జిల్లా సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం రిలే నిరాహార దీక్షలకు డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా క మిటీ మద్దతు ప్రకటించింది. మంగళవారం హనుమకొండ ఏకశిల పార్క్ ఎదురుగా జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న రిలేనిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంఘీభావం తెలుపుతూ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ క్రింద విద్యాశాఖ గత 14 ఏళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంట్రాక్ట్ పద్ధతిలో తెలంగాణ రాష్ట్రం వారు 21వేల మంది నిరుద్యోగులు అర్హత కలిగిన మెరిట్ ఆధారంగా ఉద్యోగాలను సాధించారని వారందరూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించినవారే నని స్పష్టం చేశారు. వీరందరికీ నేటి సీఎం కేసీఆర్ 2014లో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో ఉన్న విద్యాశాఖ బోధన బోధనేతర ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి కాంట్రాక్ట్ పద్ధతిని తెలంగాణ రాష్ట్రంలో ఎత్తివేస్తామని హామీ ఇవ్వడం కానీ గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాలయాపన చేయడం మంచిది కాదని కావున విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతన స్కేల్ను అమలు చేయాలని ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య భీమా రూ.5 లక్షలు కల్పించాలని విద్యాశాఖ నియమకాలలో వెయిటేజ్ కల్పించాలని, లేని పక్షంలో వారి ఉద్యమానికి వరంగల్ జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతను అందర్నీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని డివైఎఫ్ఐ గా సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొక్క చిరంజీవి, బేతి రాజేష్ ఏస్ కె వలి ,దూడం రాజేషు ,కొమ్ము నరసింహారాజు ఎండి సమీర్ ,వేణు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-భీమదేవరపల్లి

అంగన్వాడి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు భీమదేవరపల్లి తహశీల్దారు కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారానికి రెండవ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి రాగుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడి టీచర్స్‌అండ్‌హెల్పర్స్ పనిచేస్తున్నారన్నారు. గత 48 ఏళ్లుగా అంగన్వాడి ఉద్యోగులకు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదన్నారు కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌ను దశలవారీగా నిర్వీర్యం చేయడానికి కుట్రల పన్నుతుందని ఆరోపించారు. 2018లో కేంద్ర ప్రభుత్వం టీచర్లకు రూ.1500లు, ఆయాలకు రూ.750 పెంచిన వేతనాలను రా ష్ట ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్య దర్శి పుల్ల అశోక్ అంగన్వాడి యూనియన్ నాయకు రాలు జమున, శోభారాణి, లక్ష్మి, నిర్మల, శోభారాణి, విజయ, ప్రమీల, సుమలత, మంజుల, స్వరూప , తిరుమల, పద్మ, టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అ న్నారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేత నం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె రెండవ రోజుకి చేరింది. ఎలుకతుర్తి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న అంగన్వాడీలను, ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మద్దతు తెలుపారు.తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70000 మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారన్నారు. గత 48 సంవత్సరాలుగా ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. వీరికి కనీస వేతనం పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు, ఏవి రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించలేదు అని విమర్శించారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం క్రమంగా నిధులు తగ్గిస్తూ, ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయాలని చూస్తుందని విమర్శించారు. అంగన్వాడి ఉద్యోగులకు వేసిన బిఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని ,ఐసిడిఎస్ కు సంబంధం లేని పనులను చేయించకూడదని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తిస్తూ ప్రకటించిన సర్కులర్ ను వెంటనే జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2018 అక్టోబర్లో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్లకు 1500 రూపాయలు హెల్పర్లకు 750 రూపాయలు మినీ వర్కర్లకు 1250 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్ తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. 2017 నుండి టిఏడిఏ ఇంక్రిమెంట్ ఇన్చార్జి అలవెన్స్ బకాయి మొత్తం చెల్లించాలని దీనికి సరిపడా బడ్జెట్ ను వెంటనే రిలీజ్ చేయాలని లేని పక్షంలో ఈ సమ్మెను ఉధతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ ,అంగన్వాడి యూనియన్ నాయకులు కే రమాదేవి, జి శోభారాణి, మనోహర్, మనోహర ,అన్నపూర్ణ ,ఎస్ కరుణ, విజయ, లలిత, కౌసల్య, ప్రేమలత, సరోజన, ఉమాదేవి, రజిత, మమత, లతోపాటు టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ రాష్ట్ర ఉత్తమ అవార్డుకు ఎంపికైన సిరిపురం

నవతెలంగాణ- లింగాలఘనపురం



మండలంలోని సిరిపురం గ్రామంస్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగా సిరిపురం గ్రామ పంచాయతీ స్టేట్ ఉత్తమ అవార్డు కు ఎంపిక కాబడినది.ప్రధానంగాగ్రామాలలో మానవ మల వ్యర్థలా నిర్వహణ లో భాగంగా ప్రతి ఇంటికి రెండు గుంతలతో కూడ మరుగుదొడ్లు, ప్రభుత్వ కార్యాలయం లకు పబ్లిక్ స్థలా లకు మహిళకు పురుషులకు సెపరేట్ మరుగుదొడ్లు, మురుగు నీటి నిర్వహణ లో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడుగుంత, కిచెన్ గార్డెన్స్ ,10 సామూహిక ఇంకుడుగుంతల ద్వారా నిర్వహణ, ఇంటి నుంచి వచ్చే తడి చెత్తను ఎరువుగా మార్చడం పొడి చెత్తను సంపదగా మార్చడం , పరిసరాల పరిశుభ్రత లో శిక్షణ పొందిన వారు ఉన్న గ్రామము పలు అంశాల లో అవార్డు కి ఎంపిక కాబడింది.మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పీహెచ్‌సీలో మహిళా ఆరోగ్య క్లినిక్ ప్రారంభం: ఎంపీపీ

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళా ఆరోగ్య క్లినిక్ ను ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సమస్యలను ప్రారంభంలోనే గుర్తించి వాటికి సకాలంలో వైద్యం అందించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని అమలు చేశారని మహిళ లంతా ఈ సేవలను సద్వినియోగము చేసుకో వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డిగూడెం సర్పంచ్ బిల్లా అంజమ్మ యాదవ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ పూజ, డాక్టర్ శ్రీలక్ష్మి ,సూపర్‌వైజర్ భాగ్యమ్మ ,సంపూర్ణ, సంధ్య, కవిత ఎఎన్ఎం లు వసంత ,సజన ,భాగ్య హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ ,రామ్మూర్తి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మంత్రి ఎర్రబెల్లికి వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-పాలకుర్తి

కరోనా మహమ్మరిని సైతం లెక్కచేయకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లిని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆశా కార్యకర్తలు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు పసులాది శోభ, కార్యదర్శి జలగం కల్పన లు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం అందిస్తున్న ఫిక్స్ వేతనమే కాకుండా గౌరవ వేతనాన్ని అందించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో ఆశా కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఏఎన్ఎం శిక్షణ పూర్తి చేసుకున్న ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎంలుగా నియమించాలని కోరారు. ప్రతి ఆశా కార్యకర్తకు ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని అన్నారు. ఆశాల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యాదవ సంఘం భవనానికి రూ.10 లక్షలు మంజూరు

యాదవ కమ్యూనిటీ హాలు, గంగదేవి గుడి నిర్మాణాల స్థల సేకరణకు తహసీల్దార్ కు ఆదేశాలు



నవతెలంగాణ-పాలకుర్తి

నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో నిర్మించ తలపెట్టిన యాదవ సామాజిక భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో యాదవ సంఘం నాయకులు మంత్రిని కలిసి స్థలాన్ని కేటాయించడంతోపాటు కమ్యూనిటీ హాల్ గంగాదేవి ఆలయాన్ని నిర్మించాలని కోరడంతో స్పందించిన మంత్రి ఎర్రబెల్లి రూ 10 లక్షల మంజూరు చేశారు. యాదవ సంఘానికి గొర్రెల యూనిట్ల రెండో విడత పంపిణీ, కమ్యూనిటీ హాలు, గంగదేవి గుడి నిర్మాణాలకు స్థలాన్ని కేటాయించాలని తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి యాదవ సంఘం పెద్ద గొల్ల సలేంద్ర సోమన్న, యుగేందర్, కత్తుల సోమల్లు, జిట్టబోయిన యాకయ్య, కత్తుల సీతారాములు, సలేంద్ర శ్రీను, కత్తుల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

కళ్లెం పీఏసీఎస్ సీఈఓ ను విధుల నుంచి తొలగించాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి చందు



నవతెలంగాణ-జనగామ/లింగాలఘనపురం

అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కళ్లెం ప్రాథమిక సహకార సంఘం సీఈవో మల్లేష్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్ అధికారికి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ సీఈఓ చైర్మన్ కుమ్మక్కై లక్షలాది ప్రజల సొమ్ము స్వాహా చేశారని ఆరోపించారు. జనగామ జిల్లాలోని లింగాల ఘనపూర్ మండలం లో గల కళ్లెం ప్రాథమిక సహకార సంఘం లో 2014 నుండి 2023 వరకు సీఈఓ మల్లేష్, సొసైటీ చైర్మన్ కలిసి సుమారు రూ. 44 లక్షల అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. కొంతమంది రైతుల భార్యల పేరుమీద వ్యవసాయ భూమి పట్టాలేదు అయినప్పటికీ వారి పేరు మీద పంట రుణాలు తీసుకున్నట్టు రాసి స్వాహా చేశారన్నారు. సీఈవో మల్లేష్ రెన్యువల్ పేరుతో రుణం తీసుకున్న రైతులకు వేధిస్తున్నారని మండిపడ్డారు. ఎంతమంది రైతులకు రుణాలు ఇచ్చారు, ఎంతమంది రైతులకు మాఫీ అయిందో వివరాలు చెప్పడంలేదని రైతుల అడిగితే చెప్పడం లేదన్నారు. అలాగే మార్క్ఫెడ్ నుండి ఎరువులు తీసుకొచ్చి అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పుడు రైతులకు రసీదులు ఇవ్వ లేదన్నారు. మిల్లర్లతో కుమ్మక్కై నాణ్యత సరిగా లేదని కట్టింగ్ పేరుతో రెండు కిలోల నుండి 6 కిలోలు కట్ చేయించి సొమ్ము చేసుకున్నారని విమర్శించారు. ఈ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సీఈవో మల్లేష్ ను విధుల నుండి తొలగించాలన్నారు. ఒక్కరోజు కూడా ఆఫీసు తీయకుండా ఆఫీసుకు రాకుండా తప్పుడు పద్ధతుల్లో విధులు నిర్వహిస్తున్న సీఈఓపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించి ప్రజల సొమ్మును రికవరీ చేసి రైతాంగానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్, నాయకులు కోయల్ కార్ సాయి, ప్రకాష్, రైతులు మబ్బు ఉప్పలయ్య, మబ్బు వెంకటేష్, మబ్బు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార వారోత్సవాలు

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట మండలం లోని హన్మంతాపూర్ గ్రామ పంచాయతి పరిధిలోని అంగన్ సెంటర్ లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకవారోత్సవాలు మంగళా వారం ఘనంగా నిర్వహించారు. , ముఖ్య అతిథిగా -గ్రామ సర్పంచ్ పగడాల విజయ ఐసీ డీఎస్ మాట్లాడుతూ సూపర్ వైజర్ సునితాదేవి పోషకాహారం గురించి.గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహార లోపం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అందుబాటులో ఉండే ఆకుకూరలు, రాగిజావ,నిజా, మునగాకు కిచిడి, చిరుదాన్యాలతో డిన వంట కాలను తీసుకోవాలని వారికి సుచించారు. ఈ' కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గారు. పగడాల. విజయ హెల్త్ సూపర్ వైజర్. పద్మావతి, ఎఎన్ఎం సునంద అంగన్ వాడీ టీచర్లు, మమత, జయలక్ష్మి.. సంధ్యారాణి, రజిత, సుజాత, ఆశాలు, కవిత, సునిత పాల్గొన్నారు.

మహిళలకు మెరుగైన వైద్యం అందించడమే కేసీఆర్ లక్ష్యం: మంత్రి ఎర్రబెల్లి

వైద్య రంగాన్ని విస్మరించిన కాంగ్రెస్

50 పడకలతో పాలకుర్తి ఆస్పత్రి అభివృద్ధి

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో మహిళ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ప్రశాంత్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ సుహాసిని తో కలిసి మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఎలాంటి జబ్బులు వచ్చిన ఎవరికి చెప్పుకోకుండా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా మహిళ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలనే దఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ జనగామ జిల్లాకు ఐదు మహిళ ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేశారని, అందులో పాలకుర్తి నియోజకవర్గంలో రెండు మహిళ ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయని తెలిపారు. పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు మహిళ ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయడం పట్ల సీఎం కేసీఆర్ కు కతజ్ఞతలు తెలిపారు. మహిళ ఆరోగ్య కేంద్రాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి మంగళవారం మహిళా ఆరోగ్య కేంద్రాల్లో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. వైద్యరంగం అభివద్ధి పట్ల కాంగ్రెస్ పాలకులు ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో వైద్యరంగం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికమైన పరమైన భారాన్ని మోయకూడదనే సదుద్దేశంతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యం అందించేందుకు అన్ని అంగులతో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసేందుకు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారని, మంజూరు ఉత్తర్వులు వెలువడడంతో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మహిళ సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఫస్ట్ అని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని తెలిపారు. వరంగల్లో 1400 కోట్లతో అధునాతన అంగులతో ఆసుపత్రిని నిర్మిస్తున్నామని వరంగల్ ఆసుపత్రి దేశానికే ఆదర్శంగా ఉంటుందని అన్నారు. మహిళా సంక్షేమంలో భాగంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, అమ్మ ఒడి, కెసిఆర్ కిట్టు లాంటి పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. మహిళ ఆరోగ్యం ఇంటింటికి సౌభాగ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ సుధీర్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, వైద్యులు జ్యోతి, రవి రాథోడ్ లతోపాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మహిళల సమగ్ర ఆరోగ్య పరిరక్షణే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే రాజయ్య

పల్లె ప్రగతిలో పంచాయతీ కార్యదర్శులు పాత్ర కీలకం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మహిళల సమగ్ర ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, పల్లె ప్రగతి లో గ్రామ పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనందని ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండలానికి సంబంధించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా నియామక ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ తొలిమాజీ ఉపముఖ్యమంత్రివర్యులు , ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా నియామక పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.రాజయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత గాంధీజీ కన్న కలల స్వరాజ్యాన్ని సాధించడం కోసం గ్రామస్వరాజ్యం ద్వారానే రామరాజ్యాన్ని సాధించాలనే ఉద్దేశంతోటి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఉండబడినటువంటి ప్రతి గ్రామపంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శి పాలనధికారిగా ఉండాలని చెప్పి గ్రామంలో ఉండబడిన సమస్యలు ప్రభుత్వపరంగా సత్వరమే పరిష్కారం చేయడం కోసం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శి ఉండాలని చెప్పి ఒకేసారి 9000 పైచీలుకు మందిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఒప్పంద ప్రాతిపదికన నియమించుకోవడం జరిగినది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి వారందరినీ క్రమబద్ధీకరించాలనే ఉద్దేశంతోటి వారికి పేస్కేల్ ఇస్తూ ఈరోజు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ నమ్మకం తోటి అయితే మీకు ఇచ్చిన మాటకు కట్టుబడి మిమ్మల్ని అందరిని పర్మినెంట్ ఉద్యోగులుగా నియమిస్తూ మీ మీద గురతర బాధ్యతను ఉంచడం జరుగుతుంది. సీఎం కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీరందరూ అంకితభావంతో పనిచేస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని నియామక పత్రాలు పొందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మహిళల సమగ్ర ఆరోగ్య పరిరక్షణ ధ్యేయం గా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని తెలంగాణ తొలిమాజీ ఉపముఖ్యమంత్రి , ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళల సమగ్ర ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యం మహిళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి మహిళ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య తెలంగాణలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కానుకగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలులి ముందుగానే గుర్తించి , చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు.ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మధుమేహం , ఎనీమియా , క్యాన్సర్ నిర్ధారణ , పౌష్టికాహార లోపాన్ని గుర్తించడం , రక్తపోటు , ఇతర సాధారణ పరీక్షలతో పాటు ఓరల్ , సర్వేకల్ , థైరాయిడ్ పరీక్ష , సూక్ష్మ లోపాలను గుర్తించడం , అయోడిన్ సమస్య , పోలిక్ యాసిడ్ , ఐరన్ లోపంతో పాటు , విటమిన్ బి12 , విటమిన్ డి వంటి 57 రకాల టెస్టులులి ను చేసి వారికి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు గండి మంగమ్మ యాదగిరి, ఎంపిటిసి రాజిరెడ్డి, ఎంపిడిఓ సురేందర్, ఎంపిఓ మల్లికార్జున్, డాక్టర్ కరుణాకర్ రాజు ,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, యూత్ మండల అధ్యక్షుడు శ్రీవారి, రజక సంఘం మండల అధ్యక్షుడు రాజు , నాయకులు వీరయ్య కె యాదగిరి, హరికష్ణ, రవి పూర్ణచందర్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ముఖ్య నాయకులు మహిళలు వైద్య సిబ్బంది పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు తగ్గించాలని కలెక్టరేట్ ఎదుట మహిళల ధర్నా

నవతెలంగాణ-జనగామ



రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని హైద్రాబాద్ జిల్లా కార్యదర్శి ఈర్రి అహల్య డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఐద్వా జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట మహిళలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అహల్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పట్టణలల్లో అమలు చేయాలని,అలాగే రేషన్ షాపులల్లో 14 రకాల సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని ఉంటాయని పేదలు కనీసం ఒక పూట కడుపునిండా తినలేని పరిస్థితి ఉందన్నారు. కూలీలు చేయడానికి పని లేదని, ఉపాధి అవకాశాలు లేక మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. సరియైన తిండి లేక పోషకాహార లోపంతో మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు అన్నారు. ఒకరోజు పనిచేస్తే వచ్చిన కూలీ డబ్బులు కనీసం ఆ కుటుంబం ఒక పూట తిండి తినలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే సరియైన తిండి తినాలని డాక్టర్లు పాలు పండ్లు గుడ్లు మాంసం తినాలని చెప్తున్నారు అన్నారు.కానీ ఈ పెరిగిన ధరలను చూస్తే ఉప్పు కారం మెతుకులు తప్ప ఇంకేం పోషకాహారాలు తినగలరా అని ప్రశ్నించారు. అల్లం ఎల్లిగడ్డలు 200 రూపాయల కిలో చొప్పున ఉల్లిగడ్డలు 50 రూపాయలు కిలో కొని, కూరగాయలు కిలో 100 రూపాయలకు తక్కువ లేవన్నారు. బంగారు తెలంగాణ అంటే ఇదేనా అన్నారు. ప్రభుత్వానికి ప్రజల బాధలు కనిపించట్లేదా అని ప్రశ్నించారు.ప్రజలు బాధలు మరిచిపోవాలంటే బార్ షాపుల్ని ఓపెన్ చేశారని మూడు నెలల ముందే మద్యం షాపులకు టెండర్లు పెట్టి కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖజానా నింపుకొంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర కొండంత పెంచి గోరంత తగ్గించి గ్యాస్ ధర తగ్గించామని గొప్పలు చెప్పుకుంటున్నారు అన్నారు. ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మళ్లీ గెలవడం కోసం అమలు కాని వాగ్దానాలు చేస్తూ గెలవడం కోసం కళ్ళబొల్లి మాటలు చెప్పుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను పేదలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకుంటే మహిళలే ఈ ప్రభుత్వాలను గద్దె దించుతారని హెచ్చరించారు. ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ సెక్షన్ ధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, సహాయ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పొన్నాల ఉమా, కొండ వరలక్ష్మి, బి సిహెచ్ శ్రీలత, అంజమ్మ, ఎండి గౌసియా, అనిత, శిరీష, వై అనిత, జి మానస తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడం బిజేపీ నైతిక బాధ్యత

మండల కేంద్రంలో నిరసన దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-లింగాలఘనపురం



ఈ నెల 18 నుండి 22 వరకు జరుగు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సి నైతిక బాధ్యత బిజేపీ పార్టీ మీద ఉందని, నోటితో మాటలు చెప్పడం, కాగితాల మీద తీర్మానం చేయడం ఆపేసి ఆచరణలో నిజాయితీ చూపెట్టుకోవాల్సిన సమయం బీజేపీకి ఇదేనని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ మడిపల్లి శ్యామ్ మాదిగ అన్నారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం.ఎస్పి, ,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనదీక్షలు చేపట్టడం జరిగింది. ఈదీక్షలకు ఎంఎస్పీ మండల నాయకులు నర్సింగ రవి మాదిగ అధ్యక్షత వహించగా, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు సందేన రవీందర్ మాదిగ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. బిజేపీ ఏదైనా ఒక సామాజిక అంశానికి సుదీర్ఘ కాలం మద్దతుగా ఉన్నదంటే అది కేవలం ఎస్సీ వర్గీకరణకు మాత్రమే అని అన్నారు. అయితే మద్దతు మాటలకు పరిమితం అయిందని, ఆచరణ ను గాలికి వదిలేసిందని అన్నారు.2014 నుండి ఇదిగో అదిగో అని ఊరిస్తూ మాదిగ ప్రజలను మోసం చేయడమే తప్ప బిజేపీ ద్వారా ఒరిగింది ఏం లేదని అన్నారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రధానమంత్రితో సహా అందరూ మద్దతు పలుకుతున్న ఎస్సీ వర్గీకరణను ఇంకా అడ్డంకి ఏమున్నదో, ఎందుకు వర్గీకరణ బిల్లును ఆపుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిల్లు పెట్టకపోతే బిజేపినే ప్రధాన శత్రువుగా చేసుకొని పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈదీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గండి సురేష్ మాదిగ వీహెచ్‌పీఎస్ మండల కన్వీనర్ గద్దం సోమరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గట్ట గళ్ళ బాబు మాదిగ నల్ల ఉపేందర్ మాదిగ నల్ల ఆంజనేయులు మాదిగ కళాకారుడు దాసరి ఎల్లయ్య మాదిగ నల్ల పరుశరాములు మాదిగ నర్సింగ శీను మాదిగ రాగల్ల మధు మాదిగ కర్ణాకర్ కన్ని మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనను దేశ, రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు

చరిత్రను సష్టించేందుకే 17న భారీ బహిరంగ సభ



నవతెలంగాణ-పాలకుర్తి

తొమ్మిదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో విసుగు చెంది మోసపోయిన ప్రజలు దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారని ఎఐసిసి సభ్యులు, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు రవీంద్ర ఉత్తమరావు దాల్వి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షురాలు, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం కో కన్వీనర్ బంద్రు శోభారాణి, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి రియాజ్ లతో కలిసి దాల్వి మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్ పాలనలో దేశం, రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు సమస్యల్లో కూరుకుపోయారని, ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య పెరగడంతో ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుల మతాల మధ్య చిచ్చుపెట్టి మత విద్వేశాలను రెచ్చగొడుతుందని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు, దేశంలో రాష్ట్రంలో చరిత్రను సష్టించేందుకు ఈనెల 17న హైదరాబాదులో గల తుక్కు గూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. 16, 17న హైదరాబాదులో సిడబ్ల్యుసి సమావేశాన్ని ఏర్పాటు చేశామని, సమావేశంలో తెలంగాణ ప్రజలకు ఉపయోగపడే 5 ప్రణాళికలను రూపొందించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఐదు ప్రణాళికలను 17న జరిగే భారీ బహిరంగ సభలో ప్రవేశపెడతామని 18న 119 నియోజకవర్గాల్లో ఐదు ప్రణాళికలతో కూడిన గ్యారెంటీ కార్డును జాతీయ నాయకుల పర్యవేక్షణలో ప్రచారం చేస్తామని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ దొరల గడిలో బందీ అయిందని, నిజాముల నుండి తెలుగు ప్రజలు విముక్తిని కోరినట్లు దేశ,రాష్ట్ర ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి విముక్తి కోరేందుకు సిద్ధంగా ఉన్నారని, అందుకోసమే సెప్టెంబర్ 17న భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలి రావాలని ఝాన్సీ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మొగుళ్ళ అశోక్ గౌడ్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్, మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ముద్దసాని సురేష్, ధరావత్ సురేష్ నాయక్, పెద్ది కష్ణమూర్తి గౌడ్, రామ్ రెడ్డి, ప్రభాకర్, అనుబంధ సంఘాల నాయకులు ధారావతు రాజేష్ నాయక్, లావుడియా భాస్కర్ నాయక్, గాదపాక భాస్కర్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, ఐలేష్, బైరు భార్గవ్, ఉష, మనమ్మ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ బాధ్యులు పాల్గొన్నారు.

పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

టీపీసీసీ ఎన్ఆర్ఐ కన్వీనర్ తిరుపతి రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 17న హైదరాబాద్ జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు పాలకుర్తి నియోజకవర్గం నుండి ప్రజలను వేలాదిగా తరలి స్తామని, రాబోవు ఎన్నికల్లో పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని రెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి పరిశీలకులు రవీంద్ర ఉత్తమరావు దాల్వి, శోభారాణి, లక్ష్మీనారాయణ నాయక్, రియాజ్ లను సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు పాలకుర్తి నియోజకవర్గం నుండి తరలె ప్రజలను చూసి బిఆర్ఎస్ నాయకులు పారిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరారెడ్డి దామోదర్ రెడ్డి, గడ్డం యాకసోమయ్య, గోనె దామోదర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఎండి సలీం, రాహుల్ నాయక్, కూస భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం నిషేధిద్దాం: ఎంపీటీసీ సంధ్యశ్రీనివాస్

నవతెలంగాణ-జఫర్ గడ్



ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కూనూర్ ఎంపీటీసీ శిరబోయిన సంధ్య శ్రీనివాస్ అన్నారు. ప్లాస్టిక్ వాడకం నిషేధం పై మం డలంలోని కునూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణకు ప్రజలం దరూ బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలియజేశారు. ప్లాస్టిక్ వాడడం వల్ల మనుషులు అనేక ఆరోగ్యాలకు గురవుతారని. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి హాని జరిగే ప్రమాదం ఉందని, అందరూ ప్లాస్టిక్ వాడకండి నిషేధించాలని తెలిపారు. సమిష్టి బాధ్యత ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోశాల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బానోతు గణేష్ నాయక్, దేవా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మండల కేంద్రానికి చెందిన బెలిదె శశిరేఖమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు బెలిదె శశిరేఖ-నర్సయ్య దంపతులు మంగళవారం విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులందరికీ లడ్డూలను పంచడంతో ఆనందంతో మురిసిపోతూ బెలిదె నర్సయ్య దంపతులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బెలిదె నర్సయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను ఆకలింపు చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని క్రమశిక్షణను అలవర్చుకొని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై విద్యాబుద్ధులు నేర్చుకోవాలని దాతలు అందించే సహాయం పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఉపాధ్యాయులు ఉమారాణి, ఉషారాణి ఐఆర్పి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంలో ఫైర్ స్టేషన్ ఇవ్వండి

నవతెలంగాణ-మహబూబాబాద్/కేసముద్రంరూరల్



కేసముద్రం పట్టణంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హైదరాబాద్ ప్రగతిభవన్లో మంత్రి కేటీఆర్ ను కలిసి విన్నవించారు మంగళవారం ఆయన ప్రగతిభవన్లో కేటీఆర్ ను కలిశారు నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు కేసముద్రం మున్సిపాలిటీ చేయాలని కూడా కోరారు. నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు యాళ్ల మురళీధర్ రెడ్డి ఎమ్మెల్యే శం కర్ నాయక్ కుమారుడు సూర్యచంద్ర పాల్గొన్నారు.

యూనియన్ ఖాతాదారుల సేవా కేంద్రం ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-దంతాలపల్లి



మండలంలోని వేములపల్లి, దొనకొండ పంతులు తండా గ్రామాలకు యునియన్ బ్యాంక్ సేవ కేంద్రం మరొకటి ఇవ్వాలని దంతాలపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ అజయ్ కి మంగళవారం వినతి పత్రాన్ని ఇచ్చారు అనంతరం మేనేజర్ మాట్లాడుతూ కొత్త సేవా కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబరూ గుమ్మడవెల్లి సతీష్,గ్రామ ప్రజలు గుమ్మడవెల్లి లక్ష్మణ్, ఉస్సేన్, లింగయ్య ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

ఈనెల 15న టెట్ ఎగ్జామ్స్ నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈనెల 15వ తేదీన టెట్ ఎగ్జామ్స్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె శశాంక అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమీక్షలో అధికారులను ఆదేశించారు. విద్యార్థులందరూ హాల్ టికెట్లను ఆన్లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఐ డి ఓ సి లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్ష రాసేవారు 70 87 మంది అభ్యర్థులు ఉండగా ప్రశ్నాపత్రం-1 పరీక్ష వ్రాసే 3,845 అభ్యర్థులకు 17 కేంద్రాలు ప్రశ్నాపత్రం 2 వ్రాసే 3,242 అభ్యర్థులకు 15 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ అదనపు ఎస్పీ చెన్నయ్య ఆర్డిఓ అలివేలు నోడల్ అధికారులు సూర్యనారాయణ సుధాకర్ డి ఈ ఓ రామారావు ఆర్డిఏ వెంకన్న, జిల్లా వైద్య శాఖ అధికారి అంబరీష విద్యుత్ శాఖ అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు. హెల్ప్ డెస్క్ నెంబర్...9490556656...కే.భాస్కర్ కి ఫోన్ చేసి తమ సందేహాలను నివత్తి చేసుకోగలరు అన్నారు.

ఇళ్ల స్థలాలు దక్కేంతవరకు పోరాటం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణం సీపీఎం భూ పోరాట కేంద్రంలో పేదోళ్ల గుడిసెలను తొలిగించడానికి రెవెన్యూ పోలీస్ మున్సిపాలిటీ అధికారులు జేసీబీ లతో విరుచుకుపడ్డారు మంగళవారం అధికార యంత్రాంగం ఆకస్మికంగా వచ్చి పడ్డారు గుడిసెలకు మద్దతుగా సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ ఆధ్వర్యంలో సీపీఎం పట్టణ నాయకులు అధికారులను అడ్డుకున్నారు గుడిసేవాసులకు మద్దతుతెలిపరు పోలీస్ రెవెన్యూ అధికారులకు సిపిఎం నాయకులు మధ్య వివాదం జరిగింది సిపిఎం నాయకుల ను బలవంతంగా పక్కకు లాగేసి అధికారులు సిపిఎం గుడిసెలను కూల్చివేశారు ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడారు. రాష్టంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఎక్కడ గుడిసెలు ఉండవని పేదవాళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇస్తానని కెసిఆర్ చేసిన వాగ్దానం ఏమైందన్నారు కోటి మందికి ఇంటి పట్టాలు ఇస్తానని ఇంటికో ఉద్యోగం ఏమైందన్నారు 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క పేదవానికి ఇంటి స్థలం ఇవ్వలేదన్నారు. మహబూబాబాద్ లో ఇండ్ల స్థలాలు లేని పెద వాళ్ళు కిరాయి ఇండ్లలో కిరాయిలు కట్టలేక సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే టిఆర్ఎస్ నాయకుల ఒత్తిడితో అధికారులు 11 సార్లు గుడిసెలు పూజ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఎన్నిసార్లు గుడిసెలు తొలిగించిన మా పోరాటం ఆగదు. అధికారులు గుడిసెవాసులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. లేకుంటే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు.

అంగన్ వాడీ కేంద్రానికి తాళం

ఆరకొర వేతనాలతో ఇబ్బందులు

మరిపెడ సెక్టర్ లో 540 మంది సమ్మె బాట

రమాదేవి అంగన్వాడీ టీచర్ల నాయకురాలు

నవతెలంగాణ-దంతాలపల్లి



తమ డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడి టీచర్లు ఆయాలు సమ్మెలోకి వెళ్లడంతో కేంద్రాలకు తాళం పడింది. పిల్లలకు అందజేసే పౌష్టికాహారానికి బ్రేక్ పడింది. మరిపెడ సెక్టర్లో 297 అంగన్ వాడి కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి ద్వారా గర్భిణీలు 868, బాలింతలు 792, చిన్నారులు 2438, లబ్ధి దారులకు అందిస్తున్నారు. గర్భిణీలు, బాలింతలు పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించే పిల్లలకు ప్రతిరోజు ఒకపూట సంపూర్ణ భోజనం కోడిగుడ్లు, పాలు పప్పు కూరగాయల భోజనంతో పాటు కురు కురేలు స్నాక్స్ ద్వారా అందిస్తున్నారు. వీటికి బ్రేక్ పడింది.

తాళాలు ఇవ్వాలని జిపి కార్యదర్శుల నుంచి బెదిరింపులు

అంగన్వాడి టీచర్లు ఆయాలు సమ్మెలోకి వెళ్లారు. పంచాయతీ కార్యదర్శుల ద్వారా బెదిరింపులకు గురిచేస్తుంది. సమ్మెలోకి వెళ్లిన అంగన్వాడీ టీచర్లకు పలువురు పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఫోన్లు చేసి అంగన్వాడి కేంద్రాల తాళాలుఇతర సరుకులు అప్పగించాలని ఒత్తిడి తెచ్చారు. అంటే ప్రభుత్వం ఈ బాధ్యతను పంచాయతీ కార్యదర్శులకు అప్పగించినట్లు అర్థమవుతుంది. టీచర్లు సమ్మెలోకి వెళ్లడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయల పై దష్టి సాధించినట్లు తెలుస్తుంది. అందులో భాగంగానే గ్రామపంచాయతీ కార్యదర్శులను సూపర్వైజర్లుగా బాధ్యతలు అప్పగించి కేంద్రాలను నడిపించే ఏర్పాట్లు చేస్తుంది. దాంతో టీచర్లు తాళాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు.

డిమాండ్లను పరిష్కరించాలి

తమ డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడి టీచర్లు ఆయాలు సమ్మెలోకి వెళ్లారు. ప్రభుత్వానికి గతం నుంచి వినతులు ఇస్తూనే వచ్చాము. సకాలంలో పరిష్కరించాలని కోరాము. కానీ ప్రభుత్వం పట్టించుకోలేదు, చివరకు సమ్మెలోకి వెళ్లక తప్పడం లేదు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా సమ్మెను విరమింప చేసేందుకు చొరవ చూపాలి. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

తెలంగాణ సాయుధ పోరాట

వారోత్సవాలను అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలి

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ విజయ సారథి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ పార్టీ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా జరుపుతున్నారని తెలిపారు. ఈ సందర్భంలో సాయుధ పోరాట మతవీరుల స్తూపాల దగ్గర, పూలమాలలు వేసి, పోరాటయోధులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్న కార్యక్రమాల్లో భాగంగావ మంగళవారం తొరూరులోని అమరజీవి కామ్రేడ్ మన్నూరు వెంకటయ్య స్తూపానికి, పూలమాలవేసి కా,,విజయ సారధి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన సందర్భంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో పిలుపులు ఇచ్చి, సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, పోరాట సమయంలో చెప్పి, అధికారానికి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు సాయుధ పోరాట కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించలేని దౌర్భాగ్యపు స్థితిలో కేసీఆర్ ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విస్మరించి, తెలంగాణ ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, తెలంగాణ సాయుధ పోరాట కార్యక్రమాలను ,రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా చేపట్టాలని, లేనిపక్షంలో సిపిఐ పార్టీ ,మరియు ఇతర వామపక్ష శక్తులను కలుపుకొని, ఈ రాష్ట్రంలో మరొక ఉద్యమాన్ని నిర్మించే దిశగా పని చేస్తుందని ఈ సందర్భంలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెరవిశ్వేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గణపురం లక్ష్మణ్, పార్టీ మండల నాయకులు మంగళంపల్లి మల్లయ్య ,ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్తోనే తండాలకు రాజ్యాధికారం: మంత్రి ఎర్రబెల్లి

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

సంక్షేమంలో దేశానికే దీటుగా 'తెలంగాణ'

నవతెలంగాణ-పెద్దవంగర



సీఎం కేసీఆర్ తోనే రాష్ట్రంలోని గిరిజనులకు రాజ్యాధికారం సిద్ధించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తండా బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని లొట్లబండ తండా, బంగారు చెలిమి తండా, కాంద్య తండా, రెడ్డికుంట తండా, రాజామాన్ సింగ్ తండా, పడమటి తండా నాయక్ తండాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఇంతకుముందు మంత్రి ఎర్రబెల్లికి నాయకులు డప్పు చప్పుల్లు, కోలాటాలు బతుకమ్మ లతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అనంతరం నిర్వహించిన సమావేశాల్లో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ జ్యోతిర్మయి సుధీర్ తో కలిసి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో గోస పడ్డాం.. కేసీఆర్ సారథ్యంలో సొంతంగా రాష్ట్రాన్ని సాధించాం.. ఆ ఫలాలు నేడు అనుభవిస్తున్నాం.. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే నంబర్వన్గా నిలిచిందన్నారు. ఐక్యంగా ఉన్న గిరిజనుల్లో వర్గీకరణ పేరుతో కాంగ్రెస్ చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఒక్కో గ్రామానికి కోటి రూపాయలతో అనేక అభివృద్ధి పనులతో సంక్షేమ కార్యక్రమాలతో గతంలో కనీవినీ ఎరగని రీతిలో తండాలను సైతం గ్రామాలకు ధీటుగా అభివద్ధి పరచిన ఘనత చరిత సీఎం కేసీఆర్ గారికి దక్కుతుందన్నారు. గిరిజనుల ఆదివాసీల ఏండ్ల గోసను సీఎం కెసిఆర్ ఎడబాపితే, గిరిజనులకు రిజర్వేషన్లు పెంచి వారి అభివద్ధికి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పాటుపడుతుంటే, ఎస్టీలలో వర్గీకరణ చిచ్చుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని మంత్రి ఎర్రబెల్లి విమర్శించారు. కాంగ్రెస్ ని నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే!. కాంగ్రెస్ ను తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్నదమ్ముల్లా కలిసి వున్న ఎస్టీల్లో వర్గీకరణ చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్ కుట్రపన్నుతోందన్నారు. రైతుల నడ్డి విరవడానికి 3 గంటల కరెంటు చాలంటోంది. 24 గంటల కరెంటు కావాలా? 3 గంటల కరెంటు కావాలా? 3 పంటల బిఆర్ ఎస్ కావాలా? ప్రజలు తేల్చుకోవాలి. ప్రజల్ని విభజించి పాలించే కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్ నేతలను మన నియోజకవర్గంలో కాలు పెట్టనివ్వవద్దు. తరిమి కొట్టి మనల్నిమనం కాపాడుకోవాలి. మన కోసం పాటుపడుతున్న సీఎం కెసిఆర్ కు, నాకు అండగా నిలవాలి. అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. కష్టాల్లో సుఖాల్లో మీతో నేను ఉన్నాను. ఎప్పుడూ ముఖం తెలియని వాళ్ళు మీ దగ్గరకు వస్తున్నారు. ఈ ఎన్నికలు అయిపోతే వారు వెళ్ళిపోతారు. మనమే ఎప్పటికీ ఇక్కడే ఉంటాం అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, నాయకులు కేతిరెడ్డి సోమనరసింహా రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, సర్పంచులు తారా పూల్ సింగ్, పద్మ దేవేందర్, కేతిరెడ్డి దీపిక, ధరావత్ బీమా నాయక్, గుగులోతు పటేల్ నాయక్, చింతల భాస్కర్ రావు, ధరావత్ రాజేందర్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, బానోత్ రవీందర్ నాయక్, ఈరెంటి అనురాధ శ్రీనివాస్, బానోత్ విజయ సోమన్న, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, పసులేటి వెంకట్రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్లో చేరిన చెర్లపాలెం కాంగ్రెస్ నాయకులు



పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ- తొర్రూర్రూరల్

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి సొంత గ్రామమైన చర్లపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

బిఆర్ఎస్ లోకి వలసలు వెల్లువలా వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతూనే ఉన్నారు. తాజాగా చెర్లపాలెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారంతా పాలకుర్తిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో మంగళవారం గులాబీ కండువాలు కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేకమంది నాయకులు కార్యకర్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్నా వారి సొంత గ్రామం నుంచే అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతుండటమే ఇందుకు నిదర్శనం అన్నారు. టిఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ ల తోనే భవిష్యత్తు ముడిపడి ఉందని మంత్రి తెలిపారు. బి ఆర్ ఎస్ లో చేరిన వాళ్లందరికీ తగిన గుర్తింపు గౌరవం ఇస్తామన్నారు వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ విజయం కోసం పనిచేయాలని వారికి సూచించారు.బి అర్ ఎస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ రాష్టంలో సీఎం కేసీఆర్, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు పట్ల ఆకర్షితులమై తాము బి ఆర్ ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు భవిష్యత్తులో నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ విజయానికి పాటు పడతామని వారు ప్రతిజ్ఞ చేశారు.కాంగ్రెస్ నుంచి బి ఆర్ ఎస్ లు చేరిన వారిలో చెర్లపాలెం కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎద్దు మల్లయ్య, మంచ బిక్షం, గజ్జి యాకయ్య గాజు ఉప్పలయ్య, ఎద్దు అయిలయ్య, ఎద్దు వెంకన్న, ఎద్దు వెంకన్న (ట్రైగర్), చెవుల వెంకన్న, చెవుల రమేష్, చెవుల సురేష్, మంచ శీను, మంచ రాములు, మంచ వెంకన్న, ఎద్దు కొమురయ్య, జక్కుల రాజమల్లు, ఎద్దుల లింగరాజు, జక్కుల వెంకన్న, గజ్జి నరసయ్య, గజ్జి అరువయ్య, మంచ శ్రీను, సంపెట్ట సూరి, నక్క యాదగిరి, నక్క మహేందర్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి





నవతెలంగాణ-నరసింహులపేట

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించా లని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ డిమాండ్ చేశా రు. అంగన్వాడీ ఉద్యోగుల రాష్ట్రవ్యాప్తంగా 2 రోజుల సమ్మెలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పా ల్గొన్న సీపీఎం మోహన్ మాట్లాడారు. అనంతరం నిరవధిక సమ్మెను సిపిఎం నాయకులు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్, వివిధ పార్టీలు అంగన్వాడి కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల మండల అధ్యక్షురాలు లలిత, సరోజన, శ్రావణి, విమల, ఉపేంద్ర, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అంగన్వాడి ఉద్యోగులు,పాటు ఆయాలు పాల్గొన్నారు.

తొర్రూరు:

అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలని సీపీఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, సీఐటియూ మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని లేనిచో సమ్మె మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మహమ్మద్ యాకూబ్, అంగన్వాడీ సిబ్బంద పాల్గొన్నారు.

మరిపెడ:

అంగన్వాడీలను ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్ట ప్రకారంగా 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలో రెండో రోజు తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె కు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల గురించి ముఖ్యమంత్రి స్థాయిలో చర్చ జరపాలని డిమాండ్ చేశారు. లేనియెడల అంగన్వాడిల సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణం, సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, సిఐటియు నాయకులు నందిపాటి వెంకన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంద పుష్ప, ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల జ్యోతి, నాయకురాలు అనబత్తుల రేణుక, గుమ్మడి కళమ్మ సింతోజ్ లక్ష్మి, ముదిరెడ్డి శ్రీలత, ఉమా, తదితరులు ఉన్నారు.

దంతాలపల్లి:

అంగాన వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (సిఐటియు) పిలుపుమేరకు దంతాలపల్లి మండల వ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె మంగళవారం రెండవ రోజుకి చేరింది. ఈసమ్మెకు మద్దతు తెలుపుతూ సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్, మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసి న ప్రభుత్వం తమనెందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారని గురించి ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, సిఐటియు నాయకులు లాక నాగరాజు, వెంకన్న, రమేష్, ఎల్లయ్య లచ్చన్న, వీరభద్రం, సత్తయ్య మధు, చిత్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు:

అంగన్వాడి టీచర్ సమ్మె పట్ల ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు వీడాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి గుంట ఉపేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో రెండవ రోజు నిరవధిక సమ్మె కొనసాగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ.. అంగన్వాడిలు సమస్యల కోసం సమ్మె చేస్తు ఉంటే ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వం సమస్యను పరిష్కరించేది పోయి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తక్షణమే చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. సత్వరమే సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అడుగులు వేయాలన్నారు. లేని పక్షములో సీఐటీయు ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయడానికి వెనకాడ బొమ్మని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, జిల్లా సీపీఐ(ఎం) నాయకులు గునిగంటి మోహన్, వెంకన్న, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్:

సమ్మె విచ్చిన్నానికి కుట్ర చేస్తున్న ప్రభుత్వం చేస్తుందని సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తాం నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి అజయ్ సారథి రెడ్డి అంగన్వాడీ యూనియన్ నాయకులు బిందు ఎల్లారీశ్వరి డిమాండ్ చేశారు మానుకోటలో రెండవ రోజు తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ సమ్మె శిబిరంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం లో, కరోనా కష్ట కాలంలో అంగన్వాడీ ల పాత్ర మరువలేనిది అన్నారు, అంగన్వాడీ లకు పెన్షన్ 5వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, సమ్మె ను ఆపాలనీ కొంత మంది కుట్రలు చేస్తున్నారు అన్నారు, ఎన్ని కుట్రలు పన్నినా సమ్మె విజయ వంతంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లు రేశపల్లి నవీన్,, నల్లా శ్రావణ్, కుమ్మరి కుంట్ల నాగన్న, మంద శంకర్, పెరుగు కుమార్,, లలిత, లక్ష్మి నర్సమ్మ సౌమ్య,ప్రేమ లత, అందాలు, వీర లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ షాక్తో యువతి మృతి

నవతెలంగాణ-కొత్తగూడ



విద్యుత్ షాక్ తో యువతి మతి చెందిన సంఘటన మండలంలోని జంగవానిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జంగవానిగూడెం గ్రామానికి చెందిన పులుసం సౌందర్య(24) తమ ఇంట్లో టేబుల్ ఫ్యాన్ సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మతి చెందినట్టు తెలిపారు. మతురాలి తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పంచానామా నిర్వహించి పోస్టుమార్టంకు తరలించనునట్లు ఎస్సై నాగేష్ తెలిపారు.

రైల్వే సమస్యలు పరిష్కరించండి

మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ లో పలు రైళ్ల హాల్టింగ్ కోసం మరియు కేసముద్రం లో రద్దు అయిన రైళ్ళను పునరుద్ధించాలని మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ కోరారు మంగళవారం ఆయన సికింద్రాబాద్ లోని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం కార్యాలయంలో జీఎం నో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జీఎం తోమాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గం లోని మహబూబాబాద్,కేసముద్రం రైల్వే స్టేషన్లో గతంలో ఆగుతూ వస్తున్న రైళ్ల ఆగకుండా వెళ్తున్నందున తిరిగి వాటిని మరలా కేసముద్రంలో ఆగే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.కేసముద్రంలో సింగరేణి, పుష్పుల్, నాగపూర్, మచిలీపట్నం, మణుగూర్, కొల్లాపూర్, పద్మావతి (అప్), సాయినగర్ షిర్డి తదితర రైళ్ళను రద్దు చేయబడినది కావునా దానికి మరలా పునరుద్ధించాలని కోరారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజల సౌలభ్యం కోసం హైదరాబాద్ ప్రయాణం కు 12740-12749 గరిబ్రత్ అప్%డ%డౌన్, ఢిల్లీ వెళ్ళడం కోసం 20805-20806 ఏపి ఎక్స్ప్రెస్,18504-18503 వారం కు ఒకసారి షిరిడీ ప్రయాణం కోసం,12787 ఎల్టీటీ నర్సాపూర్ నాగర్సోల్ ఎక్స్ప్రెస్,20834 వందే భారత లాంటి ఎక్స్ప్రెస్ లను మహబూబాబాద్ లో హల్టింగ్ కల్పించాలని కోరారు.దీనికి రైల్వే జీఎం సానుకూలంగా స్పందించి దానిపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ కిసాన్ సెల్

మండల ఉపాధ్యక్షుడిగా జగ్జీవన్ నియామకం

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా మదన తుర్తి గ్రామానికి చెందిన కొక్కు జగ్జీవన్ మరియు దుర్గాభవాని తండాకు చెందిన భూక్య రామచందర్ ను కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షునిగా నియమించినట్లు కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న ఆదేశాల మేరకు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో మంగళవారం వారికి నియామక పత్రాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివద్ధి కోసం క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీలో చురుకైన వ్యక్తులుగా కొనసాగినందుకు వారిని గుర్తించి ఈ పదవులు కట్టబెడుతున్నట్లు తెలిపారు నూతన నియమించిన కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు జగ్జీవన్ భూక్య రామచందర్ లో మాట్లాడుతూ నా నియమ కాని సహకరించిన మండల జిల్లా నాయకులకు కతజ్ఞతలు అని అన్నారు మాపై నమ్మకం తో నాకు ఈ పదవులు కట్టబెట్టినందుకు పార్టీ అభివద్ధి కోసం రాబోయే ఎన్నికల్లో కషి చేస్తామని అన్నారు నిరంతరం పార్టీ అభివద్ధి కోసం పోరాడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మండల నాయకుడు మహమ్మద్ మాలోన ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు హెచ్ మల్లేష్ వరి పల్లి యాకయ్య రత్నాపురం వెంకన్న గుగులోతు నరేష్ వెంకన్న రాము అయ్యవాళ్ళ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



కల్లుగీత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఈనెల 22న హైదరాబాదులోని ఇంది రాపార్క్ వద్ద కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కల్లుగీతా కార్మిక సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాగి పల్లి వెంకటేశ్వర్లు గౌడ్, శీలం సత్యనారాయణ గౌడ్ కోరారు. మండల కేం ద్రంలో మహా ధర్నా వాల్ పోస్టర్లను మండలంలోని వివిధ గ్రామ శాఖల అధ్యక్షులతో కలిసి సంబంధిత వాల్ పోస్టర్ ను మంగళవారంఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కలలు గీత వత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వారు తాళ్ల ఎక్కి క్రమంలో ప్రమాదంతో తాడు పైనుండి జారిపడి కొంతమంది చనిపోతున్నారని మరిక తమందికి కాళ్ల చేతులు విరిగిపోతున్నాయని మరో కొంతమందికి నడుము కూడా విరిగిపోయి మంచాలనే పడి ఎన్నో ఇబ్బందులకు ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు వత్తి ప్రమాద నివారణ చర్యలు చేపట్టి సేఫ్టీమోకులు అందించాలని, ద్విచక్ర వాహనాల అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ఇలా ఇబ్బందులు కాకూడదని ఉద్దేశంతో కల్లుగీత కార్మికులు వీటి పరిష్కారం కోసం ఈనెల 22న శుక్రవారం రోజున హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్దా మహాధర్నను నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట్ర నాయకులు నుండి వేలాది మంది హాజరై విజయవంతం చేయబోతున్నారని అన్నారు కార్యక్రమంలో కలుగీత కార్మిక సంఘం మండలగౌరవ అధ్యక్షులు గొల్లపల్లి యాదగిరి గౌడ్ నాయకులు బంధారపు సుధాకర్ గౌడ్, సుదగాని రమేష్ గౌడ్, ఈరగాని వెంకన్న, పెరుమాండ్ల వీరభద్రం గౌడ్, తదితరులున్నారు.

అంగన్వాడీ టీచర్స్ హెల్పర్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో మంగళవారం అంగన్వాడి టీచర్స్ హెల్పర్ సమావేశం ఏర్పాటు చేసుకొని ఏకగ్రీవంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా భార్పాటి సులోచన, ఉపాధ్యక్షురాలుగా వెంకటరత్నం, కార్యదర్శి మన్నె జ్యోతి, కోశాధికారి మూల జ్యోతి, సహాయ కార్యదర్శి విజయకుమారి, టీచర్ కమిటీ మెంబర్స్ కవిత, పద్మ, రహీం బేగం, శారద, హెల్పర్ కమిటీ సంధ్య మౌనికలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారంలో చొరవ చూపాలి : డీఎస్పీ

నవతెలంగాణ - ములుగు



కేసుల సత్వర పరిష్కారంలో మరింత చొరవ చూపాలని డీఎస్పీ రవీందర్ అన్నారు. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళ వారం పోలిస్టేషన్‌ను ఆయన సందర్శించారు. స్టేషన్ పరిసరాలను రికార్డ్స్, సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై ఆరా తీశారు. అనంతరం పోలిస్టేషన్‌లోని ఆయా విభాగాలను పరిశీలించారు. రోజువారీగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలు రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన గ్రేవ్ నాన్ గ్రేవ్ సీడీ ఫైల్స్ ను పరిశీలించి పెండింగ్ ఫైల్స్ పూర్తి చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులపై స్పందించి విచారణ జరిపి న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు సీఐ ఎం రంజిత్‌కుమార్, వెంకటాపూర్ ఎస్ఐ తాజుద్దీన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి రామకష్ణ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబానికి గణపురం మండల విలేకరులు చేయూత నందించారు. 25 సంవత్సరాలుగా జర్నలిజంలో చురుకుగా పనిచేసిన రామకృష్ణ మృతి మండలానికి తీరని లోటు అన్నారు. అనంతరం మతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, పావుశెట్టి శ్రీనివాస్, పసునూటి రవీందర్, దూలం కుమారస్వామి, బత్తిని విష్ణు, కే రమేష్, తంగళ్లపల్లి వెంకట్, కొయ్యల గౌతం, రౌతు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు జరగకుండా చూడాలి : పీడీ పురుషోత్తం

నవతెలంగాణ-గణపురం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు జరగకుండా చూడాలని డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ వేడిదినేని అశోక్ అధ్యక్షతన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం జరిగింది. 2021 నుండి మార్చి 2023 వరకు సామాజిక తనిఖీ బృందం మండలంలో జరిగిన పనులపై ప్రజా వేదికలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో కూలీలకు సరైన సమయంలో డబ్బులు వచ్చేలా ప్రతి కార్యదర్శి చూడాలన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు రావడం వల్ల కార్యదర్శులకు భారం తగ్గిందని అన్నారు. ప్రతి కూలీకి 100 రోజుల పని కల్పించాలన్నారు. మస్టర్‌లలో కొట్టివేతలు లేకుండా సరిచేసుకోవాలన్నారు. గ్రామాల్లో నాటిన ప్రతి చెట్టు 100శాతం బతికేవిధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ ప్రజా వేదిక చేసిన సర్వేలో పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు ఈసీలకు ఫైన్లు వేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ శ్రీనివాస కుమార్, ఎంపీడీవో అరుంధతి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారావు సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్, మంద అశోక్ రెడ్డి, జిల్లా క్వాలిటీ కంట్రోలర్ అధికారి ధరం సింగ్, విజిలెన్స్ ఆఫీసర్ రుబీన, సామాజిక తనిఖీ అధికారి వేణు, ఎస్ఆర్‌పి సురేందర్ బాబు, ఏపీవో రాజు రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, సర్పంచులు పాల్గొన్నారు.

మహిళ ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : పుట్ట మధుకర్

నవతెలంగాణ - కాటారం



ఆరోగ్య మహిళ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపెల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యం మహిళ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మెన్లు పుట్ట మధుకర్, జక్కు శ్రీ హర్షిని మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య సమస్యలు బయట చెప్పుకోవడానికి భయపడుతుంటారని, మరికొందరి మహిళలు హాస్పటల్ వెళ్లడం మానేశారని దానివల్ల క్యాన్సర్ వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాంటి వారి కోసమే ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఇందులో 8 రకాల వైద్య సేవలు అంది స్తామని తెలిపారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల కోసం ప్రత్యేకంగా పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. త్వరలో కాటారం ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మారుస్తామని పేర్కొ న్నారు. సర్పంచ్ తోట రాధమ్మ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి చెందిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అన్వేషిని, మండల వైద్యాధికారి డాక్టర్ మంతెన మౌనిక, కాటారం సర్పంచ్ తోటరాదమ్మ, ఎంపీటీసీ తోట జనార్ధన్, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, రామిళ్ళ కిరణ్, రత్న సౌజన్య, వంగల రాజేంద్ర చారి, మాజీ సర్పంచ్ మందల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి రెండవ దశ సోలార్ ప్లాంట్ల ప్రి బిడ్‌కు 10 కంపెనీలు హాజరు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణి సంస్థ చేపడుతున్న రెండవ దశ 232 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం కోసం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశానికి దేశవ్యాప్తంగా 10 కంపెనీల వారు హాజరయ్యారు. వీటిలో టాటా సోలార్ పవర్ తో పాటు, ఎన్రిచ్ ఎనర్జీ, నోవాస్ గ్రీన్ ఇంజనీరింగ్, ఎర్త్ ఇన్ ప్రాజెక్ట్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని సింగరేణి చేపట్టనున్న 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణ విధివిధానాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సింగరేణి సోలార్ సారథ్య బాధ్యతలు నిర్వహిస్తున్న డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి సత్యనారాయణరావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్‌వికె శ్రీనివాస్, జనరల్ మేనేజర్(సోలార్) జానకిరామ్ ఇతర అధికారులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ 8 ఏరియాలల్లో చేపట్టనున్న సోలార్ ప్లాంట్ల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మొత్తం 232 మెగావాట్లకు సంబంధించి మూడు టెండర్లుగా నిర్మాణ ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీ లోగా టెండర్లు సమర్పించాలని, టెండర్లు ఖరారైన తర్వాత ఏడాదిలోపు నిర్మాణాలు పూర్తి చేయాలని, నిర్మాణ దశలను బట్టి బిల్లులను ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా చెల్లించడం జరుగుతుందని సింగరేణి ఆర్థిక విభాగం అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ (మెటీరియల్ ప్రొక్యూర్మెంట్) మల్లెల సుబ్బారావు, జనరల్ మేనేజర్ (ఎఫ్అండ్ఏ) సుబ్బారావు, జనరల్ మేనేజర్ (వర్క్ షాప్స్) ఫ్రిజరాల్డ్, చీఫ్ ఆఫ్ పవర్ ఎన్‌వికెవి రాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సీఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆటో డ్రైవర్లు లైసెన్స్ కలిగి ఉండి ట్రాఫిక్ నిబంధనలు పా టించాలని భూపాలపల్లి సీఐ రామ్ నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ప్రతి ఆటో డ్రైవర్ తప్పకుండా కాకి చొక్కా ధరించాలన్నారు. ప్రయాణికులను ఎక్కించుకునేటప్పుడు దించేటప్పుడు ట్రాఫిక్‌లో ఇబ్బందులు కలగకుండా మెలగాలన్నారు. అడ్డా దగ్గర సీరియల్ విధానం పాటించి సమన్వయంతో సాగాలన్నారు. ప్రతి ఆటో వెనుక టాప్ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆటోలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ తదితర పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి ఆటో నడిపితే వాహనాన్ని సీజ్ చేయడం తోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ దాడి మల్లయ్య, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలవేణి అశోక్, అర్బన్ అధ్యక్షులు దొంగల రమేష్, జంగేడు కాసింపల్లి అడ్డా అధ్యక్షులు నోముల సంపత్, ఎక్స్ రోడ్ అధ్యక్షులు బొడ్డుపల్లి రవి, అల్వాల అంజయ్య, చొప్పరి రమేష్, సల్వాల రాజకుమార్, దయాకర్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



పేదలకు అండగా ఎర్రజెండా... : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వాజేడు

పేదలకు అండగా ఎర్రజెండా ఎల్లవేళలా ఉంటుందని, ఎర్రజెండా అండతో పోరాటానికి సిద్ధం అవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం పూసురులో జరుగుతున్న గుడిసె వాసుల పోరాట కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. వాజేడు మండలం లోని ఎస్సి, ఎస్టీ, బీసీ నిరుపేద ప్రజలు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఒకే కుటుంబంలో మూడు, నాలుగు కుటుంబాలు ఉండాల్సి వస్తుందని అన్నారు. వరద ముంపు గ్రామాల్లో వరదలు వస్తే ముంపునకు గురై పునరావాసాలకు వెళ్లాలంటే ఇబ్బంది గా ఉంటుందని అన్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని, 2000 మంది పేదలను సమీకరించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసినట్టు తెలిపారు. అయినా



ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటి వరకు పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడంతో పేద ప్రజలు పోరాటానికి నాంది పలికారని అన్నారు. మండలం లోని 30 గ్రామాల నుండి 750 గుడిసె వాసులు ఈ పోరాటానికి వచ్చారని అఆన్నరు. ప్రభుత్వం అధికారులు స్పందించి పేదలకు ఇంటి స్థలాలు పంచాలని, లేదంటే



పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు.

రేపు గుడిసెల పోరాట కేంద్రాన్ని సందర్శించనున్న యస్ వీరయ్య

రేపు మూడవ రోజు పూసురు లో జరిగే గుడిసె వాసుల పోరాట కేంద్రాన్ని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, గుడిసె వాసుల పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ యస్ వీరయ్య మధ్యాహ్నం 2గంటలకు సందర్శించి వారికీ మనోధర్యం, సంఘీభావం తెలపనున్నారని మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గుడిసెవాసులపై జరుగుతున్న దాడులను పోరాట కేంద్రాలపై నిర్బంధలను ఎలా ఎదురుకోవాలో సూచనలు సలహాలు ఇవ్వనున్నారని తెలిపారు. గుడిసె వాసులు అందరు తప్పక హాజరు కావాలని అన్నారు. రెండో రోజు పోరాటంలో నాయకులు ఎండీ దావుద్, దుగ్గి చిరంజీవి, జాగటి చిన్న, జజ్జరీ దామోదర్, గుగ్గిళ్ళ దేవయ్య, బచ్చల కష్ణబాబు, బత్తుల సంతోష్, పాయం కుమారి, బచ్చల సౌమ్య, పూనెం కష్ణబాబు, తోలేం ముత్తయ్య, తాటి బాబురావు, దుబ్బ లలిత, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-రేగొండ

రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ శ్రీరామ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళా కార్యక్రమం విజయవంతంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆరోగ్య మహిళా కార్యక్రమంలో ప్రతి మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో మహిళల్లో గర్భ క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా 57 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి మంగళవారం 100 మందికి స్క్రీనింగ్ పరీక్షలతో పాటు వివిధ రకాల పరీక్షలను చేస్తారని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన మహిళలు అందరూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పరీక్షలను చేసుకోవాలని సూ



చించారు. గతంలో ఆరోగ్యానికి ఈ విధమైన పరీక్షలు చేసుకోవాలంటే చాలా ఖర్చుతో కూడుకుని ఉండేదని ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య శాఖ మంత్రి హరీష్‌రావు తెలంగాణను ఆరోగ్య తెలంగాణగా రూపొందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. మాతాశిశు ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశారని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంపై ఏఎన్ఎంలు ఆశాలు అవగాహన కల్పించాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డిప్యూటీ డిఎంహెచ్వో కొమురయ్య, గైనకాలజిస్ట్ శ్రీదేవి, ఎంపీపీ లక్ష్మి రవి జెడ్పిటిసి విజయ పిఎసిఎస్ చైర్మన్ విజన్ రావు, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు రవీంద్రరావు, జిల్లా కోఆప్షన్ రహీం, వైస్ చైర్మన్ పాపిరెడ్డి, వైద్యాధికారి హిమబిందు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

మొగుళ్లపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల కోసం నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల



కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్య పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వైద్యాధికారిని నాగరాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా ఆరోగ్య పథకం ద్వారా సరైన స్క్రీనింగ్, వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స మందుల పంపిణీ మొదలగు సేవలు అందిస్తారని అన్నారు. మహిళలకు 8 రకాల వైద్య పరీక్షలు చేస్తారని, ఈ పరీక్షలు ప్రయివేటు హాస్పిటల్ ఖర్చుతో కూడుకున్నవన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జిల్లా వైద్యాధికారి శ్రీరాం, డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బలుగూరి తిరుపతి రావు, చిట్యాల మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, వైస్ ఎంపీపీ రాజేశ్వర్ రావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సుధాకర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్తు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బంధు సాయిలు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోటి, భాస్కర్ ఆధ్వర్యంలో ఎన్పీడీసీఎల్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేపట్టారు దీక్షలను బందు సాయిలు ప్రారంభించి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడలేని విధంగా 23,000 మంది కాంట్రాక్టు కార్మికులను రెగ్యులై చేశామని గొప్పలు చెప్పారని, ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్మాండ్ కార్మికులు కొత్త వ్యవస్థ 2013 సంవత్సరంలో పుట్టుకొచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా ఆర్టిజన్లను జేఎల్ఎంలుగా చేయాలని, పిసురేటెడ్ కార్మికులకు జీవో-11 ప్రకారంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుడు విధి నిర్వహణలో చనిపోతే 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలోకి ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈపీఎఫ్ టు జిపిఎఫ్ మొత్తం ఉద్యోగులకు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సదయ్య, రాజు, శ్రీనివాస్, సమ్మయ్య, రవీందర్, హరిశంకర్, సతీష్, విజేందర్, కే రమేష్, పి సురేష్,అశోక్, శంకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి నెలకు రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి గండ్ర సత్యనారాయణ రావు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. వారికి గ్రాట్యుటీ, పెన్షన్‌ను కూడా అమలు చేయడం మరిచిందని అన్నారు. చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అంగన్వాడీ టీచర్లను ఆదుకోవాలన్నారు. కనీస వేతనం, పెన్షన్ సౌకర్యం కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాబోయే రోజుల్లో అంగన్వాడీల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.



మహాదేవపూర్ : మండల కేంద్రంలో రెండు రోజుల నుంచి అంగన్వాడీల సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు పలు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. మహదేవపూర్ మండల కేంద్రంలో ఐసీడీఎస్ కార్యాలయం ముందు మంగళవారం మహాదేవపూర్ పలిమల మండలాల టీచర్ల సమ్మెకు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొలం రాజేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొలం చిన్న రాజేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వారి డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని కోరారు. పక్కనే ఉన్న తమిళనాడు, రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని, హెల్త్ కార్డులు ఇచ్చారని, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండుగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు.

మహాదేవపూర్ : మండల కేంద్రంలో రెండు రోజుల నుంచి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మెకు మంగళవారం ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేంత వరకు వారికి అండగా పోరాడుతామని అన్నారు. మహాదేవపూర్, పలిమల మండలాల అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : అంగన్‌వాడీల, ఆయాల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా మండలంలోని తాడిచెర్ల, కొయ్యూర్ సెక్టార్ల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మండల కేంద్రమైన తాడిచెర్లలో తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారికి తాడిచెర్ల 2వ వార్డు సభ్యుడు బండి స్వామి మద్దతు ప్రకటించారు. తమను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వెలు ఇవ్వాలని, రిటైర్డ్ బెనిఫిట్ టీచర్ కు రూ.10 లక్షలు, ఆయాకు రూ.5 లక్షలు ఇవ్వాలని, హెల్త్ కార్డు రూ.5 లక్షలు ఇవ్వాలని, జీతంలో సగం పింఛను ఇవ్వాలని, తదితతర డిమాండ్లు చెల్లించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు జయప్రద, అరుణ, రమాదేవి, పద్మ అన్నపూర్ణ పాల్గొన్నారు.



ఏటూరునాగారం ఐటీడీఏ : అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన సమ్మె మంగళవారం రెండవ రోజు కొనసాగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి దావుద్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కె సమ్మక్క సమ్మెలో పాల్గొని మాట్లాడారు. నిరవధిక సమ్మె చేస్తుంటే అప్రజాస్వామికంగా అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగులగొడుతున్నారని, ఈ చర్యను ఆపి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అంగన్వాడీలు జమున, సరిత, లలిత, వెంకటేశ్వరి, అరుణ, విజయలక్ష్మి, రుక్మిణి, ఇందిర, రమాదేవి, నిర్మల, సుమలత, ఆదిలక్ష్మి, దమయంతి, పార్వతి తదితరులు 80 మంది పాల్గొన్నారు.



ఒగ్గు పూజారులకు పింఛన్ ఇవ్వాలి

రాష్ట్ర కమిటీ సభ్యులు బొప్పన పల్లి ఐలయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఒగ్గు పూజారులకు పెన్షన్ ఇవ్వాలని ఒగ్గు పూజారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొప్పనపల్లి ఐలయ్య కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశానికి శ్రీ మల్లికార్జున ఒగ్గు పూజారుల సంఘం జిల్లా అధ్యక్షులు కంచు రాజయ్య అధ్యక్షత వహించగా బొప్పనపల్లి ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... కళాకారులకు కేంద్రం ప్రభుత్వ ఇచ్చే పింఛన్ ఒగ్గు పూజరులకు ఇవ్వాలి. రాష్టంలో ఉన్న మల్లన్న దేవాలయలలో డైరెక్టర్ గా తీసుకోవాలన్నారు. ఒగ్గు పూజారులు అందరూ ఐకమత్యం గా ఉండాలన్నారు. పురాతన కాలం నుంచి వస్తున్న ప్రకారం ఒక్కరి ఊర్లలలో ఇంకొక్కరు పనులు నిర్వహించకూడదని తెలిపారు. అనంతరం సీనియర్ ఒగ్గు పూజారులను సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు కంబాల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కావటి చిన్న కొమురయ్య, అమత అశోక్ కురుమ, ప్రధాన కార్యదర్శి ముస్కె శ్రీకాంత్, సహాయ కార్యదర్శి లు ముస్కె నాగరాజు , కంచు నరేష్, సలహాదారులు కావటి పెద్ద కొమురయ్య, జిల్లా ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

డేంజర్ జోన్లోవున్న ఇండ్లు, భూములు సేకరించాలి

తాడిచెర్ల భూ నిర్వాసితుల కమిటీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1కు డేంజర్ జోన్ 500 మీటర్ల దూరంలో ఉన్న ఇండ్లు, భూములు సేకరిం చాలని, లేదంటే బొగ్గు తవ్వకాలు అడ్డుకుంటామని తాడిచెర్ల భూ నిర్వాసితులు హెచ్చరించారు. ఈ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్, జెన్కో ఎస్ఈ,ఆర్డీఓ, ఎస్పీ, కాటారం డిఎస్పీ, సిఐ, ఎమ్మార్ హెడ్ ప్రభాకర్ రెడ్డి, కొయ్యూర్ ఎస్ఐ లకు విరివిరిగా వినతిపత్రాలను అందజేశారు. అనంతరం విలేకరులతో నిర్వాసితులు మాట్లాడారు. 20-10-2008 ప్రజాభిప్రాయ సేకరణలో అప్పటి ఎపిజెన్కో సంబంధించిన డైరెక్టర్ తాడిచెర్ల, కాపురం గ్రామాల్లోని భూముల్లో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, వ్యవసాయ భూములు ఇవ్వాలని,పరిహారం ఇచ్చి బొగ్గు నిక్షేపాలు వెళిక్కి తీస్తామని చెప్పినట్లుగా పేర్కొ న్నారు. బొగ్గు బావిని ప్రారంభిస్తామని, డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లను, భూములను సేకరిస్తామని తమను జెన్కో అధికారులు మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2010లో ఇండ్లను సేకరిస్తామని 10,88 ఇండ్లకు నెంబర్లు వేసి, ఆర్థిక, సామాజిక సర్వేలు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారన్నారు. ఎన్నో పోరాటాలు,ధర్నాలు చేపట్టిన క్రమంలో 2,300



ఎకరాలకు పరిహారం ఒకే విడుతలో ఇవ్వకుండా విడుతల వారిగా 2016లో ఇచ్చి, 2017లో కోల్ మైనింగ్ ప్రారంభించినట్లు వాపోయారు. చివరి ప్రయత్నంగా ఓసీపీకి డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లు, భూములు తీసుకోవాలని ఆందోళనలు చేపట్టి టిఎస్ జెన్కో సిఎండి ప్రభాకర్‌రావును కలిసి విన్నవిస్తే చేస్తే 359.23 ఎకరాల భూములు,2,652 ఇండ్లు సేకరి స్తామని 7-4-2021న ప్రిలిమినరి నోటిఫికేషన్ వేసి పది నెలల గడుస్తున్నప్పటికి ఇండ్లకు, భూములకు పరిహారం ఇవ్వలేదన్నారు. నోటిఫికేషన్ ప్రకారం మరో రెండు నెలలు మాత్రమే గడువు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.తాము మూడు వారాల్లో అధికారులు స్పందించి పీఎస్ నోటిఫికేషన్ వేయకుంటే చెల్పూర్ పవర్ ప్లాంట్ ప్రధాన గేట్ల వద్ద, బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ ప్రధాన గేట్ల వద్ద ఆందోళన, ధర్నా చేపట్టి బొగ్గు తవ్వకాలు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దండు రమేష్, కేశారపు చెంద్రయ్య, ఆర్ని సత్తయ్య, రామిడి గట్టయ్య అజ్మత్ అలీ, శివ, మల్లేష్, బండి స్వామి, సది, మొండి, తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ



నవతెలంగాణ - కాటారం

కాటార్ మండల కేంద్రంలో నూతనంగా ప్రతిష్టాపన చేయమన్న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి మంగళవారం పెద్దపెల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం దోపిడ విముక్తి కోసం జరిగిన నాటి సాయిధ రైతాంగ పోరాటంలో చాకిలి ఐలమ్మ పాత్ర కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సర్పంచ్ తోటరాదమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎంపిటిసి తోట జనార్ధన్, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, రత్న సౌజన్య, వంగల రాజేంద్ర చారి, మందుల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీనివాసరావు



నవతెలంగాణ-రేగొండ

రేగొండ, గోరికొత్తపల్లి మండలాల లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా దమ్మన్నపేట గ్రామానికి చెందిననడిపెల్లి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొన్ని రోజులుగా పరకాల ప్రాంతంలో ఉన్న లారీ అసోసియేషన్ నుండి విడిపోయి నూతనంగా రేగొండ, గోరికొత్తపల్లి మండలాల కలిపి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నడిపెల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా పంచగిరి సుధాకర్, ఉపాధ్యక్షులుగా తోట శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా తోట రమేష్, కోశాధికారిగా తోట వేణు, కార్యవర్గ సభ్యులుగా తోట రవి, పంచగిరి సతీష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పరకాల లారీ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎం డి బాబా, సహకార దర్శి లక్కం రాజేష్, కోశాధికారి లక్కం రాజు, కార్యవర్గ సభ్యులు గడ్డం మూర్తి, గడ్డం లింగమూర్తి, లక్కం శంకర్, ఎండి సలీం, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల నిరవధిక సమ్మె @ 2వ రోజు

నవతెలంగాణ - ములుగు

అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం అమలు చేయాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, అయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు మంగళవారం నిరవధిక సమ్మె రెండో రోజు కొనసాగింది. అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టిన అధికారుల చర్యలను నిరసిస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ.. అంగన్వాడీలు చట్టబద్ధంగా, శాంతియుతంగా సమ్మె చేస్తుంటే జిల్లా అధికారులు తాడ్వాయి, ఏటూరునాగారం, వెంకటాపురం ప్రాజెక్ట్ లోని సుమారు 50 అంగన్వాడీ సెంటర్ల తాళాలు బలవంతంగా, దౌర్జన్యంగా పగులగొట్టి సెంటర్ ఓపెన్ చేసి సమ్మె విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నం చేయడం తగదన్నారు. ప్రభుత్వం అప్రజా స్వామిక చర్యలను ఆపి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన రవిగౌడ్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె సరోజ, ఉపాధ్యక్షులు మోక్ష రాణి, పద్మ రాణి, భాగ్య లక్ష్మి, పద్మావతి,విజయ, అనసూర్య, కల్పన, రాధిక, సన, మానస బాణమ్మ, స్వరూప, అలివేలు, 50 మంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని ఎన్ఎస్ఎస్ పీఓడీ రమేష్, మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపల్ సిహెచ్ ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటర్ నమోదుపై కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఓటు విలువ గురించి, ఓటును ఉపయోగించుకునే అంశం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, భోధన, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎస్వీఈఈపి ఎలక్షన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎడ్లపల్లి ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు ఓటర్ నమోదుపై తహసీల్దార్ వై శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన యువత ఓటుహక్కు నమోదు చేసు కోవాలని సూచించారు. ఓటర్ నమోదు వివరాల కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయం, మండలంలోని పోలింగ్ బూత్ కేంద్రాల్లో భూత్‌స్థాయి అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాచ రచన,ఉపన్యాస పోటీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఓటు విలువ గురించి ఓటు హక్కు ఆవశ్యకత గురించి అక్టోబర్ 1 వరకు 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో ఓటర్ పాత్ర, ఓటు హక్కు ఆవశ్యకత గురించి వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్ అధ్యాపకులు కళాశాల సిబ్బంది, పాల్గొన్నారు.

నేషనల్ అవార్డుకు ఎంపికైన వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కోశాధికారి వైనాల వెంకటేశ్వర్లు నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు అవార్డు సెలక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు తాటి కంటి ఐలయ్య మంగళవారం తెలిపారు. అవార్డు కమిటీ నేషనల్ చైర్మన్ బీఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ హైదరాబాదులో అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఏటా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు సాహిత్యాన్ని తీసుక పోవడం కోసం బహుజన సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ కారకులకు సంఘ సేవకులకు రచయితలకు కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డు అందజేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 15వ తేదీన దేశ రాజధాని న్యూ ఢిల్లీలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ నాలుగవ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా సేవా రత్న అవార్డును కూతురు రమణకు అందజేయనున్నట్లు తెలిపారు. ఆలిండియాలోని 27 రాష్ట్రాల నుంచి సుమారు 2500 మంది డెలిగేట్స్ కాన్ఫరెన్స్ కు హాజరవుతారని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన బిర్క ప్రవీణ్ ఇటీవల అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చేరి ఖర్చులపాలైన అతడు ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.8 వేల చెక్కును బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాష్ రావు,మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వర్ రావు,సింగిల్ విండో డైరెక్టర్ మల్క రాజేశ్వర్ రావు, నాయకులు మల్లేష్, సాంబయ్య, సదానందం,మంథని సమ్మయ్య, ఓదెలు, రాజేశం, బాలయ్య పాల్గొన్నారు.

బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 కోసం 'అసోసియేట్ స్పాన్సర్'గా వ్యవహరిస్తున్న హైయర్ ఇండియా

నవతెలంగాణ- వరంగల్

గృహోపకరణాలలో గ్లోబల్ లీడర్ మరియు 14 సంవత్సరాలుగా మేజర్ అప్లయెన్సెస్‌లో ప్రపంచంలోనే నంబర్ 1 బ్రాండ్ అయిన హైయర్ అప్లయెన్సెస్ ఇండియా (హైయర్ ఇండియా), ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 కోసం అసోసియేట్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నట్లు ఈరోజు వెల్లడించింది. విభిన్నమైన మరియు ఆసక్తికరమైన పోటీదారుల కలయికతో, భావోద్వేగాలు మరియు వినోదంతో నిండిన రోలర్‌కోస్టర్ రైడ్‌గా నిలిచే బిగ్ బాస్ తెలుగు ఇప్పుడు ఓటీటీ ప్లాట్‌ఫారమ్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ మరియు స్టార్ మాలో ప్రసారం చేయబడుతుంది. ఈ భాగస్వామ్యం గురించి హైయర్ అప్లయన్సెస్ ఇండియా ప్రెసిడెంట్ సతీష్ ఎన్ ఎస్ వ్యాఖ్యానిస్తూ "ఈ ప్రాంతంలో అత్యధికంగా వీక్షించబడే టెలివిజన్ షోలలో ఒకటైన 'బిగ్ బాస్ 7' తెలుగుతో మళ్లీ అనుబంధం కలిగి ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము. వినూత్నమైన, విశ్వసనీయమైన మరియు సాంకేతికతతో నడిచే గృహోపకరణాలను అందించడం ద్వారా భారతీయ వినియోగదారుల రోజువారీ జీవితంలో భాగం కావడానికి హైయర్ ఎల్లప్పుడూ కృషి చేస్తోంది. వినియోగదారులతో కనెక్ట్ అవ్వడానికి మాకు గొప్ప అవకాశాన్ని బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 అందిస్తుంది. భారతదేశం యొక్క అత్యంత ప్రియమైన టెలివిజన్ షోలలో ఒకదాని ద్వారా మా ప్రేక్షకులకు చేరుకోవటానికి ఈ సినర్జిస్టిక్ సహకారం గురించి మేము నిజంగా గర్విస్తున్నాము" అని అన్నారు.

18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు



జిల్లాలో అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవ త్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపెయిన్‌లో భాగంగా మంగళవారం మంగపేట మండలం కమలాపూర్ గ్రామాల జెడ్‌పిహెచ్ఎస్, ఎంపీహెచ్ఎస్ ఆవర ణలో ఉన్న పోలింగ్ స్టేషన్ నెంబర్-197, 198, 199, 200, 201, 202, 203, 204లను సంద ర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీఎల్ఓలు వారి పోలింగ్ కేంద్రం పరిధిలో అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి అయిన వారి వద్దకే వెళ్లి ఫామ్-6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలన్నారు. చనిపోయిన ఓటర్లు గాని ఉన్నట్ల యితే వారి మరణ ధృవీకరణ పత్రం గానీ, వారు మరణించినట్లుగా ఫామ్-7 లో నమోదు చేసి ధృవీకరించి పంపించాలని తెలిపారు. ఫోటో కరెక్షన్, డబల్ ఎంట్రి, ఇతర పొరపాట్లు లేకుండా సరిచే యాలని తెలిపారు. జాబితాలో మార్పులు, చేర్పుల కు మరో అవకాశం లేనందున అర్హులైన ప్రతి ఓటరు వివరాలు పక్కాగా ఉండేలా చూడాలన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డిటి మల్లేశ్వరరావు, ఆర్ఐ పాల్గొన్నారు.

రుణాల మంజూరు వేగవంతం చేయాలి

నవతెలంగాణ- ములుగు

రైతులకు రుణాల మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం బ్యాంకు, జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట రుణ మాఫీ పథకం 2018 క్రింద జిల్లాలో ఇప్పటికే 25091 మంది రైతులకు రూ. 124.44 కోట్లు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని, అర్హులైన రైతులందరికి వెంటనే ఋణాలు రెన్యూవల్ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు రూ. లక్ష లోపు వారిలో కొంతమంది మాఫీ అందలేదని అన్నారు. అలాంటి వారందరికి త్వరలో మాఫీ అందేలా చూడాలన్నారు. రెమిటెడ్, ఎలిజిబిలిటి లిస్ట్ వెరువేరుగా బ్యాంకర్లు మండల వ్యవసాయ అధికారులకు అందించాలన్నారు. పంట రుణ మాఫీ కొరకు ప్రతి బ్యాంకు ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. రుణమాఫీ పథకంలో ఎదురయ్యే సమస్యల పరిష్కరించే దిశగా వ్యవసాయాధికారి కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు.ం ుణమాఫీ వర్తించిన రైతులందరికి రుణాలను రెన్యూవల్ చేయాలని, రుణాలను సక్రమంగా చెల్లించే వారికి రుణమాఫీ సొమ్మును అందించాలని తెలిపారు. పంట రుణ మాఫీ పథకం పై ప్రతివారం సమీక్షిస్తానని తెలిపారు. ఎల్‌డిఎం రాజ్‌కుమార్, దుర్గ ప్రసాద్(ఎస్బీఐ ఆర్బీఓ వరంగల్ రూరల్ చీఫ్ మేనేజర్), నాబార్డ్ ఎజీఎం వరంగల్ క్లస్టర్ చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, ఆర్బీఐ ఎల్డిఓ అలి బాబ, ఎపిఓ వసంతరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, బిసి వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, పశుసంవర్ధక శాఖ అధికారి విజయ భాస్కర్, పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాలను సద్వినియోగం చేసుకోవాలి



మహిళలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా వైద్య సేవలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మంగపేట పీహెచ్‌సీలో మహిళా ఆరోగ్య క్లీనిక్‌ను ప్రారంభించారు. పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. సమస్యలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. డీఎంహెచ్ఓ అప్పయ్య, ఎంపీఓ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, పీహెచ్‌సీ డాక్టర్ నరేష్, డాక్టర్ వైశాలి, ఎంపీడీవో సుదర్శన్, ఎంపిఓ మమత పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్ మంజూరు చేయాలి

ములుగు జాతీయ రహదారిపై ఎస్ఎఫ్ఐ, వైఎఫ్ఐ రాస్తారోకో

నవతెలంగాణ - ములుగు



జిల్లా కేంద్రంలో ఎస్సీ విద్యార్థులకు ఎస్ఎంఎచ్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఎస్సీ ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి ఎస్సీ ఎస్ఎంహెచ్ గర్ల్స్ అండ్ బాయ్స్ హాస్టల్ మంజూరు చేయాలని అన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని, జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, వివిధ సమస్యల పై గత నాలుగు ఐదు సంవత్సరాలుగా పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు. ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ లేక మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, ఏటూరునాగారం,మంగపేట ,తాడువాయి ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు హాస్టల్ లేక చదువు మార్గం మధ్యలోనే ఆగిపోతుందన్నారు. ఎస్సీ విద్యార్థులు చదువుకోవాలంటే ఎలా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయకుంటే దశల వారి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవితేజ, స్వామి, బాలేశ్వర్, బైరేష్, శివ, చంటి తదితరులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈనెల 18 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు డి మాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు అనంతరం గండ్ర సత్యనారాయణ రావు దీక్షలకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఎస్సి వర్గీకరణ అంశంపై ప్రస్తుతం ఈ నెల 18నుండి 22వరకు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బట్టు విజయ్ కుమార్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో వర్గీకరణ చేయకుండా మాదిగలను ఇంకా మోసం చేస్తే బీజేపీ నాయకులను మాదిగ వాడల్లో తిరుగనియ్యం అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక మాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ అంతడుపుల సురేష్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కాల్వ రాజేందర్, ఎమ్మార్పీఎస్ పట్టణ కన్వీనర్ దోర్నాల భరత్, ఎమ్మా ర్పీఎస్ మోరంచ పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్ర భద్రయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు కల్లెపల్లి కుమార్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - కాటారం



అల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ మహిళా గ్రామ కమిటీ ఎన్నికలను గారెపల్లి అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించారు. కాటారం మండల అధ్యక్షుడు వంగల దేవేంద్రాచారి ఆధ్వర్యంలో నూతన ఏబీవీఎఫ్ విశ్వకర్మ మహిళ సంఘం కాటారం(గారెపల్లి) గ్రామశాఖ అధ్యక్షురాలుగా నర్సిం గోజు సరిత, ఉపాధ్యక్షురాలుగా కందాల నవ్య, ప్రధాన కార్యదర్శిరాలిగా కసవోజుల రజిత, కోశాధికారిగా గౌరోజు సుజాత, జాయింట్ సెక్రటరీ గా గణముక్కుల అంజలి, విశ్వకర్మ కోఆర్డినేటర్ గా మడుప దివ్యశ్రీ పోలోజు కళ్యాణి,ప్రచార కార్యదర్శిరాలుగా గౌరోజు స్వప్న, ముఖ్య సలహాదారాలుగా చోల్లేటి సరోజన, ఎదులాపురం సౌజన్య,సహాయ కార్యదర్శి రాలుగా కాగితపు విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా కొండపర్తి శ్రీలత,నూతి సౌదర్య,రామగిరి శ్రీదేవి, గౌరవ అధ్యక్షురాలుగా కట్ల రూపా లక్ష్మి లను ఏకాగ్రవంగా ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో దెంచనాల సరోజన, పంచకోటి లక్ష్మీ, ఎలేశ్వరం ఉమాదేవి, విజయ గిరి రజిత, ఎదులాపురం అనూష, అంగడి భాగ్య, అట్కాపురం రజిత, వసంతవాణ పాల్గొన్నారు

ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో వివిధ కారణాలతో మతి చెందిన మతుల కుటుంబాలను మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పరామర్శించారు. మండలం మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ మండల యూత్ అధ్యక్షుడు గొర్రె రమేష్ అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీ నగర గ్రామానికి చెందిన ఓర్సు కట్టమల్లు కుటుంబ సభ్యులను గణపురం మండలం సీనియర్ పాత్రికేయులు, ఈనాడు రిపోర్టర్ కీ.శే.తాళ్ళపల్లి రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ధర్మారావుపేట, సీనియర్ నాయకులు ఉపల్ మృతిచెందగా పార్థీవదేహం వద్ద నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి, సర్పంచులు దేవేందర్ గౌడ్, ఎంపీటీసీలు మోటాపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, ఉపసర్పంచ్ అశోక్, నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి, గుర్రం తిరుపతి, బోయిని సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు

విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు.మంగళవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అధ్యక్షతన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని హాజరై మాట్లాడుతూ హేతుబద్ధీకరణ శాస్త్రియ ఆలోచనల ద్వారా నిజజీవితంలో విద్యార్థులు రాణించాలని కోరారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు రేకెత్తించడానికి క్రియాశీల పాత్ర పోషించాలని సూచించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతగురించి వివరించారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి సైన్స్ కార్యక్రమాలు అన్నింటిని విజయవంతం చేయాలని రానున్న రోజుల్లో సైన్స్ డ్రామా ఫెస్టివల్, సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ లలో అత్యధిక సంఖ్యలో పాల్గొని సైన్స్ కార్యక్రమాల పట్ల ఆసక్తిని అభిరుచిని భావజాలాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలని కోరారు. అనంతరం నిర్వహించినటువంటి సైన్సు సెమినార్ కార్యక్రమానికి న్యాయనిర్నేతలుగా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వెంకటాపూర్ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇంద్రానగర్ ఉపాధ్యాయురాలు రజిత లు వ్యవహరించారు. విజేత వి అక్షర(జెడ్పిహెచ్ఎస్ మంగపేట ఈ నెల19న జరిగే రాష్ట్రస్థాయిలో జరిగే సెమినార్ లో పాల్గొనబోతుందని డీఎస్ఓ జయదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి ఎ విజయమ్మ, క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజన, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యల పరిస్కారానికి కృషి

మాజీ స్పీకర్,ఎమ్మెల్సీ మధుసూదనాచారి

నవతెలంగాణ-మల్హర్‌రావు



గ్రామీణ వైద్యుల సమస్యల పరిస్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ తొలి మాజీ శాసన సభాధిపతి, ఎమ్మెల్సీ సిరికొండ మదుసుధానాచారి అన్నారు. మంగళవారం తెలంగాణ ఆర్ఎంపీ, పియంపి వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ అధ్వర్యంలో మధుసూదన చారిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆర్ఎంపీ వైద్యుల పలు సమస్యలను విన్నవించారు. నిలిచిపోయిన పారామెడికల్ శిక్షణ తరగతులు పునర్‌ప్రారంబించాలని,శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్స్ అందజేసి,అర్హులైన గ్రామీణ వైద్యులను ప్రభుత్వ హాస్పిటల్ లో మెలే నర్సింగ్ కోర్సు ప్రవేశపెట్టి 108, 104 ప్రభుత్వ హాస్పిటల్స్ లో నియమించాలని కోరారు. భూపాలపల్లిలో రూ.30 లక్షలు,కాటారంలో రూ.20 లక్షల తో రెండు డివిజన్లలో ఆర్ఎంపీ వైద్యుల కమ్యూనిటీ భవనాలు నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి .గ్రామీణ వైద్యుల సమస్యలను సీఎం కేసీఆర్,ఆరోగ్య శాఖ ఆరోగ్య మంత్రి హరీష్ రావు దష్టికి తీసుకపోయి వెంటనే పరిష్కరిస్తానని హామీనిచ్చారు. విడతల వారీగా కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్సీని వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటోజు వెంకన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్ల రాజు, చెర్మెన్ చాగర్తి లక్ష్మినారాయణ,అధికార ప్రతినిధి చేపూరి రాజేందర్,అడ్వైసర్ కట్ట నరసింహ చారి, జిల్లా ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, దొడ్ల అశోక్, రఘు, తదితరులు పాల్గొన్నారు.



లారీలతో స్వయం ఉపాధి పొందవచ్చు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.

నవతెలంగాణ-రేగొండ

లారీలతో స్వయం ఉపాధి పొందవచ్చునని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి రేగొండ గోరుకొత్తపల్లి మండలాల లారీ అసోసియేషన్ కార్యాలయాన్ని రూపురెడ్డిపల్లి గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నూతనంగా ఎన్నికైన లారీ అసోసియేషన్ అధ్యక్షులు నడిపెల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పంచగిరి సుధాకర్, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. ధాన్యాన్ని మిల్లర్లకు తరలించేందుకు రైతులకు లారీ అసోసియేషన్ లారీ ఓనర్స్ సహకరించాలని సూచించారు. లారీలు కొనుగోలు చేసి డ్రైవర్ల మీద వదిలివేయకుండా స్వయంగా కష్టపడి నడుపుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. రాష్ట్రంలో వరి ధాన్యం సాగు పెరిగిందని అన్నారు. దానికి తగ్గట్టుగా మిల్లులు కూడా పెరుగుతున్నాయని రైతులు వద్ద నుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు లారీలు సకాలంలో పని చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, అమ్ముల రాజయ్య, పాత పెల్లి సంతోష్, గంజి రజనీకాంత్, బండారి దేవేందర్, తోట మల్లిక్, తోట రమేష్, తోట వేణు, పంచగిరి సతీష్, తోట రవి, బొట్ల రవి సామ్రాట్, కోలపాక బిక్షపతి, సామల పాపిరెడ్డి, శ్రీనివాస్, రాజు తది తరులు పాల్గొన్నారు.

సీతక్కపై అనుచిత వ్యాఖ్యలు తగవు

జిల్లా మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి సజన

నవతెలంగాణ- ములుగు



సీతక్క పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వై సతీష్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేబో యిన సజన డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగ కల్యాణి ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా మహిళా కాంగ్రెస్ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేబోయిన సజన ముఖ్యఅతిథిగా హాజ రై మాట్లాడారు. సతీష్ రెడ్డి ఏమి మాట్లాడాలో తెలియక ఆడవాళ్ళ చీరల గురించి మాట్లాడుతున్నాడని అన్నారు. రెడ్కో చైర్మన్ పదవిలో ఉండి ములుగు నియో జకవర్గానికి ఏం చేశారో తెలపాలన్నారు. వరదలు వచ్చి ఇండ్లు, ప్రాణాలు కోల్పోతుంటే ఎక్కడున్నారని ప్రశ్నించారు. ప్రజల సమ స్యలను తన గొంతు ద్వారా అసెంబ్లీలో సీతక్క మాట్లాడిందన్నారు. అలాంటి సీతక్కపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. చౌక బారు రాజకీయాలు చేయకుండా తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోపిదాసు రజిత, గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు సునీత, ఎండి. మాజిదా బేగం, దేపాక సంధ్య, ముచికట్ల మహాలక్ష్మి, మిరియాల సోమలక్ష్మి, పులుసం లక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

కోవర్ట్ రాజీకాయాలు మానుకోవాలి: బీఆర్ఎస్

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.... కొన్ని రోజులుగా జిల్లా పరిషత్ చైర్మన్ లు పుట్ట మధుకర్, జక్కు శ్రీహర్షిణి రాకేష్‌పై చల్ల నారాయణ రెడ్డి చేస్తున్న విమర్శలను ఖండిస్తున్నామన్నారు. ఆయన స్వంత గ్రామంలో ఎంపీటీసీ, సర్పంచ్‌లను గెలిపించలేని చల్లా జెడ్పీటీసీగా హర్షిని రాకేష్‌ను గెలిపించారంటే నమ్మడానికి సిద్ధంగా ఎవరు లేరన్నారు. పేదలు, ఎస్సీ, ఎస్టీ భూములను బినామీల పేరిట అక్రమంగా పట్టాలు చేపించుకున్న చరిత్ర చల్లాది అన్నారు. ఆయన కోవర్ట్ రాజకీయాలపై ముఖ్య మంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి పార్టీ నుండి సస్పెండ్ చేసే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, లింగాల రామయ్యమండల ఉపాధ్యక్షులు మెరుగు శేఖర్, మెరుగు లక్ష్మణ్, తాలరి గట్టయ్య, చకినారపు చంద్, మోతే సమ్మయ్య చిలుక రమేష్, దికొండ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ పునర్ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధి కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి అనుబంధ దేవాలయం శుభానంద దేవి అమ్మవారి ఆలయ ధ్వజస్తంభ పునర్ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మహాదేవపూర్ తహసీల్దార్ లక్ష్మిరాజయ్యను మంగళవారం కాళేశ్వరం దేవస్థానం చెర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. అనంతరం శాలువాతో సన్మానించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



డీఎంహెచ్ఓను సస్పెండ్ చేయాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-గణపురం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ ను సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ గర్ల్స్ జిల్లా కో కన్వీనర్ గణపురం మండల కార్యదర్శి గడ్డం కవిత డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారికి ప్రజల ఆరోగ్యాల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల మీద గ్రామీణ స్థాయి సబ్ సెంటర్ల మీద సరైన పర్యవేక్షణ లేదని ఆరోపించారు, ప్రైవేట్ హాస్పిటల్ లతో కుమ్మక్కై అనుమతులు లేకుండా ఎన్నో ప్రవేట్ ఆసుపత్రులు మెడికల్ షాపులో నడుస్తున్న వారి వద్ద ముడుపులు తీసుకొని పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు వినతులు ఇచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. సీజ్ చేసిన కొన్ని యథాతదంగా నడుస్తున్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కోకొల్లులుగా పుట్టుకొస్తున్న ప్రయివేటు ఆస్పత్రులపై నియంత్రణ లేదన్నారు. వెంటనే పర్యవేక్షణ చేపట్టి నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



వీరభద్ర కుల సంఘం భవన నిర్మాణనికి శంకుస్థాపన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా కేంద్రంలో మంగళవారం వీరభద్రమ కుల సంఘాల భవనాన్ని రాష్ట్ర అధ్యక్షులు మహంకాళి భూపతి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరభద్రమ కుల సంఘ భవన నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. తమ సంఘం బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. డబుల్ బెడ్రూమ్ ఇల్లు ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే ప్రతి ఒకటి ప్రజలకు అందేలా చే చేసుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర భద్ర సంఘం రాష్ట్ర ముఖ్య సల హాదారుడు మధుకర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్లు పిల్లలు నారాయణ శారద, స్వామి జిల్లా ప్రెసిడెంట్ ఎం శ్రీనివాస్, జిల్లా నాయకులు భూపతి కుమార్, బి రాములు పట్టణ అధ్యక్షులు ఎం మధుకర్ కే రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేసే వరకు దీక్ష విరమించొద్దు

సమగ్ర శిక్ష రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగుల సహదేవ్

నవతెలంగాణ- ములుగు

రెగ్యులర్ చేసే వరకు దీక్షను విరమించొద్దని సమగ్ర శిక్షా రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగుల సహదేవ్ అన్నారు. జిల్లాలో జరుగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే నిరాహారదీక్షలు మంగళవారం 9వ రోజులకు చేరాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జానకి రామ్, వరంగల్ జిల్లా సిఆర్పి యూనియన్ అధ్యక్షులు శ్రీధర్‌తో కలిసి సహదేవ్, రాష్ట్ర కార్యదర్శి జానకిరామ్ హాజరై మాట్లాడారు. జిల్లాలోని అన్ని శాఖల నుండి కేజీబీవీ ఉద్యోగులతో సహా 100శాతం ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలకు హాజరవ్వాలని సూచించారు. వరంగల్ జిల్లా సిఆర్పిల అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తితో పోరాటానికి రావాలన్నారు. ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ మాట్లాడుతూ అందరికి న్యాయం జరిగేంతవరకు ఇదే ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని, ఇందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ సభ్యులు ముకుందరెడ్డి పాల్గొని ఆర్థిక సాయం చేసి సంపూర్ణ మద్దతు తెలిపారు. డిటిఎఫ్ జి.ఆదిరెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమగ్ర శిక్షా ఉద్యోగులకు వెంటనే సమాన పనికి సమాన వేతనం వెంటనే ఇవ్వాలని సంపూర్ణ మద్దతు తెలిపారు. టీఎస్టీఈఏ జిల్లా అధ్యక్షులు సక్రూ నాయక్, గోవిందరావుపేట ప్రధాన కార్యదర్శి మాలోతు ఈరు లు పాల్గొని మద్దతు తెలిపారు. వెంకటాపురం నుండి సోషల్ టీచర్స్ ఫోరమ్ కన్వీనర్ జీవీవీ సత్యనారాయణ సంపూర్ణ మద్దతు తెలియజేసారు. సమగ్ర శిక్షా ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, ఉపాధ్యక్షులు భూరెడ్డి విష్ణు, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు చిరంజీవి, బిక్షపతి, రమేష్, రాజేశ్వరి, అనిత, తిరుమల, స్వాతి, స్వప్న, టెక్నికల్ పర్సన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్పీలు, పిటిఐలు, మెసెంజర్లు, తదితరులు పాల్గొన్నారు.





టస్సర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రం లోని టస్సర్ కాలనీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 28 మందిని పరిక్షించారు. అనారోగ్యం కలిగిన వారిలో ఇద్దరికి మలేరియా రాపిడ్ టెస్టులు చేసి రక్త నమూనాలు సేకరించారు. వివిధ ఆరోగ్య సమస్యలు కలిగిన వారందరికీ మందులు పంపిణీ చేశారు. ప్రజలందరికి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దోమలు విజృంభించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వివిధ వ్యాధుల పట్ల అవగాహన కలిపించి శానిటేషన్ డ్రై డే నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇమ్రాన్ హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం వెంకటమ్మ పాల్గొన్నారు.

పంకెన గ్రామంలో....

అంబటిపల్లి పీహెచ్‌సీ సబ్ సెంటర్ పరిధి పంకెన గ్రామ పంచాయతీలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో డ్రైడే నిర్వహించారు మురుగు నీరు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరు పరిసరల పారిశుభ్రత పాటించాలని సూచించారు. 68మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పివి.రఘు రామ్ ,హెల్త్ సూపర్‌వైజర్ మషుక్ అలీ , ఏఎన్ం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ -కాటారం

మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా ఉన్న హనుమాన్ నగర్ లో మండల పరిషత్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ తోట రాదమ్మ, ఎంపీటీసీ తోట జనార్ధన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధిలో సిసి మెటల్ రోడ్డు వేయడానికి కృషి చేస్తానన్నారు.

గొర్రె రమేష్ మృతి పార్టీకి తీరని లోటు

బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్

నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు గొర్రె రమేష్ మృతి పార్టీకి తీరని లోటని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్ అన్నారు. మంగళవారం మండలంలోని మైలారం గ్రామంలో రమేష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.



గ్రూపు నాయకురాలి చేతివాటం..!

ఆగ్రహించిన సభ్యులు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కుదురుపల్లి గ్రామ మహిళలకు సంబంధించిన గంగ గ్రూపునకు రూ.10 లక్షలు మంజూరైనట్టు గ్రూప్ సభ్యులకు తెలిపి రూ.7000 గ్రూప్ ఖాతాలో కట్టి రూ.93,000 ఇచ్చిందని తమకు అనుమానం వచ్చి అడిగితే తనకు ఎలాంటి సంబంధం లేదనిచెప్పిందని గ్రూపు సభ్యులు వాపోయారు. బ్యాంకు వారిని అడగగా రూ.12 లక్షలు మంజూరైనట్టు తెలిపారని చెప్పారు. రూ.2 లక్షలు ఆమె స్వంత ఖాతాలో జమచేసుకుందని వారు ఆరోపించారు. వెలుగు ఆఫీస్‌కు వెళ్లగా సిసి అందుబాటులో లేదని గ్రూప్ సభ్యులుసల్ల పద్మ, సిద్ధి, లక్ష్మి, సల్ల మల్లక్క, బుచ్చక్క, రాజక్క తెలిపారు. రుణంలో గ్రూపు నాయకురాలు మారవేన ఐలక్క చేతివాటం చూపించి సభ్యు లను మోసం చేసిందని అన్నారు. పదిమంది సభ్యులు గల గ్రూపు సంబంధించి 12 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున పంచే విధంగా ప్రతి సభ్యురాలు పేరుమీద 7వేల రూపాయలు చొప్పున ఖాతాలో పొదుపు చేసి ఒక్కొక్కరికి 93 వేల రూపాయల చొప్పున పంచిందని అన్నారు. ఐలక్కను తొలగించి వేరే వారికి గ్రూపు నాయకురాలిగా బాధ్యతలు ఇవ్వాలని వారు కోరారు.



ఘనంగా ధ్వజస్తంభ పునర్ ప్రతిష్ఠ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలోని శుభానంద అమ్మవారి ఆలయంలో మంగళవారం ధ్వజస్తంభ పునర్ ప్రతిష్ఠ కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. అనంతరం మండప స్థాపన పూజలు, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్, ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య కామిడీ రాంరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, బండి రాజయ్య, సిద్ధాంతి భాను ప్రకాష్, కుంభం పద్మ, కలికోట దేవేందర్ , అర్చకులు, సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బస్సులు లేక ప్రయాణీకుల ఇక్కట్లు

జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాళేశ్వరం నుండి హైదరాబాద్ (వయా మంథని, పెద్ద పల్లి కరీంనగర్) వరకు బస్సులు లేకపోవడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, సామాన్య ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారని జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ మంగళవారం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాళేశ్వరం నుండి హైదరాబాద్‌కు బస్సులు నడిపించాలని కోరగా సానుకూలంగా స్పందించి మంథని డిపో మేనేజర్ రాజ శేఖరం, అసిస్టెంట్ మేనేజర్ ఎస్ డిఐ గోపాల్, ఆర్టీసీ సిబ్బంది చంద్ర మౌళి, రమేష్ రూట్‌ను పరిశీలించడానికి రాగా వారిని సన్మానించారు.

గ్రంథాల సంస్థ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం దేవగిరి పట్నం గ్రామానికి లావుడ్య రాజు జిల్లా కోర్టులో ఒప్పంద కార్మికుడిగా పని చేస్తూ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. మంగళవారం దేవగిరి పట్నం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి రాజు పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజ్యలక్ష్మి రమేష్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చుంచు వెంకటేశ్వర్లు, వాంకు డోతు రాందాస్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారిని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ తోనే అభివద్ధి జరుగుతుందని అన్నారు. గ్రామాలను అన్ని రంగాల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాల ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎంపీటీసీ తోట జనార్ధన్, యూత్ మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్, శ్రీనివాస్, బొడ్డు రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

నేడు కేడీసీసీ బ్యాంక్ భవనం ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో నూతనంగా నిర్మించిన కేడీసీసీ ది కరీంనగర్ సహకార సంఘం బ్యాంక్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్నట్టు బ్యాంక్ మేనేజర్ వెంకట్రాజం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాంక్ భవనం ప్రారంభానికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల జెడ్పీ చైర్మన్లు పుట్ట మదుకర్, జక్కు శ్రీహర్షిని,స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్టు చెప్పారు. మండలంలో రైతులు,బ్యాంక్ ఖాతాదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఉదారత

నవతెలంగాణ-మహదేవపూర్

కంటి సమస్యలతో బాధపడుతున్న 100 మందిని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు కరీంనగర్ కంటి ఆసుపత్రికి మంగళవారం తీసుకెళ్లి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఉదారత చాటుకుంది. ప్రొఫెసర్ జయశంకర్ చైర్మన్ ఆయిల్ మారుతి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలకు పంపించగా మెరుగైన వైద్యం అందిస్తామని వైద్యులు తెలిపారు.

కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మెకు

ఎంఈవోల మద్దతు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యాశాఖలో పని చేయుచున్న 'సమగ్ర శిక్షా ' కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యా లయం ఆవరణలో గత 12రోజులుగా చేస్తున్న నిరాహార దీక్ష మంగళవారం కొనసాగింది. జిల్లాలోని మండల విద్యా శాఖ అధికారులు దేవానాయక్, రఘుపతి, ప్రభాకర్, డీసీ ఈబీ కార్యదర్శి చంద్రశేఖర్ మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలో కీలకంగా పనిచేస్తూన్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉందన్నారు. అన్ని అర్హతలు ఉండి, పని ఒత్తిడి ఉన్నా గత 16 సంవత్స రాలుగా విద్యాశాఖలోని వివిధ విభాగాల్లో కాంట్రాక్టు విధానంలో తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తు శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో కుటుంబ పోషణ సైతం ఇబ్బందిగా మారే పరిస్థితులు ఉన్నాయన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించి వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల అందరినీ క్రమబద్దీకరిస్తామన్న హామీని నెరవేర్చాలన్నారు. ఉద్యోగులందరిని క్రమబద్ధీకరించాలని, అప్పటి వరకు మినిమం టైం స్కేల్ ను 2019 నుండి వర్తింప చేసి దాదాపు 22 వేల మంది సమగ్ర శిక్షా ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా జాక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చాంద్ పాషా, మహేందర్, కోశాధికారి చంద్రకళ, కార్యవర్గ సభ్యులు సంపత్, చంద్రమౌళి, కుమార్, హరీష్, రాజు, తిరుపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయులపై వివక్ష తగదు : టీఆర్టీఎఫ్

నవతెలంగాణ - ములుగు



గిరిజన ఉపాధ్యాయుల పై ప్రభుత్వ వివక్ష తగదని టిఆర్టిఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదు అజ్మీరా రాజు నాయక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు విడుదల చేసి మండల జిల్లా పరిషత్, కేజివిలి, మాడల్ స్కూల్స్, ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు నిర్వహిస్తున్నదన్నారు. తద్వారా అనేక మంది ఉపాధ్యాయులు విద్యాబ్యాసానికి కృషి చేస్తారని అన్నారు. కానీ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ బదీలీలను ప్రభుత్వం విస్మరించిందని, అన్ని రంగా లలో గిరిజనుల ప్రక్కకు పెట్టినట్లే గిరిజన ఉపాధ్యాయులైన మమ్మల్ని కూడా ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అన్నారు. అన్ని రంగాల ప్రభుత్వ ఉపాధ్యా యులకు బదిలీలు, పదోన్నతులు కల్పిస్తూ కేవలం మాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు కూడా బదిలీలకు పదోన్నతులకు షెడ్యూల్ విడుదల చేయాలన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కరోనా సమయంలో ఆశా వర్కర్లు చేసిన సేవ అంత ఇంతా కాదనీ, ఆశా వర్కర్లుకు ఫిక్స్ డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. మంగళవారం సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారని, ఆశా వర్కర్లు కరోనా సమయములో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా గ్రామాల్లో వాడ వాడలా తిరుగుతూ ప్రజలను చైతన్య వంతులను చేస్తూ ప్రజలకు సేవ చేశారన్నారు. ఆశా వర్కర్ల ను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం సబబు కాదని అన్నారు. వీటితో పాటు అనేక ప్రభుత్వ సేవలు ప్రజలకు అందజేస్తున్నట్టు తెలిపారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా ఆశాలకు రూ.18000 వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నామని సీతక్క అన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ కార్మిక శాఖ ఉచిత వైద్య పరీక్షల శిబిరం మహాదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో యధాతథంగా నేడు కూడా కొనసాగనుందని సర్పంచ్ శ్రీపతి బాపు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ శిబిరంలో లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం .చేసుకోవాలని అన్నారు. లేబర్ కార్డు తో కార్మిక కుటుంబాలకు అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు.



ఏపీజీవీబీ బ్యాంక్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి

ములుగు బ్రాంచ్ మేనేజర్ రమేష్ కుమార్

నవతెలంగాణ- ములుగు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ ములుగు బ్రాంచ్ మేనేజర్ జి రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ములుగు మండలంలోని జీవంతరావు పల్లె లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ వరంగల్ హెడ్ ఆఫీస్ వారి ఆదేశానుసారం ఏపీజీవీబీ ఎఫ్ఎల్సి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ రత్నం భద్రయ్య అధ్యక్షతన ఖాతాదారులకు ములుగు బ్రాంచ్ మేనేజర్ జి రమేష్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్స్ నరేందర్ పూర్ణచందర్ లు బ్యాంకు సేవలు, పథకాలపై రాజమహేంద్రవరం కళాకారులు భూపతి బ్రదర్స్ చే మెజీషియన్ మ్యాజిక్ షో, జానపద గీతాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఏపీజీవీబీ బ్యాంకులో అందిస్తున్న సేవలు గురించి వివరించారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పింఛన్ యోజన, జనరల్ ఇన్సూరెన్స్,పంట రుణాలు, బంగారం పై రుణాలు, మహిళా సంఘాలకు రుణాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

15న యువతకు ఎన్‌వైకే వరంగల్ వక్తృత్వ పోటీలు

నవతెలంగాణ-వరంగల్

గాంధీ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 15న నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్ లోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మహాత్మా గాంధీ జీవన విధానం వారి ఆలోచనలు అనే అంశం పైన ఉపన్యాస పోటీలు నిర్వహించబడునని నెహ్రూ యువజన కేంద్రం అధికారి అన్వేష్ చింతల పేర్కొన్నారు. ఈ పోటీలు ఉదయం 10 గంటలకు ప్రారంభమగును, ఈ పోటీలో అక్టోబర్ 1నాటికి వయస్సు 15 నుంచి 29 వరకు ఉండవలెను. ఈ పోటీ హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో మాత్రమేలి పాల్గొనగలరు, పోటీ సమయ పరిమితి (3) నిమిషములు, ఆసక్తి కలిగిన యువతీ యువకులు వారి యొక్క పేర్లను నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో నమోదు నమోదు చేసుకోవాలన్నారు. లేదా గూగుల్‌ఫామ్ ద్వారా నమోదు చేసుకోగలరు https://forms.gle/4CpbvgMPshBWpxMq జిల్లాస్థాయిలో గెలుపొందిన అభ్యర్థులను రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయిలో గెలుపొందిన అభ్యర్థులను జాతీయస్థాయి పార్లమెంటు హాల్లో జరుగు పోటీలకు నెహ్రూ యువ కేంద్రం ద్వారా పంపబడును. ఇదివరకే పార్లమెంట్ ప్రోగ్రాంకు ఎంపికైన వారు అనర్హులు అన్వేష్ చింతల జిల్లా యువజన అధికారి నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్ పేర్కొన్నారు.

మండలంలో ఖాళీ అవుతున్న ప్రతిపక్ష పార్టీలు

నవతెలంగాణ-ఖానాపురం



నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైన ప్రతిపక్ష పార్టీల నాయకులు స్వంత పార్టీలను విడనాడి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్‌లో చేరు తున్నారు. మంగళవారం బుధరావుపేటలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జుభేర్‌ఖాన్, జిలానీ, జాబీర్, జానీ, హైమద్, అబిద్, షకీల్, అల్తాఫ్, జునేద్, రిజ్వాన్, హమాజ్, రహీమ్, ఇద్రిష్, జాన్ షరీఫ్, హమ్మా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, కుంచారపు వెంకట్ రెడ్డి, సర్పంచ్ కాస ప్రవీణ్, ఎంపిటిసి శుభాన్ భీ మౌలానా పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-శాయంపేట

విద్యాసంస్థల బందుకు కేయూ జాక్ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలోని విద్యా సంస్థలను బందు చేయించినట్లు ఏబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ అన్నారు. పిహెచ్డి కేటగిరి - 2 లో జరిగిన అక్రమాలపై విద్యార్థి సంఘాల నాయకులు వీసీ ని ప్రశ్నించడంతో పోలీసులతో విద్యార్థి ఉద్యమ నాయకులను కొట్టి అక్రమ కేసులు పెట్టడంతో కేయూ జాక్ మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చిందని అన్నారు.

దీనిలో భాగంగా మండల కేంద్రంలోని విద్యాసంస్థలను బందు చేయించినట్లు తెలిపారు. సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపి విద్యార్థులు న్యాయం చేయాలని అన్నారు. విద్యాసంస్థల బందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పవన్ కళ్యాణ్ కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సరేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద దళితులకు జీవనోపాధి కల్పించడానికి ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దళిత ఉద్యమకారులకు కట్టబెట్టాలని సిపిఐ నాయకులు మారపల్లి క్రాంతి కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రారంభానికి వచ్చిన వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి కి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రాంత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఎన్నో కేసుల పాలైన అర్హులైన దళిత ఉద్యమకారులకు పార్టీలకతీతంగా దళిత బంధు పథకం అందజేయాలని కోరారు.

హుస్సేన్‌పల్లి సర్పంచ్‌కి సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామపంచాయతీ స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ అవార్డు అందుకోవడంతో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ రజిత శ్రీనివాస్‌లను పాలకవర్గ సభ్యులు శాలువాతో సత్కరించారు. స్వీట్లు తినిపించారు. ఈనెల 10న డిఆర్డిఓ కార్యాలయంలో హుస్సేన్ పల్లి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శి కె. సంధ్యారాణి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాయరాకుల మొగిలి, వార్డ్ సభ్యులు వజ్జిరు శంకర్రావు, గుండెకారి సాంబశివరావు, సుధాకర్ రావు, కోలే రాజు, కోఆప్షన్ సభ్యులు లడే మాధవి, శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ కొడతాల రాజేందర్, జి పి సిబ్బంది పాల్గొన్నారు.

నేటి కాంగ్రెస్ సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు అబ్రపూరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణవరదరాజేశ్వర్ రావు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా వస్తున్న పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఏఐసీసీ అబ్జర్వర్ రవీందర్ ఉత్తమ్‌రావు దళ్వి, బంద్రు శోభరాణి హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశానికి మండలంలోని పీసీసీ కార్యవర్గం, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్, ఫ్రంటల్ అర్గనైజెషన్ అన్ని కమిటీ అధ్యక్షులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని ఈ కార్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆడెపు కుమారస్వామి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి దబ్బెట నర్సయ్య, ఎర్రబోయిన సాంబరాజు యాదవ్, లూనావత్ మంగ్య, కత్తుల శ్రీశైలం, వద్దే స్వామి, రాజేష్, నారాయణపురం, కందికట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చెరువు కొమ్ము తండా కు చెందిన బానోత్ శ్రీనివాస్ సోమవారం రోడ్డు ప్రమాదం లో మతి చెందగా మంగళవారం పర్వతగిరి సొసైటీ ఛైర్మెన్ మనోజ్ కుమార్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బీ తండా సర్పంచ్ మాలోత్ ప్రమీల గోపి నాయక్,గోరు గుట్ట తండా సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్,టి. సోమారం మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపిటిసి మహ్మద్ అలీ, సి కే తండా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఆయా తండాల గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీసీ సెల్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వర్ధన్నపేట

సోమవారం జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండల బీసీ సెల్ అధ్యక్షులుగా మండల కేంద్రంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి యాదగిరి గౌడ్‌ను నియమించినట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నల్ల తీగల రవిని నియమిస్తున్నట్లు తెలపడం జరిగింది. వర్ధన్నపేట బీసీ సెల్ అధ్యక్షులుగా పుల్ల శ్రీనివాస్ గౌడ్ ని నియమించినట్లు తెలపడం జరిగింది.

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అంగనవాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని వందల వేదికలలో చెప్పిన సీఎం కేసీఆర్ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న నేటికి అంగన్‌వాడీ టిచర్స్, ఆయాలను పర్మినెంట్ చేయకుండ వారితో వెట్టి చాకిరి పనులను చేయిస్తూ మోసం చేస్తున్నాడని, అంగన్ వాడీ ఉద్యోగులకు నెలకు రూ.26 వేల వేతనం అందించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టిచర్లకు పది లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు చెల్లించాలని, ఐసిడిఎస్‌కు కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని, అంగన్ వాడీ కేంద్రాలు లేని సెంటర్స్‌లలో పక్కభవనాలు నిర్మించి, వంటగది, ఆట స్థలం ఉండే విధంగా, పిల్లలకు ఆట వస్తువులు ప్రభుత్వం అందించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 11 నుండి ప్రారంభమైన దీక్షలకు హసన్‌పర్తి మండల కేంద్రంలో మంగళవారం రోజున దీక్షలను సందర్శించి సంఘీభావం ప్రకటించారు. అంగన్‌వాడీ ఉద్యోగులు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుంచు కర్ణాకర్, నరేష్, యస్.మొగిళి, ప్రేమ్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కీర్తి పాలి క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరం


నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కీర్తి పాలి క్లినిక్ వారి ఆధ్వర్యంలోఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరం బుధవారం మధ్యాహ్నం ఒకటి నుండి ఏడు గంటల వరకు ఉచితంగా ఊపిరితిత్తుల వైద్య శిబిరం నిర్వహించడం దీనినే ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరడం జరిగింది. స్థలం కీర్తి పాలిక్లినిక్, వీణామెడికేర్ ప్రక్కన, కాకాజి కాలనీ, హన్మకొండ. మా దగ్గర ముఖ్యంగా ఈ క్రింది జబ్బులు ఉన్నవారు సంప్రదించగలరు. ఆస్తమాదగ్గు,యాక్‌న్యూమోనియా, సిఒపిడి ఊపిరితిత్తులలో నీరు/చీము చేరడం,ఆయాసం, గురక, అనిద్రబ్రాంకైటిస్ ఛాతిలో గాలి చేం'డంపిల్లి కూతలు క్షయ వ్యాధి ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లుఛాతినొప్పిడాక్టర్ కన్సల్టేషన్ ఉచితం, అవసరమైన వారికి రూ.1000లకే విలువగల కంప్యూట్ ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్ష ఉచితంల్యాబ్ పరీక్షలలో 50శాతం డిస్కౌంట్ ఇవ్వబడును. రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన కీర్తి పాలి క్లినిక్ వీణా మెడికేర్ ప్రక్కన, కాకాజి కాలనీ, హన్మకొండ నెంబర్ 8328137622లో సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యేల కబ్జాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు

ఏఐసీసీ సభ్యులు బక్క జడ్సన్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌లు తమ బినామీలతో హన్మకొండ నయీమ్ నగర్ నాలాపై అక్రమ కట్టడాలతో, కమర్షియల్ కాంప్లెక్స్‌లతో, పెట్రోల్ పంపుతో నిర్మాణాలు చేశారని ఈ అక్రమ కట్టడాలలో హెూటల్ ను కూడా ఇటీవల ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు కలిసి ప్రారంభోత్సవం చేశారని వరంగల్ నగరం నీటితో జలమయమై ప్రజలు నష్టపోవడానికి కారణం ఈఎమ్మెల్యేలు, రాష్ట్రమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లేనని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ చైర్మన్ బక్క జడ్సన్ ఆరోపించారు. హనుమకొండ లష్కర్ సింగారం శివారు సర్వేనెంబర్ 325 లో నాలా సగానికి పైగా అక్రమ కట్టడాలతో నిండిపోయి ఉన్నదని నయీమ్ నగర్ పెద్దమోరీ నాలాకు ఆనుకొని సుమారు 1-23 ఎకరాలు ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 182, 183లలో ఒక పెట్రోల్ పంప్, కమర్షియల్ కాంప్లెక్స్ లు సుమారు ఐదు ఆరు నూతనంగా వెలిశాయని ఇందులోనే ఒక హెూటల్ కూడా వెలిసిందని ఇవన్నీ కూడా స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి లకు సంబంధించిన బినామీలయేనని బక్క జడ్సన్ ఆరోపించారు. ఇందుకు నిదర్శనమే ఇటీవల ఇక్కడ ఒక హెూటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవం చేయడమేనని బక్క జడ్సన్ అన్నారు. ప్రభుత్వ భూమిలో ఇంటి నంబర్లతో తప్పుడు పత్రాలను సష్టించి పర్మిషన్లతో నిర్మాణాలు చేస్తున్న దానికి మున్సిపల్ శాఖ అధికారులు, కూడా అధికారులు, రాష్ట్ర మునిసిపల్ మంత్రి కేటీ రామారావు బాధ్యత వహించాలని బక్క జడ్సన్ అన్నారు.రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ లకు సంబంధం లేకుంటే వెంటనే సర్వేనెంబర్ 182,183 లో ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేయించి పూర్తిగా హద్దులు నాటి ప్రహరీ నిర్మాణం చేసి ప్రజలకు భే షరతుగా జవాబు చెప్పుకోవాలని ఈ నాలాపై అక్రమ కట్టడాలు వెంటనే కూల్చివేయాలని బక్క జడ్సన్ డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ గ్రేటర్ వరంగల్ నగరం వర్షాలకు మునగలేదని రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన గత తొమ్మిది ఏండ్లకు పైగా వరంగల్ నగర ప్రజలు మామూలు వర్షాలకే సతమతమవుతూ తమ ఆస్తులను నిత్యవసర వస్తువులను తమ ఆరోగ్యాలను నష్టపోతూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 2020లో కురిసిన వర్షాలలో నష్టపోయిన వరద బాధితులకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇస్తానన్న రాష్ట్ర మునిసిపల్ మంత్రి కేటీఆర్,బిఆర్ఎస్ ప్రభుత్వం ఇటీవల కురిసిన వర్షాలలో నష్టపోయిన ప్రజలకు నాటి నుండి నేటి వరకు మొండిచే చూపించారని నష్టపోయిన ప్రజలందరికీ వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బక్క జడ్సన్ డిమాండ్ చేశారు.కాకతీయ యూనివర్సిటీ నుండి కాజీపేట ఫాతిమా నగర్ వైపు వెళ్లే 100 ఫీట్ల రహదారిని మరమ్మత్తుల పేరుతో, నాళాల నిర్మాణం పేరుతో గత సంవత్సరం నర నుండి నిర్లక్ష్యం చేసినందుకే ఇటీవల కురిసిన వర్షాలకు సమ్మయ్య నగర్ నుండి వరద నీటిని మళ్లించడం వల్ల హన్మకొండ రాంనగర్, కిషన్ పుర, లష్కర్ సింగారం తదితర కాలనీలలో ప్రజల ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించి తమ నిత్యవసర వస్తువులతో పాటు టీవీలు, ఫ్రిజ్జులు, వాషింగ్ మిషన్లు, టూవీలర్లు, కార్లు తదితర వస్తువులన్నీ పూర్తిగా నష్టపోయి లక్షలలో ఆస్తులు నష్టపోయినారని వారికి నేటి వరకు ఎలాంటి నష్ట రిహారం కొరకు ఎవ్వరు మాట్లాడలేదని నాటి వర్షంలో కేవలం అన్నం పొట్లాలు మరియు 25 కిలోల బియ్యం ఇచ్చి మేమే సహాయం చేశామని, ఆదుకున్నామని ప్రజలను తప్పుదోవ పట్టించారని దీనంతటికీ కారణం బిఆర్ఎస్ స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు, సంబంధిత అధికారులేనని బక్క జడ్సన్ ఆరోపించారు.

వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, స్థానిక రెవెన్యూ తహసిల్దార్లు, ఆర్డీవోలు, ఏడి సర్వే అధికారులు పూర్తిగా ఈ నాలాపై అక్రమ కట్టడాలకు ప్రభుత్వ భూమిపై వెలసిన కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణాలకు బాధ్యులని వీరందరిపై సంబంధిత శాఖల లో ఫిర్యాదు చేస్తానని వరంగల్ ఏడి సర్వే పై కొందరు అక్రమార్కులను వారు చేస్తున్న అక్రమార్జలపై పూర్తి సాక్షాధారాలతో ఈడి, విజిలెన్స్ సిబిఐ లకు ఫిర్యాదు చేస్తానని బక్క జడ్సన్ తెలియజేశారు.ప్రభుత్వ భూములను నాళాలను కాపాడలేని ఎమ్మెల్యేలు, మంత్రులు, సంబంధిత అధికారులు ఎందుకని బక్క జడ్సన్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వం బాధ్యత వహించాలని బక్క జడ్సన్ అన్నారు.

ఎస్సార్‌యూలో ముగిసిన అప్లికేషన్ ఇన్ ఐఓటీ సదస్సు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ యూనివర్సిటీలో గత రెండు రోజులుగా సీఎస్‌సీ, ఏఐ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అప్లికేషన్ ఇన్ ఐఓటీ సదస్సు మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా సదస్సు ముఖ్య అతిథిగా ఢిల్లీ ఇందిరాగాంధీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ ఉమెన్ రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ ఎస్సార్‌ఎస్‌రెడ్డి మాట్లాడుతూ రియల్ వరల్డ్ అప్లికేషన్, నెట్‌వర్కింగ్‌లు ఐఓటీ టెక్నాలజీలో ఎంతో అవసరమన్నారు. లేటెస్ట్ టూల్స్, టెక్నాలజీలతో ఐఓటీ సాఫ్ట్‌వేర్ డివైజెస్‌ను రూపొందించడం జరుగుతుందన్నారు. రెండవ రోజు కార్యక్రమంలో విద్యార్థులకు ఐఓటీ ఐమీద శిక్షణనివ్వడం జరిగిందన్నారు. ఎస్సార్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దీపక్‌గార్గ్ మాట్లాడుతూ ఐఓటీ పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులకు తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సదస్సు నిర్వహిస్తున్న సీఎస్, ఎఐ విభాగాన్ని అభినందించారు.

ఈ సదస్సులో డీన్ డాక్టర్ సీవీ.గురురావు, హెడ్ డాక్టర్ శశికళ, సదస్సు నిర్వాహకులు డాక్టర్ సురేష్, ఎం.రాజేశ్‌తో పాటు 120 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



విజయ డైరీ పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ లోని మంగళవారం రోజున ములుగు రోడ్డు సమీపంలో విజయ డైరీ వరంగల్ మిల్క్ షెడ్ లో విజయ కాకతీయ పాడి రైతుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది.వరంగల్ జిల్లా పాడి రైతుల అధ్యక్షులు ఇరుకు దేవేందర్ రావు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటించిన 4 రూపాయలు రైతులకు చెల్లించి సహకరించాలని విజయ డైరీ వరంగల్ 1967 సంవత్సరంలో నిర్మించబడింది పురాతన డైరీని నూతన టెక్నాలజీ నిర్మించి నూతన ఉత్పత్తులకు అవకాశం కల్పించి వరంగల్ పాడి రైతులకు వినియోగదారులకు న్యాయం చేయాలని వరంగల్ జిల్లా యూనియన్ ఏర్పాటు చేసి రైతుల అభివద్ధికి సహకరించాలని డిమాండ్లను విజయడైరీ డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ ద్వారా హైదరాబాద్ విజయడైరీకి సమర్పించడం తిరిగి ఇలాంటి స్పందన లేకుంటే అంచలవారిగా రైతుల ఉద్యమం కొనసాగుతున్న అందులో రైతుల ఉత్తర ఉద్యమం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలను మంత్రులను కలిసి మెమోరం ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ రత్నాకర్ రావు ఉపాధ్యక్షులు, రోసాల సమ్మయ్య కోశాధికారి, పరుచూరి నరేంద్ర సహాయ కార్యదర్శి, పి మహేందర్ కోశాధికారి, కే.సాంబయ్య ఈసీనెంబర్, భూక్య తిరుపతి ఈసీ మెంబర్, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ మహిళల ప్రతిభను సీఈఓకు వివరించిన ఇల్లంద మహిళ ఎడ్ల అరుణ ఉపన్యాసాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తాన



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళా సంఘంలో సభ్యురాలుగా చేరిన పేద మహిళలు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లక్ష్యాన్ని చేరుటకు క్షేత్రస్థాయి సిబ్బంది, జిల్లా అధికారుల అందించిన కృషి సంపూర్ణ సహకారంతో వరంగల్ మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివద్ధి చెందడమే కాకుండా నాడు గడప దాటని మహిళా నేడు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సంఘాలను బలోపేతం చేసి, అక్కడి అధికారులకు వివిధ రకాల శిక్షణ ఇవ్వగల శక్తిసామర్థ్యాలు కలిగిన వరంగల్ మహిళలు సాధికారతను చాటుతున్నారని వర్ధన్నపేట మండల సమైక్య ఓఎంఎస్ అధ్యక్షురాలు ఎడ్ల అరుణ అధికారులకు వివరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సెర్ప్ సిబ్బందికి పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తాన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ముందుగా సెర్పు ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తాన్య, జిల్లా కలెక్టర్ ప్రావిణ్యలను మర్యాదపూర్వకంగా కలిసిపూల బోకెను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని మహిళల ఆర్థిక సామాజిక అభివద్ధికి మహిళా సంఘాలు దోహదపడుతున్న తీరును క్షుణ్ణంగా వివరించడంతో అధికారులు మంత్రముగ్ధులయ్యారు. దీంతో సీఈఓ సందీప్ కుమార్ సుల్తాన్య వరంగల్ మహిళల ప్రతిభను అభినందించారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అదనపు కలెక్టర్ తానాజీ సెర్ప్ బ్యాంక్ లింకేజీ ఐబీ డైరెక్టర్ నరసింహా రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సంపత్ రావు, డైరెక్టర్లు రజిత కరుణాకర్, ఏపీడి శ్రీనివాస్ వివిధ విభాగాల డీపీఎంలు ఏపీఎంలు సీసీలు సీనియర్ సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు లు సాధించిన చరిత్రే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్

నవతెలంగాణ-మట్టెవాడ



నైజాం పాలనలో లక్షల ఎకరాలు దొరల చేతుల్లో ఉండి పేదలు ఇబ్బందులు పడుతున్న సందర్భంలో నైజాం పాలకులకు తిరుగుబాపుట ఎగుర వేస్తూ ప్రజలతో కలిసి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను కమ్యూనిస్టులు నిర్వహించిన చరిత్రను బిజెపి హిందూ ముస్లిం గొడవగా చిత్రీకరిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ అన్నారు.సిపిఎం కరీంబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి అధ్యక్షతన మంగళవారం ఉర్సు గుట్ట సిపిఎం కార్యాలయంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభ నిర్వహించరూ .ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ హాజరై మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే జరగలేదనీ దుష్ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి కోసం హిందూ ముస్లింల గొడవగా చిత్రీకరిస్తూ పోరాటాన్ని నీరు గారిచే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. అసలు కమ్యూనిస్టులకు నైజాం సర్కారుకు ఎందుకు పంచాయతీ వచ్చింది చరిత్ర తెలుసుకోవాలని అన్నారు.

నైజాం ప్రభుత్వం భూస్వాములకు, దేశ్ముకులకు, దోపిడీదారులకు అండగా ఉంటూ వేల ఎకరాల భూములను భూస్వాములకు కట్టబెట్టడం జరిగిందనీ ఒక్క నైజాం వద్ద 55 లక్షల ఎకరాల భూమి ఉండేదని, రాఘవరావు దొరకు లక్షన్నర ఎకరాలు, జన్నారపు ప్రతాపరెడ్డికి లక్ష ఎకరాలు, విష్ణూరి రామచంద్రారెడ్డి దొరకు 45 వేల ఎకరాలు, తెలంగాణ ప్రాంతంలో భూములను దోచుకోవడం జరిగిందనీ తెలిపారు. వేల ఎకరాల భూములను దోచుకొని ప్రజల నానా ఇబ్బందులు పెట్టుతూ ప్రజల చేత వెట్టి చాకిరీ చేయించుకున్న పరిస్థితి ఆ రోజులలో ఉందన్నారు. ఆ తరుణంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవానిదే భూమి అనే నినాదంతోని తెలంగాణ ప్రాంతంలో ప్రజలు నైజాం పాలనకు వ్యతిరేకంగా భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలు చేశారన్నారు. ఆ నినాదంతోనే వాటి అమలు కోసం పోరాటం ప్రారంభించింది చిట్యాల ఐలమ్మ తన పొలంలో పండించిన పంట నంత అక్రమంగా తీసుకుపోవడానికి వచ్చిన గుండాలను అడ్డుకున్న తరిమికొట్టిన ఘనత చిట్యాల ఐలమ్మ ది అదే క్రమంలో పోరాటానికి అండగా ఉంటూ ముందుకొచ్చిన మొట్టమొదటి వీరుడు దొడ్డి కొమరయ్యను విష్ణు రామచంద్రారెడ్డి దేశ్ముఖ గుండాలు 1946 జూలై 4న కాపుగాసి చంపినటువంటి పరిస్థితి అప్పుడు జరిగిందని అన్నారు. కమ్యూనిస్టు ఆధ్వర్యంలో ప్రజలు అండగా ఉంటూ దోపిడీకి వ్యతిరేకంగా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా గ్రామాలకు గ్రామాలే బయటికి వచ్చి పోరాటాలు నిర్వహించరని ఆ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకంగా ఉందని బిజెపి వాళ్లు గుర్తించుకోవాలని అన్నారు. ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసి నైజాం సర్కారుని, భూస్వాములను తరిమికొట్టే విధంగా ఆ పోరాటం కొనసాగిందనీ ,అది మరిచిపోయి చరిత్రను వక్రీకరించి మాట్లాడితే తెలంగాణ ప్రజలు క్షమించరనీ పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టుల నాయకత్వాల పేదలు సంఘటితంగా ముందుకు వచ్చి పోరాటం సాగించారనీ అన్నారు. ఆ క్రమం లోపల నేటికీ భూపోరాటాలు తెలంగాణ రాష్ట్రంలో ఈ జిల్లాలో కొనసాగుతున్నాయి పేదల పక్షాన ఉండాలనుకుంటే ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలిచ్చి పక్కా గహాలు కట్టియాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గున్నాల ప్రభాకర్, ఉపేందర్, మీరు సాజియా, దివ్య వాణి, సరిత ,జుబేదా, యాకూబ్ పాషా, విజయ కిరణ్, మురళి, లక్ష్మీ, మహబూబ్ ,తదితరులు పాల్గొన్నారు.

నేతల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని మహిళ సమాఖ్య మండల పరిధిలో పనిచేస్తున్న వివోఏ లకు వేతనాలు పెరుగుదలకు కషిచేసిన ఎమ్మెల్యే పెద్దికి, వేతనాలు పెంచిన సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట రామనరసయ్య, కో-ఆప్షన్ నెంబర్ మస్తాన్, చైతన్య మండల సమైక్య అధ్యక్షురాలు పోలోజు కవిత, కార్యదర్శి బండి జ్యోతి, వీవోఏలు పద్మ రేణుక, లతా, నీరజ, శ్రీదేవి, తదితర టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ధ్వజస్తంభ పునః ప్రతిష్ట

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని ప్రఖ్యాత ప్రసిద్ధిగాంచిన ఊకల్ శ్రీనాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాల యంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు మాచినపల్లి బాపూ రావు, కోశాధికారి కొత్తగట్టు రాజేందర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానఅర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు ధ్వజస్తంభానికి కుంభాభిషేకం నిర్వహించగా జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి కుంభాభిషేకంలో పాల్గొన్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీహర్ష, రాజేష్,కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమీక్షా సమావేశం లో బాగంగా ప్రజలకు సంక్షేమ పథకాలు గహలక్ష్మి పథకం, దళిత బంధు పథకం బిసి బంధు పథకం, గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలపై ఏఎంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, సీనియర్ నాయకులు మట్టపెల్లి గోపాల్‌రావు తదితరులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తాశంశెట్టి రఘు, సర్పంచ్ గటిక సుష్మ మహేష్, ఉప సర్పంచ్ దేవేందర్, ఎంపీటీసీలు మౌనిక, సుభాషిణి, జీడి ప్రసాద్, దబ్బేట యాలాద్రి,గొర్ల సాంబయ్య, జీడి గట్టయ్య, నరేష్, పల్లెపాటి ప్రభాకర్‌రావు, దుర్గాల కోటేశ్వరరావు, ధర్మారావు, వద్దే మల్లయ్య, గటిక రామచంద్రు, తాళ్ల యాకూబ్, పూజారి రాజు, గొర్ల మల్లయ్య, తూర్పాటి కృష్ణ, దబ్బెట చిరంజీవి, యాకూబ్ సుభాష్ చంద్రబోస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండలం లోని బూరుగుమల్లలో సర్పంచ్ ఇందిరా జితేందర్ రెడ్డి , కొంకపాకలో సర్పంచ్ రమేష్‌ల ఆధ్వర్యం లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఎంసి మాజీ డైరెక్టర్ రతన్‌రావు, జంగిలి బాబు, బోయినపెల్లి, యుగేందర్‌రావు, గుమ్మడి భాస్కర్‌లు తదితరులు అభివృద్ధి కార్యమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు, నాయకులు జనార్ధన్ రెడ్డి,చింతల శ్రీనివాస్,ఎల్లా గౌడ్,వెంకట్ రెడ్డి,మధుకర్ రెడ్డి, రాయబారపు వివేక్, గోపగాని రాజు గౌడ్, దండు అశోక్, డాక్టర్ రాజశేఖర్, మాదాసి భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఖానాపురం

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ అధ్యక్షతన మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ రైతులకు ప్రత్యేకంగా ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. మొక్కలపై 90 శాతం సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు నీటిపారుదల కోసము ప్రత్యేకంగా డ్రిప్ లను సబ్సిడీ రూపకంగా రైతులకు అందిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకునే రైతులకు నాలుగు సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులపై ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. మొక్కలు నాటిన మూడేళ్ల వరకు అంతర్గత పంటలను వేసుకోవచ్చని రైతులకు తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు. మొక్కలు నాటిన నాలుగవ సంవత్సరం నుండి సుమారు 40 సంవత్సరాల వరకు రైతులకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి జ్యోతి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సంతోష్,నాగరాణి, సంధ్య, రాజ్ కుమార్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ జీవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి : ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట సమీపంలో సోమవారం రాత్రి అదుపు తప్పి నవతా ట్రాన్స్పోర్టు లారీ ద్విచక్ర వాహనంను ఢీకొన్న ఘటనలో ముగ్గురూ తీవ్ర గాయపాలయ్యారు. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం.... వరంగల్ నుండి నెక్కొండ మీదుగా విజయవాడ తీసుకెళ్తున్న నవత ట్రాన్స్పోర్ట్ వాహనం డ్రైవర్ రాజశేఖర్ , కేసముద్రం మార్కెట్ నుండి ద్విచక్ర వాహనం పై పర్వతగిరి మండలం చేర్వు కొమ్ముతండాకు చెందిన బానోత్ శ్రీను, బానోత్ రాంచంద్రులు ఎదురుదురుగా వస్తున్నారు. ఈ క్రమంలో నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట సమీపంలో రాగానే లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటన ప్రదేశానికి సీఐ హతీరామ్, ఎస్సై జానీపాషా చేరుకొని ముగ్గురుతీవ్రంగా గాయపడగా 108లో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో పర్వతగిరి మండలం చెరువుకొమ్ము తండాకు చెందిన శ్రీనివాస్ (30) ఎంజీఎలో చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మతుడి భార్య బానోతు నీల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

విద్యా సంస్థల బంద్‌కు బీజేపీ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-హసన్‌పర్తి

కేయూ విద్యార్థులపై పోలీసుల దాడులను నిరసిస్తూ మంగళవారం జిల్వా వ్యాప్తంగా విద్యా సంస్థల బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బీజేపీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, బీజేపీ నాయకులు విద్యా సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి విద్యాసంస్థలను బంద్ చేయించి కేయూ విద్యార్థులకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, బీజేపీ నాయకులు మట్టెడ సుమన్, దాసరి రాజు, తాళ్ల రమేష్, తంగెళ్లపల్లి రమేష్‌లు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు అర్ధరాత్రి గుడిసె దగ్ధం



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని బండతండగ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మాలోతు రాజు తండ్రి కిషన్ కు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన సోమవారం అర్ధరాత్రి 12గంటలకు చోటుచేసుకుంది. సర్పంచ్ సంపత్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి కుటుంబం నిద్రలో ఉన్న సమయంకి గుడిసె దగ్ధమవుతున్న పరిస్థితిని రాజు కుటుంబ సభ్యులు భార్య సరిత, కూతురు అరుణ గమనించి బయటకి పరుగుతీసి కేకలు వేయడంతో గ్రామస్తులు వెళ్లి మంటలు ఆర్పినట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ లేదా దీపం వల్ల మంటలు చెలరేగి ఉంటాయని గ్రామస్తులు అంటున్నారు. సంఘటనలో సుమారు 50 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం ఇంట్లోని టీవీ, దుస్తులు అన్నిరకాల వస్తువులు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదానికి గురైన కుటుంబసభ్యులు, గ్రామస్తులు సర్పంచ్ సంపత్ తో కలిసి గ్రామపంచాయతీ సిబ్బంది అయిన మాలోతు రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం : ఐసీడీఎస్



నవతెలంగాణ-శాయంపేట

గర్భిణీలు, తల్లులు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుండడమే కాక ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం జాతీయ పోషణ మాసం పురస్కరించుకొని పౌష్టికాహారం, ఆకుకూరలపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, పిల్లల పెరుగుదల పై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతను, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధి భానుమతి, అంగన్వాడి టీచర్లు రమాదేవి, హైమావతి, చంద్రకళ, రత్నమాల, స్వప్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తొట్ల రాజుయాదవ్



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మడికొండ గ్రామానికి చెందిన మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ నియమితులవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడుగా నియమించిన పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, పదవికి సహకరించిన నాయిని రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, జంగా రాఘవ రెడ్డి, నామిండ్ల శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాజీపేట మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కలుపుకొని త్వరలో జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కషి చేస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు.

నేషనల్ సైన్స్ సెమినార్‌లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

వరంగల్ జిల్లా నేషనల్ సైన్స్ సెమినార్ మామునూరు క్యాంప్ కార్యాలయంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం జరిగిన చిరుధాన్యాలు ఆరోగ్యకరమా! ఆరోగ్య వ్యామోహమా! అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామములోని మోడల్ స్కూల్ విద్యార్థిని మన్నెం స్రవంతి 9వ తరగతి ఉప్పరపల్లి జెడ్పి హెచ్ఎస్ కాసాని కీర్తి ప్రసన్న పదవ తరగతి విద్యార్థిని పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుందర్, జిల్లా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో ముందుండాలని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రతినెల ఆర్యవైశ్యుల అందరి సహకారాలతో మనలోని పేద ఆర్యవైశ్యులకు నిత్యాసరాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మంగళవారం 9 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమానికి వల్లాల సత్యనారాయణ పజూరి కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు వెల గందుల రాజు కార్యవర్గ సభ్యులు కోడుమూరు రమేష్, నోముల హరినాథ్, నాగమల్ల మధుకర్, సిద్ధిరవీందర్, కొడిమాల వీరయ్య, అక్కినపల్లి రవి గుప్తా , బజూరి సురేంద్రనాథ్ గుప్తా, హరికిషన్ సిడిసి కాలేజ్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఇండ్ల పరిశీలన



నవతెలంగాణ-దామెర

మండలంలోని దుర్గంపేట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకంలో మంజూరైన లబ్ధిదారుల గృహాలను నిర్మించుకుంటున్న సందర్భంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పురాణం రాజేశ్వరి ఈశ్వర్, ఎంపీటీసీ గండు రామకృష్ణ, కాంతాల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రెడ్డి సంక్షేమ సంఘం మండల కమిటీ



నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలో ఏఎంఆర్ గార్డెన్‌లో జరిగిన రెడ్డి సంఘం మండల ఎన్నికలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి హాజరై మండల కమిటీ ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడు కేతిపెల్లి శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్య దర్శి కొండి మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు ఆవాల రవీందర్ రెడ్డి, రామసాని ప్రవీణ్ రెడ్డి, కూనాటి సునీల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎన్ రెడ్డి నరసింహారెడ్డి, గంగిడి రవీందర్‌రెడ్డి,కోశాధికారి గంకిడి బుచ్చిరెడ్డి, మండలంలోని రెడ్డిలందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడమైనది. ఈ సందర్భంగా గోపి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డిలలో ఎంతో మంది పేదవారు ఉన్నారని వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవడమే మన సంఘం లక్ష్యం అని అన్నారు. రెడ్ల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని చాలా మార్లు డిమాండ్ చేసినప్పటికీ ఇప్పటివరకు చేయలేదని అన్నారు ,కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోవడమే మన ఏకైక లక్ష్యం అని అన్నారు, గ్రామాల్లోని రెడ్లు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా ఆర్థికవద్ధిని సాధించాలని సూచించారు .రెడ్లు తన తోటి పేదవారిని ఆదుకునే మనస్తత్వాన్ని కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కిషన్ రెడ్డి, రావుల నరసింహారెడ్డి ,ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి ,సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ గట్ల విష్ణువర్ధన్ రెడ్డి ,గురజాల శ్రీరామ్ రెడ్డి, మండలంలోని రెడ్డి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్యనాయక్ తండాలో సీత్లా పండుగ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూర్యనాయక్ తండాలో మంగళవారం లంబాడీలు తమ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సీత్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నట్లు సర్పంచ్ భూక్య రమేష్, బానోతు మోగిలి తెలిపారు. మహిళలు, యువతులు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్ళగా, పురుషులు డప్పు వాయిద్యాలతో నృత్యం చేస్తూ అమ్మవారి వద్దకు చేరుకొని మేకలను, గొర్రెలను బలిఇచ్చి నైవేద్యం సమర్పించి, పాడి పంటలు, పిల్లా పాపలను చల్లగా చూడలంటూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవీందర్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మన్ నాయక్, రామన్, లచ్చు నాయక్, మాలోతు రాజు, లింగు నాయక్, మోహన్, అజ్మీర రఘు, కష్ణ పాల్గొన్నారు.

గుండెపోటుతో ఏఆర్ కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ అరికిళ్ల శ్రీధర్ (30) గుండెపోటుతో మరణించాడు. మైలారం గ్రామానికి చెందిన అరికిళ్ల సరోజన-పోషయ్య దంపతులకు ముగ్గురు కుమారులు.మూడో కుమారుడు శ్రీధర్ 2020లో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేపట్టి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఎస్సై సెలక్షన్ కోసం ఈవెంట్స్ ప్రాక్టీస్ చేస్తుండగా గుండెనొప్పి రావడంతో చికిత్స చేయించుకుంటూ సెలక్షన్ కు దూరంగా ఉన్నాడు. మూడురోజుల క్రితం అనారోగ్యం బారినపడగా హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. ఎంపీ పసునూరి దయాకర్,సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్ సందర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నేటి నుంచి బియాబానీ దర్గా ఉర్సుఉత్సవాలు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట దర్గాలోని అఫ్జల్ బియాబాని దర్గా ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైంది. ఈ దర్గా సమైక్యతకు ప్రతిరూపంగా, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. క్రీస్తుశకం 1795లో దర్గా ప్రాంతానికి చెందిన సయ్యద్ గులామ్ మొహియుద్దీన్ దంపతులకు హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ జన్మించాడు. ఆయన జీవిత కాలంలో ప్రదర్శించిన మహిమలు, బాధితుల పట్ల చూపిన దయాగుణం వల్ల అనేక మంది స్ఫూర్తిదాయక జీవితంగడిపారు. 1856లో హజరత్ భగవంతుడిలో లీనమైనట్టు చరిత్ర చెబుతోంది. హజరత్ షా బియాబానీ భక్తులు అప్పుడే దర్గాను నిర్మించి ఉర్సు ఉత్సవాలను మొదలెట్టారు. నేటికీ క్రమం తప్పకుండా ఉత్సవాలను

మతసామరస్యానికి ప్రతి కథ కాజీపేట దర్గా

ఉత్సవాలకు హాజరుకానున్న లక్షలాదిమంది భక్తులు



నిర్వహిస్తుండడం విశేషం. వంశంలోని ఆ రోతరానికి చెందిన హజరత్ ఫాజిల్ బియాబానీని రాజమండ్రి జాగీర్దార్కు దివాన్గా నియమించారు. కొంతకాలం తర్వాత మహమ్మద్ ప్రవక్తకు భక్తునిగా మారి పంచ్గాంజ్ గ్రంథాన్ని పార్సీ భాషలో రాశారు. ఆయన గ్రామాల్లో ఇస్లామ్ ప్రచారం చేస్తూ కాజీపేటకు చేరారు. వీరిలో ఉన్న మత ఆసక్తిని గుర్తించిన నిజాం ప్రభువు కాజీపేట జాగీర్దార్‌తోపాటు ఖాజీ అధికారాలను అప్పగించారు. అది ఖాజీపేట నగర నామకరణకు తోడ్పడిందని పెద్దలు తెలిపారు. వారి కుటుంబంలో జన్మించి వ్యక్తి హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ.

హజరత్ అఫ్జల్ బియాబానీ చరిత్ర ...

విశిష్ట వారసత్వంలోని బియాబానీ వంశంలో జన్మించిన హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానికి చిన్ననాటి నుండే భక్తి భావాలు అలవడ్డాయి. చిన్న వయసులో మిత్రులతో ఆటలాడుతూ తవ్విన గుంట నీళ్లతో నిండటం అందరిని ఆశ్చర్య జాగీర్దార్కు దివాన్గా నియమించారు. కొంతకాలం తర్వాత మహమ్మద్ ప్రవక్తకు భక్తునిగా మారి పంచ్గాంజ్ గ్రంథాన్ని పార్సీ భాషలో రాశారు. ఆయన గ్రామాల్లో ఇస్లామ్ ప్రచారం చేస్తూ కాజీపేటకు చేరారు. ఉత్సవాల ప్రారంభం నుండి నేటి వరకు కోరిన కోరికలు తీర్చే దర్గాగా ప్రసిద్ధిగాంచి వరంగల్ నగరంలోనే కాకుండా దేశం నలుమూలల నుండి భక్తులు ఉత్సవాలకు హాజరవుతారు. ప్రపంచంలోనే ఆకుపచ్చ దర్గాగా కాజీపేట అఫ్జల్ బీయాబానీ దర్గా ప్రసిద్ధిగాంచింది. ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలు 2023 సంవత్సరానికి గాను 13,14,15 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నారు.

దర్గా ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్నదానం : ఖుస్రూపాషా

వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు దర్గా పీఠాధిపతి ఖుస్రు పాషా తెలిపారు. దర్గా ఉత్సవాల్లో భాగంగా ఇస్లామ్ సాంప్రదాయంలో మహామహిమాన్వితుడైన వారివర్గాలకు మాత్రమే ఆకుపచ్చ రంగు వేస్తారని, దర్గా కాజీపేటలోని సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ పేరిట వెలిసిన దర్గాఅని అందువల్ల కాజీపేట దర్గా ప్రత్యేకతను సంతరించుకున్నదని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజలు ఏటా దర్గాను దర్శించుకొని మొక్కులు చెల్లిస్తారని చెప్పారు. 13న గంధం సందల్, 14న ఉర్సు షరీఫ్, 15న బదావా జరుగుతాయనిఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.

నేడు గంధం

దర్గా పీఠాధిపతి ఖుస్రు పాషా భక్తిశ్రద్ధలతో తన ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థనలు చేసి అత్యంత పవిత్రత కలిగిన గంధాన్ని పకీర్ల నత్యాల మధ్య దర్గాకు తీసుకొచ్చి దర్గాలో ఉన్న సమాధిపై లేపనం చేస్తారు. కొన్ని గంటలపాటు పీఠాధిపతి దర్గాకు వచ్చే వరకు భక్తులు ఆ గంధాన్ని తాకి దర్శనం చేసుకుంటారు.

గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని గొర్రెల పెంపకం సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కే లింగయ్యా అన్నారు. మేకలకు బీవైద్యం అందించాలని పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్ల పంపిణీ వేగవంతం నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఎలుకతుర్తి మండల సదస్సు గొర్ల కాపర్ల కమ్యూనిటీ హాల్లో కడారి సురేందర్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ, గొల్ల కురుమల అభివద్ధి కోసం గొర్ల పంపిణీ స్కీము ప్రవేశపెట్టి రెండో విడత గొర్ల పంపిణీ కోసం గొల్ల కురుమలు అప్పులు తెచ్చి, డీడీలు కట్టి సంవత్సరాలు దాటుతున్న, తెచ్చిన వాటికి అప్పులు పెరుగుతున్నాయి తప్ప , నేటికీ గొర్ల పంపిణీ చేయలేదని తీవ్రస్థాయిలో ప్రభుత్వ పై మండిపడ్డారు. జిల్లాలో 7735 మందికి గొర్ల పంపిణీ జరగాలి కానీ, గ్రామము లో 10 నుండి 15 మందిని మాత్రమే ఎంపిక చేసి పంపిస్తున్నారని, దీంట్లో కూడా ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని గ్రామాలలో ,ఎంపిక చేసిన క్రమసంఖ్య ప్రకారం పంపకుండా తన ఇష్టం వచ్చినవారికి ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, లేకుంటే ఎమ్మెల్యేల ఇండ్లు ముందు ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. దీనివల్ల గొల్ల కురుమల మధ్య అల్లర్లకు కారణమవుతున్నారని, వెంటనే గొర్ల పంపినిలో ఎమ్మెల్యే జోక్యం ఉండకూడదని, . గొర్ల మేకల పెంపకం దారుల గ్రామీణ సొసైటీలకు ఎన్నికలు జరగకుండా అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలఒకేసారి ఎన్నికలు జరపాలని. డిమాండ్ చేశారు. గొర్రెలు మేకల మేత కోసం ప్రభుత్వ భూములు చెరువులు చెరువు శిఖలలో ఉన్న తుమ్మ చెట్లను కేటాయిస్తూ, 1016, 599 జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .



గొర్రెలు మేకలకు సంవత్సరానికి మూడుసార్లు వేయవలసిన నటల మందులు నేటికీ గొర్లకు మేకలకు వేయకపోవడం చాలా దురదష్టకరమని అన్నారు.తగినన్ని వైద్యశాలలు లేవని ఖాళీగా ఉన్న పశు వైద్య పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మండలం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మండల నూతన కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవ సలహాదారులుగా అల్లి సమ్మయ్య, భాష బోయిన సురేష్, గడ్డం రవి, అధ్యక్షులుగా కడారి సురేందర్ , కార్యదర్శిగా వంగ రమేష్, ఉపాధ్యక్షులుగా కూకట్ల. చంద్రయ్య,దుంద్రు రవీందర్, కోర రవి, సహాయ కార్యదర్శులుగా కోరే బిక్షపతి, రోడ్డబోయిన సురేష్, భాష బోయిన కుమార్, వెంకటేష్, ఈ కార్యక్రమంలో కోరే అర్జున్, గడ్డం రాజ్ కుమార్, గడ్డం రవీందర్ ,రాజేష్, రవి, వెంకటస్వామి, రాజు కొమురయ్య, రాజయ్య, చంద్రమౌళి ,అల్లి శ్రీనివాస్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

మంత్రి ఎర్రబెల్లి ఇంటిముందు మున్సిపల్ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్నట్లుగా ఇరవై ఒక్క వేల కనీస వేతనం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండవ పిఆర్సి కమిషన్ సిఫారస్ చేయబోయే మధ్యంతర భతి నీ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా ఇవ్వాలని, ఖమ్మం కరీంనగర్ కార్పొరేషన్లలో ఇస్తున్నట్లుగా జవాన్లు, డ్రైవర్లకు రూ.19500లు ఇవ్వాలని, గత రెండు సంవత్సరాల క్రితం నియమించిన 452 మంది పారిశుధ్య కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 60 ప్రకారం 15,600 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో పరిష్కరించవలసిన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా మంత్రి కమిషనర్‌ని ఆదేశించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి తీసుకు పోవాల్సిన డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకుపోయి మునిసిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి ఉప్పలయ్య, టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోట్ల బిక్షపతి, మున్సిపల్ జేఏసీ నాయకులు ఏ ధర్మరాజు ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల ప్రాణాలను కాపాడటం కోసం పారిశుధ్య కార్మికుల తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కరోనా లాంటి మహమ్మారి వైరస్ ని ఎదుర్కొని, ఈ క్రమంలో అనేక మంది ప్రాణాలు పోగొట్టుకొని, తెలంగాణ ప్రజలను రక్షించడం జరిగింది. ఇంట్లో నుంచి ఎవరు బయటికి రాకుండా, లక్షల రూపాయల జీతాలు ఎత్తుకునే ఉద్యోగులు కూడా ప్రాణాలకు భయపడి ఎవరింట్లో వాళ్ళు ఉంటే, అనేకమంది తల్లిదండ్రులు చనిపోతే వారి పిల్లలు బిడ్డలు, కొడుకులు, బంధువులు, ఎవరు పట్టించుకోకుంటే, కనీసం చనిపోయిన వారి దగ్గరికి కూడా రాకుండా ఉంటే, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, కరోనా జబ్బుతో చనిపోయిన శవాలను తమ భుజాలపై ఎత్తుకొని తీసుకెళ్లి దహనం చేసి, మానవత్వాన్ని చాటుకోవడం జరిగింది. అయినా కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి కి అంతటి సేవలు చేసిన, అందరికన్నా ఎక్కువ కష్టపడి, అందరికన్నా తక్కువ జీతాలు పొందుతున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులను మాత్రం పర్మనెంట్ చేయకుండా, కనీస వేతనాలు రూ.21వేలు ఇవ్వకుండా, కనీస కనికరం లేకుండా వ్యవహరించడం సరైంది కాదని కార్మిక సంఘాల నాయకులువిమర్శించారు.కావున ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల సేవలను గుర్తించిన వెంటనే ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ కోసం, పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని, 21 వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని, లేనట్లయితే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తమ యొక్క పోరాటాన్ని మరింత ఉధతంగా నిర్వహించాల్సి వస్తుందని, చివరికి సమ్మెలోకి వెళ్లడానికి అయినా సిద్ధమని, అందుకు ఈ ప్రభుత్వమే కారణమని గుర్తించి మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, యాస బాబు, ఎం నవనీత, నాగరాజు, టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడుమున్నంగి రఘు, జిల్లా కార్యదర్శి వై, మూర్తి రాజు, దామోదర్, బొక్క ఏలియా, జవాన్లు కార్మికులు పాల్గొన్నారు.

కేయూ జాక్ విద్యార్థుల బంద్ విజయవంతం

నవతెలంగాణ-హన్మకొండ

కేయూ విద్యార్థులపై పోలీసులు అకారణంగా చితకబాదిన సంఘటనపై మంగళవారం వచ్చిన బంద్ విజయవంతం అయిందని బందుకు మద్దతు ఇచ్చిన వివిధ రాజకీయ పార్టీల నేతలకు కతజ్ఞతలని కేయూ జేఏసీ విద్యార్థులు ప్రకటించారు. పీజీ అడ్మిషన్లపై అక్రమాలు చేసినవి వీసీ, రిజిస్ట్రార్ ల సీనియర్ ప్రొఫెసర్ ప్రమోషన్లపై హైకోర్టులో కేసు నడుస్తుందని అన్నారు.వీసీ రమేష్ నిరంకుశ పాలనలో హైకోర్టులో విచ్చల విడిగా కేసులు నమోదు అవుతున్న వీసీ పక్కన కూర్చొన్న సీపీ కోర్టులను ఆశ్రయించండి అనడం బాధాకరం అని అన్నారు. కేయూ వీసీ ప్రో.తాటికొండ రమేష్ 2021 నే నెలలో ఛార్జ్ తీసుకున్నప్పటి నుండి ఇప్పటి వరకు దాదాపు 20 కి పైన బాధితులు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించారని అంటే ఎంతటి నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాడో అర్థం అవుతుంది. ఇటువంటి నిరంకుశ పాలన నుండి ముక్తి సాధించాలంటే ఉద్యమం తీవ్రతరం చేయాల్సిందేనని విద్యార్థి నాయకులు పిలుపునిస్తున్నారు.

పీహెచ్‌డీ అవకతవకలపై రిజిస్ట్రార్‌పై కోర్టు ధిక్కరణ కేసు ....

కేటగిరీ-1 పీ.ఎచ్.డీ లో అవకతవకలకు పాల్పడ్డారని ఇంగ్లీష్ విభాగానికి చెందిన వరలక్ష్మి వేసిన కేసు లో వీసీ ఇంటర్వ్యూలు అయ్యాక నిబంధనలు మార్చి తప్పు చేసారని హైకోర్టు అడ్మిషన్ల ప్రక్రియను ఆపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయినా కూడా ఉత్తర్వులను లెక్క చేయకుండా అడ్మిషన్లు



జరపడంలో అవినీతి వెళ్ళు ఎంతవరకు పాకాయో అర్థం అవుతుందని అన్నారు. హైకోర్టు దిక్కరణకు అప్పటి రిజిస్ట్రార్ ప్రో.వెంకట రామిరెడ్డి పాల్పడ్డారని వారిని శిక్షించాలని వరలక్ష్మి వేసిన కేసుకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ను హైకోర్టుకు హాజరు కావాలని పిలిచిందంటే యూనివర్సిటీ ప్రతిష్టను అధికారులు ఎంత మంట గలిపారో అర్థం అవుతుంది. ఇలా అడ్మిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆ కేసు పూర్తీ డిస్పోజల్ కాకుండానే మళ్ళీ కేటగిరీ -2 పీ.ఎచ్.డీ అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టడం కూడా కోర్టు దిక్కరనే అవుతుందని అన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులర్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ దశరథం డిమాండ్ చేశారు మంగళవారం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ అనేక సంవత్సరం నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ లిడాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి వివిధ విశ్వవిద్యాలయలో పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గత 131 రోజుల నుంచి వివిధ రకాలుగా ఆందోళన పోరాటాలు చేస్తున్న కానీ ప్రభుత్వం దిగిరాకపోవటం మూలంగా గత్యంతరం లేని పరిస్థితులలో ఈ టెంట్ వేసి నిరసనలు తెలియజేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డాదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుడు తూర్పాటి వెంకటేష్‌లి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వము విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులని రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ దీక్ష శిబిరంలో డాక్టర్ సంగీత్ కుమార్, డాక్టర్ భాగ్య, డాక్టర్ డాక్టర్ సుజాతలి కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ చంద్రశేఖర్' డాక్టర్ నాగయ్య, మంజుల, డాక్టర్ కల్పన, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయ్‌కుమార్, సంతోష్, కుమార్, ఫాతిమా, నీలిమ, స్వప్న , చీకటి శ్రీనివాస్, సాయితరుణ్, డాక్టర్ రణధీర్ రెడ్డి, రాజశ్రీ వాణిశ్రీ ,సాహితీ, సురేందర్, వైష్ణవి, వినుత, రాజేష్ రెడ్డి, యశ్వంత్, ఓవైసీ, బ్లెస్సి ప్రియాంక, సునీత, డాక్టర్ గడ్డం కృష్ణ, విద్యాసాగర్, దయాకర్, విజయ్ కుమార్, రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వచ్చినప్పుడే ధైర్యంగా ఎదుర్కోవాలి

షీటీం సబ్ ఇన్‌స్పెక్టర్ కంచి విద్యాసాగర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమస్యలు వచ్చినప్పుడే ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలని షీటీం సబ్ ఇన్‌స్పెక్టర్ కంచి విద్యాసాగర్ విద్యార్థినీలకు ధైర్యం చెప్పారు. ఏకశిల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థుల పై జరుగుతున్న అఘాయిత్యాలపై వరంగల్ షీటీం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చన్నారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి పిర్యాదు చేయాలన్నారు. అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. షీ టీమ్ మొబైల్ నంబర్లు సీపీ వాట్సాప్ నెంబర్ 8712685257, సీఐ వాట్సాప్‌నెంబర్ 8712685142, ఎస్సై వాట్సాప్ నెంబర్ 8712685270కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పంచుకోవాలన్నారు. అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జితేందర్ రెడ్డి, ప్రిన్సిపల్స్ తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, అధ్యాపకులు విజేందర్‌రెడ్డి బి.రమేష్, సంతోష్, అంజలి, ఇందు, మౌనిక, షీ టీమ్ నుండి హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
మహబూబాబాద్
బుధవారం | సెప్టెంబర్ 13, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రామారావు

నవతెలంగాణ-గార్ల

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ధనియాకుల రామారావు నియమితులైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాదు లో రెండు రోజుల పాటు జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల శిక్షణ శిబిరంలో పాత అధ్యక్షుల ను యథావిధిగా కొనసాగిస్తున్నట్లు టిపిసిసి రాష్ట్ర కమిటీ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ కి అండగా నిలిచిన మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అందరినీ ఐక్యం చేసి సమిష్టి కషితో కేంద్రం లో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రామారావు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడు గా నియమించిన టి పి సిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జె.భరత్ చంద్రారెడ్డి, నియోజకవర్గ,మండల నాయకుల కు కతజ్ఞతలు తెలిపారు. రామారావు ఎన్నిక పట్ల పలువురు కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ శాలువా తో ఘనంగా సత్కరించారు.

ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులుగా వీరేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్



కాంగ్రెస్ అనుబంధ ఐ ఎన్ టి యు సి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా రామిశెట్టి వీరేందర్ ను నియమిస్తూ ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్డీ చంద్రశేఖర్ ఆదేశాలు జారీ చేశారు మహబూబాబాద్ మండలం శనిగా రం గ్రామానికి చెందిన వీరేందర్ పారిశ్రామిక కార్మిక వర్గాల సంక్షేమం కోసం హక్కుల కోసం పోరాటాలు చేశారని తెలిపారు మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ కార్మిక పారిశ్రామిక పరిశ్రమల యాజమాన్యాలు గుర్తించాలని తెలిపారు ఈ సందర్భంగా రామ్ శెట్టి వీరేందర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పారిశ్రామిక కార్మిక వర్గాలను తమ హక్కుల సాధన కోసం పోరాటాల వైపు కొనసాగిస్తానని తెలిపారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ

నవతెలంగాణ-కురవి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ ద్వారా 100 శాతం రాయితీపై 35-40 ఎం ఎం సైజు గల చేపలు బొచ్చె, రవ్వ, బంగారు తీగ , పలు రకాల చేప పిల్లలను మండలంలోని గ్రామాల సొసైటీ అధ్యక్షులకు లెక్క ప్రకారం మత్స్యశాఖ జిల్లా అధికారిని నాగమణి ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని మొత్తం 35 చెరువుల గాను 13,41,000 లక్షల చేప పిల్లలను మండలంలోని వివిధ గ్రామాలు కందికొండ, కొత్తూరు జి, అయ్యగారి పల్లి,తిరుమలాపురం, రాజోలు, మోదుగుల గూడెం, నారాయణపురం, చింతపల్లి, గ్రామాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చెరువులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం చీఫ్ ప్రమోటర్ లు కొత్తూరు రమేష్ , రాములు , మహబూబాబాద్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు అశోక్ , కురవి మండల ముదిరాజు సంఘం అధ్యక్షులు కట్ల కరుణాకర్ ,ఆయా గ్రామాల సొసైటీ చైర్మన్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆర్థికసాయం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండల కేంద్రంలోని మతి చెందిన కుమ్మరి కుంట్ల శంకర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు వారికి ఆర్థిక సాయం అందించినట్లు స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి బి.ఆర్.ఎస్ యూత్ నాయకుడు మందు అశోక్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్ ధోనికేనా శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించడం తెలిపారు మంగళవారం మతి చెందిన కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులు ఓదార్చి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల చిరుతనంలోనే తండ్రిని కోల్పోవడం బాధాకరమని అన్నారు మతి చెందిన శంకర్ అందరితో ఆప్యాయతంగా ఉండి ఎంతోమందికి తన వంతు సహాయ సహకారాలు అందించే వ్యక్తి అన్నారు ఆయన మతి ఈ ప్రాంతానికి తీరని తెలిపారు చిన్న పిల్లలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు మతి చెందిన కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలిచేతకు కషి చేయాలని కోరినట్లు తెలిపారు.

ఏపీఎం బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-దంతాలపల్లి

దంతాలపల్లి మండల సెర్ప్ డిఆర్డిఏ ఏపీఎంగా బి దివాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఏపీఎం గా పనిచేసిన చిలుక సంజీవరావు మహబూబాద్ జిల్లా ఉన్న తాధికారిగా బదిలీపై మహబూబాబాద్ సేర్ప్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న దివాకర్ దంతాలపల్లి ఏపియంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వివోఏలు కాలువతో వారిని సన్మానించారు.

కోతుల నివారణకు పటిష్ట ప్రణాళిక

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో కోతులు నివారణకు పటిష్టమైన ప్రణాళికతో ముందు పోతున్నట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు కోతులు బంధించే కార్యక్రమాన్ని మంగళవారం చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కమిషనర్ ప్రసన్న రాణి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో కోతుల సమస్య ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దష్ట్యా ఇటీవల కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించి కోతులను పట్టణం నుండి తరలించేందుకు నిర్ణయం తీసుకొని కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు వీలైనంతవరకు పట్టణంలోని కోతులు అన్నిటిని బంధించి వాటిని అటవీ ప్రాంతానికి తరలిస్తామని అలాగే అన్ని వార్డులలో స్థానిక కౌన్సిలర్ సమాచారం మేరకు వార్డుల్లో ఒక ప్రాంతంలో బోను ఏర్పాటు చేసి పట్టించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పులు.. పనులను అడ్డుకున్న స్థానికులు

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో గత కొన్ని రోజులుగా సాగుతున్న రోడ్డు పనులకు స్థానికులు నేటికీ అడ్డుకుంటున్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని రామ విలాస్ సందు బజారు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఇండ్లను తొలగించడానికి స్థానిక మున్సిపల్ అధికారులు జెసిబినీ తీసుకొని తమ సిబ్బంది, పోలీస్ బందోబస్తుతో రామ విలాస్ గల్లికి తరలివచ్చారు. మార్కింగ్ పెట్టిన ఇంటిని కుల్చి వేస్తాని అధికారులు చెప్పగానే స్థానిక వ్యాపారస్తులు అధికారులపై వాగిద్వాదంకు దిగారు. ఎలాంటి నోటీసులు లేకుండానే మా ఇండ్లను ఎలా కూలుస్తారని గహ వినియోగదారులు అధికారులను ప్రశ్నించారు. గతంలోనే నోటీసులు ఇచ్చినట్టు అధికారులు చెబుతుండగా ఈ బజారులో ఒక ఫంక్షన్ హాల్ కు పర్మిషన్ ఉందా...? అని ఓ యువకుడు అధికారులను ప్రశ్నించారు. జెసిపికి ద్విచక్ర వాహనం పెట్టి రోడ్డు వెడల్పు పనులు జరగకుండా అడ్డుకున్నారు.మా ఇల్లును కూల్చోద్దంటూ అధికారులను వేడుకున్నారు. పలు దపాలుగా వారితో చర్చ జరిపిన వారి వినకపోవడంతో చేసేదేమి లేక మున్సిపల్ అధికారులు, పోలీసు సిబ్బంది వెనుతిరిగి పోయారు. రామా విలాస్ బజారులో ఇంటిని నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరపున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని స్థానికులు కోరుతున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఏ రాజు మాట్లాడుతూ పట్టణ అభివద్ధి జరగాలంటే రోడ్ల వెడల్పు నిర్మాణ పనులు తప్పనిసరిగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పట్టణవాసులు ప్రభుత్వ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ప్రకారమే రామ విలాస్ సందు బజారు రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

మరమ్మత్తు పనుల పరిశీలన

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని 19వ వార్డులో అయ్యప్ప నగర్, బంధం చెరువు కాలనీ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంటలను మరమ్మతు పనులను చైర్మన్ రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు మంగళవారం ఆయన ఆయా కాలనీలను సందర్శించారు రోడ్డుపై మట్టి పోయించి గుంతలు పూడ్చి ప్రొక్లైన్తో చదును చేయించి సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో చిదిరాల శరత్, ఎడ్ల శ్రీనివాస్ గారు, రామ్ కుమార్ గారు, జగన్ ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-గూడూరు

మండలం కేంద్రం లోని బాలికల ఉన్నత యాత్ యంగ్ లీడర్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది ఇంటర్నేషనల్ డే అఫ్ క్లీన్ ఏయిర్ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు స్వరూప మాట్లాడుతు వాతావరణ కాలుష్యం అడవులు నరికివేత వల్ల పర్యావరణ అసమతుల్యత వాటి వల్ల వచ్చే వ్యాధులు గురించి విద్యార్థులకు తెలియజేశారు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు విద్యార్థులచే యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రతిజ్ఞను విద్యార్థులకు చేయించారు ఈ కార్యక్రమంలో ఉమారాణి , రాజ్యలక్ష్మి ,రమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనేతరులకు హక్కు పత్రాలు ఇవ్వాలి

నవతెలంగాణ-కొత్తగూడ

నిరుపేద గిరిజనేతరులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇచ్చి, గిరిజనేతర రైతాంగాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏజెన్సీ సమస్యలు, సంక్షేమ పథకాలు సకల జనులకు అమలు చేయాలని కోరుతూ ర్యాలీ నిర్వహించి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లడుతూ గహ లక్ష్మి , మైనార్టీ, బీసీ బందు పథకాలలో అర్హులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణ రెడ్డి, ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్,వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీను, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగుల రమేష్, కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్,కిసాన్ మస్దూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముసుకు వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ



అధ్యక్షులు వినోద్ కుమార్, మండల పార్టీ నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు,కత్రోజు బిక్షపతి, నోముల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభను విజయవంతం చేయండి



బీసీ డిక్లరేషన్ ప్రకటించనున్న కాంగ్రెస్
అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణలోని బీసీల సంక్షేమ అభివృద్ధి కోసం ఈనెల 17న హైదరాబాదులోని తుక్కుగూడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ విజయభేరి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షుడు గణపురపు అంజయ్య పిలుపునిచ్చారు మంగళవారం మహబూబాబాద్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన తిరగబడండి తరిమికొట్టండి అని నినాదంతో కాంగ్రెస్ శ్రేణులు కింది స్థాయిలో ప్రజలను సమీకరించి విజయవేలి సభకు తరలించాలని కోరారు ముఖ్యమంత్రి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు సేవ నిర్వహణ కోసం ఎల్బీ స్టేడియం పెరేడ్ గ్రౌండ్ ఇవ్వాలని కోరగా ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు తొక్కుగూడలో 200 మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ నిర్వహణ కోసం భూములు ఇచ్చారని అన్నారు ప్రభుత్వం ఎల్ వి స్టేడియాన్ని బిజెపి సభకు కేటాయించడం దురదష్టకరమన్నారు టిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటేనని ఎల్వి సభ నిర్వహణతోనే తేలిపోయిందని అన్నారు సభకు రాష్ట్రవ్యాప్తంగా 35వేల పోలింగ్ బూత్ల నుంచి పది లక్షల మందిని తరలించినట్లు తెలిపారు మహబూబాబాద్ పట్టణం నుంచి 5000 మంది తరలిస్తున్నట్లు తెలిపారు బీసీ విజయభేరి సభకు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ముఖ్య అతిథిగా వస్తున్నట్లు తెలిపారు 1220 మంది విద్యార్థులు బలిదానాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం అనుభవిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన 3 ఎకరాల భూమి దళిత దళిత సీఎం డబుల్ గహాలు రుణమాఫీ ఉండిపో ఉద్యోగం ఏ ఒక్కటి అమలు కాలేదని అన్నారు దేశం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివద్ధి చెందిందని అన్నారు జవహర్లాల్ నెహ్రూ ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ హయాంలో దేశం పారిశ్రామికంగా సాగునీటి రంగాల్లో ఆర్థిక రంగాల్లో అనేక విజయాలు సాధించిందని అన్నారు ప్రపంచం ఆర్థిక సంక్షోభంలో కోరుకుంటూ దేశాన్ని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఆర్థిక విధానాలు దేశాన్ని కాపాడా తుక్కుగూడలో నిర్వహించే బీసీ డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ విలేకరుల సమావేశంలో రామిశెట్టి వీరేందర్ బండి వెంకన్న రెడ్డి అలా శ్రీనివాస్ అంబాల శివ పాల్గొన్నారు.

అంగన్వాడీల నిరవధిక సమ్మెకు సంఘీభావం





నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మె మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు స్ట్రీట్ వెండర్స్, ఆటో యూనియన్ కార్మికులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, నాగన్న, శ్రీను, స్వరూప, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

కురవి:

అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత తో పాటు కనీస వేతనం రూ. 26000 రూపాయలు చెల్లించాలని , అంగన్వాడీలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలనే డిమాండ్ ల తో చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది.ఈ నిరవధిక సమ్మెకు సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన సర్క్యులర్లను వెంటనే జారీ చేయాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని అంగన్వాడీ సెంటర్లకు పక్కా భవనాలు నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ నక్క సైదులు

అంగన్వాడీల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి నిర్దిష్టమైన నిర్ణయం ప్రకటించాలని ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ నక్క సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ లు రెండు రోజులుగా చేపడుతున్న నిరవధిక సమ్మెకు ప్రజానాట్యమండలి సంఘం తరుపున సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నూనే శ్రీనివాస్ ,పర్వీన్ బేగం, వాడపల్లి హరిత, వెంపటి మహేందర్ ,మచ్చ వెంకన్న, మల్లేష్ లు అంగన్వాడీలు జిల్లా అధ్యక్షురాలు గుగులోత్ సరోజ, సంధ్య కుమారి, తగరం మంగమ్మ ,జ్యోతి నాగేంద్ర, సరోజ తదితరులుపాల్గొన్నారు.

గార్ల:

అంగన్వాడీ ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు మండల అధ్యక్షుడు కందునూరి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు లు డిమాండ్ చేశారు. అంగన్వాడీ ల సమస్యలను పరిష్కరించాలని జె ఎ సి పిలుపు లో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్ లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 2వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ లకు కనీస వేతన చట్టం అమలు చేసి, ఉద్యోగ భద్రతను కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద పది లక్షలు, ప్రమాద భీమా క్రింద ఐదు లక్షల రూపాయలు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతను కల్పిస్తామని ప్రభుత్వం 2014లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పిందని, 2023 ఆగస్టులో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తక్షణమే అంగన్వాడీ ల న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని యేడల సమ్మె చేస్తున్న అంగన్వాడీ ల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.సంఘిబావం తెలిపిన వారిలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి,కాంగ్రెస్ నాయకులు జి.వెంకటరెడ్డి, బి.నాగేశ్వరరావు, యం.రాము గౌడ్, జె.శ్రీనివాస్, బి.హతిరాం తదితరులు ఉన్నారు. సమ్మె లో పాల్గొన్న వారిలో యూనియన్ జిల్లా, మండల నాయకులు నీలా దేవి, టి.పద్మ కె.వసంత, సుజాత, బి.కష్ణ కుమారి,విక్టోరియా, ఎమ్మల్యా తదితరులు ఉన్నారు.

కొత్తగూడ:

ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బంగారి సమ్మక్క, వి శ్రీలత లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజు జయప్రదంగా కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ పెంపు చేయాలని, ఇంకా అనేక పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వనిత, స్వరూప, స్వప్న, మౌనిక, లలిత, స్వరూప, సుభద్ర, భారతి, వీరభద్రమ్మ, పద్మ యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

17న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-గూడూరు

ఈనెల 17న జరిగే హైదరాబాద్, తుక్కు గూడలో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే కాంగ్రెస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ అన్నారు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నుండి 5 డిక్లరేషన్ ఎలక్షన్ మేనిఫెస్టో రిలీజ్ చేయడానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, యూపీఏ మాజీ చైర్పర్సన్ సోనియా గాంధీ విచ్చేస్తున్న సందర్భంగా గూడూరు మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో ఈ భారీ బహిరంగ సభకు బయలుదేరి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో గూడూరు మండల పార్టీ అధ్యక్షులు శ్రీ నూనావత్ రమేష్ నాయక్, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, గూడూరు ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్ కన్నెబోయిన వెంకన్న, రాసమళ్ల రాములు, కుండే కుమారస్వామి, సూర గంగయ్య టౌన్ అధ్యక్షుడు రసూల్, సిటీ



యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, అనుబంధ సంఘ మండల అధ్యక్షులు గుగులోత్ బాలునాయక్, తండ యాకాంబ్రం, సయ్యద్ పాషా, గూడూరు వార్డు సభ్యులు వాంకుడోతు కొమ్మాలు, యాకయ్య యాదగిరి, అంకుస్, హుస్సేన్ పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు సూర శ్రీను, తంగెళ్ళపల్లి కష్ణ, బాణోత్ హరి నాయక్, నాగరాజు, శాజహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కులేనివారు ఓటు హక్కును నమోదు చేసుకోండి

నవతెలంగాణ-గూడూరు

18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పకుండ హక్కు కొరకు నమోదు చేసుకోవాలని తాసిల్దార్ ఏం అశోక్ కుమార్ తెలిపారు ఈ అవకాశం ఈనెల 19వరకు అవకాశం కావున అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కొత్త ఓటు హక్కు కొరకు, మరియు మీ ఓటు ఓటర్ లిస్ట్ యందు ఉన్నదా, లేదా అనేది కూడా తెలుకోవడానికి బిఎల్ఓ లను లను సంప్రదించాలని సూచించారు

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామికి సన్మానం

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన కత్తి స్వామి ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షతన ఘనంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు తదుపరి రమేష్ అనుబంధ సంఘాల వివరాలను వెల్లడించారు ఎస్సీ సెల్ కందిక శంకర్, ఎస్టీ సెల్ గుగులోత్ బాలు నాయక్, బీసీ సెల్ యాకయ్య, మైనార్టీ సెల్ ఎస్.కె సయ్యద్ హుస్సేన్, కిసాన్ సెల్ తండ యాకాంబ్రం, ఎం ఎస్ యు ఐ భూక్య కిషన్ నియమించినట్లు తెలిపారు

బాలాజీ తండాలో డీఎంఎఫ్టి నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ప్రభుత్వం ఏజెన్సీ మారుమూల గ్రామాలను అన్ని రకాలుగా అభివద్ధి చేయడానికి శక్తి వంచన లేకుండా కషి చేస్తుందని సర్పంచ్ రత్నావత్ శంకర్ అన్నారు. మండల పరిధిలోని బాలాజీ తండాలో డి యం ఎఫ్ టి నిధులు 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల కు మంగళవారం సర్పంచ్ శంకర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో వెనుక బడిన గిరిజన తండా లలో ప్రజలకు అంతర్గత రోడ్ల ను సియం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా చొరవ తో నిర్మించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ నవ్య,వార్డు సభ్యులు కోమల, హరీష్,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం

నవతెలంగాణ- దంతాలపల్లి

మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కుమ్మరి కుంట్ల క్లస్టర్ కోఆర్డినేటర్ గుర్రాల రమణమ్మ అన్నారు. మండలంలోని కుమ్మరి కుంట్ల, వేములపల్లి, నిదానపురం, రేపోని, రామంజపురం, గ్రామాల్లో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు, పేర్లు తప్పుగా నమోదైన వారి పేర్లను సరి చేసుకుంటా గురించి మహిళలకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తూ, నూతన రుణాలను తీసుకోవాలన్నారు, అనంతరం మహిళలు ఆరోగ్యంగా ఉండడం కోసం బీపీ షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులపై మహిళలు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. చక్కెర అతిగా వాడినట్లయితే షుగర్ వ్యాధి వస్తుందని, ఉప్పు అతి ఎక్కువగా వినియోగిస్తే బీపీ ఎక్కువ కావచ్చునని, తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆమె గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఐకెపి వివో ఏ లు చిల్ల నిరంజన్, రజిత, మహిళలు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకు రుణాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని భూపతిపేట క్లస్టర్ పరిధిలోని సీతానగర్, చిన్నల్లాపూర్, వెంగంపేట, బిస్సకోబాల్ తండా గ్రామా లకు చెందిన రైతులకు రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు మంగళవారం భూపతి పేట రైతు వేదికలో జరిగిన అవగాహన సదస్సుకు గూడూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి బన్సీలాల్ మాట్లాడుతూ 2018 డిసెంబర్ 11 వరకు రుణాలు పొందినటువంటి రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. క్లస్టర్ పరిధిలోని సుమారు 200 మంది రైతులు వ్యవసాయ రుణాలు కావాలని దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వ్యవసాయ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల యొక్క దరఖాస్తులన్నిటిని పరిశీలించి బ్యాంకు నిబంధనలను అనుగుణంగా అర్హులైన రైతులందరికీ కూడా వ్యవసాయ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం బ్యాంకు ద్వారా అందించే వ్యవసాయ, వ్యవసాయతర, గహపకరణాల రుణాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతి పేట సర్పంచ్ కవితఅశోక్, చిన్నెల్లపురం సర్పంచ్ బాలు నాయక్, వెంగంపేట సర్పంచ్ భవానీవిష్ణు, సీతా నాగారం సర్పంచ్ పూజా రమేష్, సీతా నాగారం ఎంపీటీసీ రమా మన్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి రాకేష్, ఐకెపి ఎపిఎం రవీందర్ బ్యాంక్ సిబ్బంది సాగర్, ఏఈఓ , సిఏస్పీలు ఐకెపి వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

పేద దళితులకు దళితబంధు వర్తింపజేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రావిరాల గ్రామంలో ప్రతి పేద దళితులందరికీ దళిత బంధువు వర్తింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ కడారి ఐలయ్య పేద దళితులు బొంకునూరి మల్లయ్య సురుగు మల్లయ్య మేరపాక సతీష్ కడారి రాములు కడారి నాగయ్య ఎల్లయ్య ఐలయ్యలు సమాధి అధికారులను కోరారు మండల కేంద్రంలోని పేద దళితులు మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రావిరాల గ్రామంలో పేద దళితులను మరిచి ఇండ్లు భూమి ఉన్నవారికి దళిత బంధువులు పెట్టారని పేద దళితులను మరిచారని ఆవేదన వ్యక్తం చెందారు టిఆర్ఎస్ గెలుపు కోసం గతంలో మేము కూడా పనిచేశామని అన్నారు మాకు ఎలాంటి భూమి ఇండ్లు కానీ ఆర్థిక లావాదేవీలు కానీ లేవని అన్నారు కేవలం వారికి దగ్గర వ్యక్తులను మాత్రమే ఎంపిక చేశారని ఆవిడ వ్యక్తం చెందారు ఈ విషయంపై మా పేద దళితులకు అన్యాయం జరుగుతుందని మాకు న్యాయం చేయాలని సోమవారం కలెక్టర్కు విన్నవించామని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మా పేద దళితులను గుర్తించి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు గ్రామంలో కొంతమంది మమ్ములను కల్లబొల్లి మాటలు చెప్పి మభ్యపెడుతున్నారని అలా కాకుండా పేదవారిని గుర్తించాలని అన్నారు.

మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలు

నవతెలంగాణ-దంతాలపల్లి

మండల స్థాయి ఎస్ .జి .ఎఫ్ క్రీడా ఎంపికలు 14న . స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణం నందు ఎస్ .జి. ఎఫ్ బాల ,బాలికల కబడ్డీ, కోకో, వాలీబాల్ నందు 14, యు-17 సంవత్సరం లోపు ఎంపికలు నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ బి. శ్రీనివాస్ ,మరియు ఆర్గనైజేషన్ సెక్రటరీ వి. ప్రవీణ్ రెడ్డి తెలిపారు. వీరు తెలిపిన వివరాల ప్రకారం దంతాలపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ, గురుకుల, ప్రైవేటు పాఠశాల విద్యార్థులందరూ యు-14 విభాగం నందు 2007 సంవత్సరం తర్వాత జన్మించిన వారు, అలాగే యు -17 విభాగంలో బాలురు 55 కేజీల లోపు ,బాలికల విభాగంలో 55 కిలోల లోపు బరువును కలిగి ఉండాలి . యు- 14 విభాగంలో బాలురు 51కిలోల లోపు, బాలికలు 48 కిలోల లోపు బరువును కలిగి ఉండి ఒరిజినల్ జనన ధ్రువీకరణ పత్రమును తీసుకొని ఉదయం తొమ్మిదిన్నర గంటలలోపు జడ్.పి.హెచ్.ఎస్ దంతాలపల్లి క్రీడా ప్రాంగణం కు హాజరై క్రీడా ఎంపికలను విజయవంతం చేయగలరు . ఈ కార్యక్రమంలో పిటి కె. ప్రభాకర్, మాధవి పాల్గొన్నారు.

రెండవ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

నవతెలంగాణ-గూడూరు

గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిర్వాహక సమ్మె మంగళవారం నాటికి రెండో రోజుకు చేరింది పలు సమస్యలను ఇచ్చిన హామీలను వెంటనే కోరుతూ సిఐటి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె కొనసాగుతుందిఈ సమ్మెలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు తిరుపతమ్మ ,ప్రాజెక్టు కార్యదర్శి రఫియా బేగం ,కోశాధికారి స్వరూప మంజుల, లలిత, పారిజాతం ,అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు

ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-బయ్యారం



రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతు కుటుంబాలలో చిరునవ్వు చూసే విధంగా రైతులకి 2 లక్షల రూపాయలు రుణమాఫీ అందిస్తామని, కౌలు రైతులకి ఎకరాకు 15 వేలు పెట్టుబడి సాయం అందించడంతో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పేరుతో యేళ్ల తరబడి సాగుచేసుకుంటున్న భూములను లాక్కోవడమే కాక వారి జీవితాలతో చెలగాటం ఆడుకుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ధరణి ఎత్తి వేసి పోడు, లావని, హక్కు పత్రాలను అందిస్తామని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత కరెంటు, ఏక కాలంలో రైతు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో పొందు పరచిన హామీలన్ని అమలు చేస్తామని అన్నారు. ఈ నెల 17 వ తేదిన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో విజయభేరి భారీ బహిరంగ సభ సుమారు 10 లక్షల మందితో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సిడబ్ల్యూసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు 39 మంది హాజరు కానున్నారని, ఈ బహిరంగ సభలో సోనియాగాంధీ 5 డిక్లరేషన్ ను ప్రకటించనున్నారని ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభ ద్వారా తెలంగాణలో ఎన్నికల శంకారావం మోగించబోతున్నారు కావున బయ్యారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయగలరని కోరారు.

సోనియా గాంధీ విజయభేరి సభకు వేలాది మందిని తరలించాలి

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 17వ తేదీన హైదరాబాద్ లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే సోనియా గాంధీ విజయ భేరి సభకు వేలాదిమంది ని తరలించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు పిలుపునిచ్చారు. స్థానిక వర్తక సంఘం లో భవనంలో మంగళవారం జరిగిన సోనియా గాంధీ విజయభేరి సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ని రానున్న ఎన్నికలలో ప్రజలు ఆదరించి గెలిపించాలనే నినాదంతో ప్రతి ఇంటికి కార్యకర్తలు వెళ్ళి అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ అమలు చేసే హామిల గ్యారంటీ కార్డులు ను అందించాలని సూచించారు.సోనియా గాంధీ విజయభేరి సభకు నియోజకవర్గం నుండి 10 వేల మందిని, గార్ల మండలం నుండి 1500 మందిని తరలించేందుకు పార్టీ నాయకులు, శ్రేణులు గ్రామాలలో ప్రచారం చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు సభకు సంబంధించిన ప్రణాళిక గురించి 15వ తేదీన మరలా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 18వ తేదీన ఏఐసిసి కమిటి నుండి అబ్జర్వర్ రానున్నాడని మండల కేంద్రాలలో గ్యారెంటి కార్డులతో ప్రచారం చేసే కార్యక్రమం ఉంటుందని తెలంగాణ ఇచ్చిన పార్టీ గా కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని ప్రజలను కోరనున్నట్లు చెప్పారు.రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ గ్రూప్ రాజకీయాలను పక్కకు పెట్టి ఎవరికి టిక్కెట్ ఇచ్చిన గెలుపే లక్ష్యంగా పని చేసి కేంద్రం లో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తెచ్చే విధంగా అహర్నిశలు శ్రమించాలని కోరారు.ఈ సమావేశం లో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, జిల్లా,మండల నాయకులు గుండా వెంకటరెడ్డి,మాజీ ఎ యం సి చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, యం.రాముగౌడ్,చిలకబాబు,జె.శ్రీనివాస్,గుగులోత్.శ్రీను, బానోత్ హతిరాం,బి.రవి,కోటేష్, శ్రీనివాస్, వశ్యా తదితరులు ఉన్నారు.

దళిత బంధు కాదు బిఆర్ఎస్ బంధు..

కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి యాకూబ్



నవతెలంగాణ-నరసింహుల పేట

దళితుల అభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'దళిత బంధు' పథకం అమలు స్థానిక ప్రజాప్రతినిధులకు తలనొప్పి తెచ్చే విధంగా మారింది. మండలంలోని గ్రామంలోని దళితులు అంతా అర్హులైన దళితులకు 'దళిత బంధు' పథకాన్ని ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 'దళిత బంధు' పథకం కింద ఐదు నుండి 10 యూనిట్లు గ్రామానికి మంజూరైనట్లు ఊహాగానాలు వెలువడడంతో గ్రామంలోని దళితులు కార్యాలయం చుట్టూ తిరిగి లీడర్ల దగ్గరికి వెళ్ళి మా దళిత బంధం ఏమైంది అని అడుగుతే కొంతమంది బిఆర్ఎస్ లీడర్లు ఇప్పుడు వస్తది రేపు వస్తదా అని మభ్యపెడుతున్నారు మండలంలో అంత దొరల పాలన ఈ దొరల పాలన ఉన్నంతవరకు దళితులకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు 'దళిత బంధు' యూనిట్ల మంజూరు పై తమకు అధికారిక ఆదేశాలు ఏవీ రాలేదని, ఒకవేళ వస్తే గ్రామ సభ ద్వారా నిజమైన అర్హులను ఎంపిక చేస్తామని కొంతమంది సర్పంచులు తెలిపారు. దీంతో గ్రామస్తులు 'దళిత బంధు' లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరిగినా ఊరుకునేది లేదని, రాజకీయాలకతీతంగా నిజమైన అర్హులనే న్యాయబద్ధంగా ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు వారిని, నిజమైన అర్హులను గుర్తించి లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఓడిపోవడం ఖాయమని ఆయన దిమ వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతిని స్పందించి దళిత బంధు పేద కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అమ్మాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ అన్నారు. గోశాల ఆధ్వర్యంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశానుసారంగా మంగళవారం పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వలన వాతావరణ కాలుష్యం దెబ్బతింటుందని, వాడి పడేసిన తర్వాత భూమి లో కరిగిపోకుండా ఉండి భూసారాన్ని దెబ్బతీస్తుందని, ప్లాస్టిక్ వాడకానికి బదులు. గోనె సంచులు వాడాలని ఈరోజుల్లో కూరగాయలకు టిఫిన్లకు ఎలాంటి చిన్న అవసరతలు కూడా ప్లాస్టిక్ అధికంగా వాడే భూమిని వాతావరణ కాలుష్యాన్ని చాలా వరకు నష్టం చేస్తున్నామని, ఈ ప్లాస్టిక్ మహమ్మారిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ ఇంట్లో నుండి ఏ సరుకులు తీసుకోవడానికి బయటకు వెళ్లిన గోనెసంచులను తీసుకొని వెళ్లి భవిష్యత్ తరాలకు సస్య శ్యామలమైన నేలను వాతావరణాన్ని అందించిన వారం కావాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ఉపాధ్యా యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లను వాడొద్దు

నవతెలంగాణ-కొడకండ్ల

ప్లాస్టిక్ కవర్లను వాడొద్దని గోశాల ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ వాడకంపై ర్యాలీ నిర్వహించడం జరిగిందని ప్లాస్టిక్ వాడటం వల్ల అనేక రోగాల బారిన పడాడమే కాకుండా భూమిలో ప్లాస్టిక్ కలుషితమై భూసారం తగ్గిపోతుందని ప్లాస్టిక్ కవర్లను వాడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గోశాల అధ్యక్షుడు రాములు నాయక్ ఉపాధ్యాయులు రజియా కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పోతన గోశాల అధ్యక్షులు లావుడియా దేవేందర్ నాయక్ సూచించారు. తెలంగాణ గోశాల అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కొండాపురం పెద్ద తండా కె ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ప్లాస్టిక్ నివారణపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తో కలిసి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన వాతావరణం కలుషితం అవుతుందని అన్నారు. ప్లాస్టిక్ వాడి పడేసిన తర్వాత భూమి లో కరిగిపోకుండా ఉండి భూసారాన్ని దెబ్బతీస్తుందని, ప్లాస్టిక్ వాడకానికి బదులు. గోనె సంచులు వాడాలని సూచించారు. ప్లాస్టిక్ను నిషేధించాలని కోరుతూ మహేష్ అగర్వాల్ గత కొద్ది సంవత్సరాలుగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ నిరోధానికి నడుం బిగిద్దాం

నవతెలంగాణ-ఇనుగుర్తి



ప్లాస్టిక్ నిరోధానికి అందరూ సన్నద్ధం కావాలి అని ఇనుగుర్తి మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో మహలక్ష్మి గోశాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ఆదేశానుసారం ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకారంతో ప్లాస్టిక్ నివారించడానికి అవగాహన కొరకు ర్యాలీ చేపట్టారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు అందరూ తమ తమ ఇండ్లలో చుట్టు పరిసర ప్రాంతాలలో తల్లిదండ్రులకు సలహాలు సూచనలు ఇచ్చి ప్లాస్టిక్ వలన వచ్చే కాలుష్యాల గురించి వివరించాలి అని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు . కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేందర్ మాట్లాడుతూ ఈరోజుల్లో ప్లాస్టిక్ వంటి వస్తువులు వాడటం వలన వాతావరణ కాలుష్యం దెబ్బతిని అది వాడి పడేసిన తర్వాత భూమిలో కరిగిపోకుండా ఉండి భూసారాన్ని దెబ్బతీస్తుందని. ప్లాస్టిక్ వాడటానికి బదులు గోనె సంచులు వాడాలని ఈ రోజుల్లో ప్రతి ఒక్క వారు కూరగాయలకు, టిఫిన్లకు ఎలాంటి చిన్న అవసరాలకు కూడా ప్లాస్టిక్ అధికంగా వాడటం వలన భూమిని వాతావరణ కాలుష్యాన్ని చాలా నష్టం చేస్తున్నాయి.ఈ ప్లాస్టిక్ మహమ్మారిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ ఇంట్లో నుంచి సరుకులు తీసుకోవడానికి అయినా బయటకు వెళ్లిన గోనె సంచులను తీసుకొని వెళ్లి భవిష్యత్ తరాలకు సస్యశ్యామలమైన నేలను వాహనాన్ని అందించిన వారు కావాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ మహేష్ అగర్వాల్ ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఎన్నో చేశారు .ఇప్పుడు మన పాఠశాలలో చేస్తున్నారు కావున ప్రతి ఒక్క విద్యార్థి తమ తమ ఇంటికాడ ఉన్నటువంటి ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా గోనెసంచులను వాడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాకన్న, గోపి, పాషా , కుమారస్వామి విద్యా బందం తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సహకారం

నవతెలంగాణ-బయ్యారం

స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ మరియు తెలుగు సమితి అఫ్ నెబ్రాస్కా అధ్యక్షులు కంటేమ నవీన్ సహకారంతో మంగళవారం మండలంలోని గోరిమేళ్ళ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత టై బెల్ట్ మరియు ప్లేట్స్ పెన్నులు పెన్సిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు రామ సహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..మారు మూల ప్రాంతములో ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు సహాయం చేయడం ఈ సంస్థ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీటీసీ వజ్జ భద్రయ్య మాట్లాడుతూ.. మారు మూల ప్రాంతమైన వారి గ్రామంలోని పేద విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీగల రమేష్, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మి నారాయణ, సంస్థ గౌరవ సభ్యులు సంద శ్రీను, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థి చదువు కోసం ఆర్థిక సాయం అందించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తండ్రిని కోల్పోయిన సపావత్ రేణుక విద్యార్థిని, మండలంలోని సప్పిడిగుట్ట తండ నివాసి, ఆమె చదువు కొనసాగించేందుకు, దాతలు, సంఘాలు, ఎంప్లాయిస్ అందరూ ఆర్థిక సహకారం అందించాల్సిందిగా ఎన్ ఎఫ్ హెచ్ సి ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు మోహన్ విజ్ఞప్తి చేసారు. కేసముద్రం మండలంలో తాళ్ళపూస తండ నివాసి అయిన మోహన్, బెంగళూరు లో జాబ్ చేస్తూ, వెనకబడిన వర్గాల శ్రేయస్సు కోసం, విద్యార్థుల మేలు కోసం ఫౌండేషన్ తరుపున సహకారం అందిస్తుంటారు. అలాగే తండ్రిని కోల్పోయిన పేద విద్యార్థిని రేణుక చదువు ను ఆపకుండా, ముందుకు సాగేలా ఫౌండేషన్ తరుపున డొనేషన్స్ చేస్తూ, ప్రజలు, దాతలు అందరూ ఈ పేద విద్యార్థికి సహకారం అందిస్తే, సమాజానికి ఒక మంచి వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎదిగి, సేవలు అందిస్తారని ఆశిస్తున్నారు.సపావత్ రేణుక, జిల్లెల్లలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయంలో బి.ఎస్.సి అగ్రికల్చర్ చదువుతున్న కష్టపడి పనిచేసే విద్యార్థిని. ఆమెకు నేర్చుకోవాలనే తపన, విజయవంతమైన వ్యవసాయ శాస్త్రవేత్త కావాలనే కల ఉంది. అయితే రూ.7 లక్షలకు పైగా అప్పులు మిగిల్చి తండ్రి అనారోగ్యంతో మరణించడంతో ఆమె జీవితం విషాద మలుపు తిరిగింది. ఆమె తల్లి కుటుంబానికి ఏకైక ఆధారం మరియు జీవనోపాధి కోసం కష్టపడుతోంది.సపావత్ రేణుక తన విద్యను కొనసాగించడానికి , ఆమె లక్ష్యాలను సాధించడానికి మీ సహాయం కోరుతున్నారు. ఆమెకు మరో మూడేళ్ల కాలేజీ పూర్తి చేయాల్సి ఉంది, దీనికి ట్యూషన్ , మెస్ ఫీజుల కోసం సుమారు రూ .4 లక్షలు ఖర్చవుతుంది. ఈ క్లిష్ట సమయంలో తనకు అండగా నిలిచి తన చదువును పూర్తి చేయడానికి దోహదపడే ఉదార దాతల కోసం ఆమె వెతుకుతోంది. దాతలు విద్యార్థిని రేణుక ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ ౦91 80193 05451 కి డొనేషన్ అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయాల్సిందిగా కోరుతున్నారు.

అయ్యగారి పెళ్లిలో ఘనంగా ద్వితీయ సంవత్సర బొడ్రాయి వేడుకలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని అయ్యగారి పెళ్లి గ్రామంలో రెండవ సంవత్సర బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. గ్రామ సర్పంచ్ మామిడి శోభన్ అమ్మవారికి పట్టు వస్త్రాలతో ధూప, దీప, నైవేద్యాలతో కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. వారు మాట్లాడుతూ గత సంవత్సరంలో అమ్మవారిని ప్రతిష్ఠించిగా కోరిన కోర్కెలు తీర్చారు అయ్యగారి పెళ్లి గ్రామాన్ని చల్లగా చూసుకున్నారు అభివృద్ధి దిశగా చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా గ్రామ ప్రజలు చిన్న, పెద్దలతో అందరూ సుఖ సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరానని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మలిశెట్టి రవి, సోమన్న, కుటుంబ సభ్యులు, అర్చకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదవశాత్తు అర్ధరాత్రి గుడిసె దగ్ధం



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని బండతండగ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మాలోతు రాజు తండ్రి కిషన్ కు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన సోమవారం అర్ధరాత్రి 12గంటలకు చోటుచేసుకుంది. సర్పంచ్ సంపత్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి కుటుంబం నిద్రలో ఉన్న సమయంకి గుడిసె దగ్ధమవుతున్న పరిస్థితిని రాజు కుటుంబ సభ్యులు భార్య సరిత, కూతురు అరుణ గమనించి బయటకి పరుగుతీసి కేకలు వేయడంతో గ్రామస్తులు వెళ్లి మంటలు ఆర్పినట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ లేదా దీపం వల్ల మంటలు చెలరేగి ఉంటాయని గ్రామస్తులు అంటున్నారు. సంఘటనలో సుమారు 50 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం ఇంట్లోని టీవీ, దుస్తులు అన్నిరకాల వస్తువులు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదానికి గురైన కుటుంబసభ్యులు, గ్రామస్తులు సర్పంచ్ సంపత్ తో కలిసి గ్రామపంచాయతీ సిబ్బంది అయిన మాలోతు రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం : ఐసీడీఎస్



నవతెలంగాణ-శాయంపేట

గర్భిణీలు, తల్లులు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుండడమే కాక ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం జాతీయ పోషణ మాసం పురస్కరించుకొని పౌష్టికాహారం, ఆకుకూరలపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, పిల్లల పెరుగుదల పై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతను, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధి భానుమతి, అంగన్వాడి టీచర్లు రమాదేవి, హైమావతి, చంద్రకళ, రత్నమాల, స్వప్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తొట్ల రాజుయాదవ్



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మడికొండ గ్రామానికి చెందిన మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ నియమితులవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడుగా నియమించిన పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, పదవికి సహకరించిన నాయిని రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, జంగా రాఘవ రెడ్డి, నామిండ్ల శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాజీపేట మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కలుపుకొని త్వరలో జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కషి చేస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు.

నేషనల్ సైన్స్ సెమినార్‌లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

వరంగల్ జిల్లా నేషనల్ సైన్స్ సెమినార్ మామునూరు క్యాంప్ కార్యాలయంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం జరిగిన చిరుధాన్యాలు ఆరోగ్య కరమా! ఆరోగ్య వ్యామోహమా! అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామములోని మోడల్ స్కూల్ విద్యార్థిని మన్నెం స్రవంతి 9వ తరగతి ఉప్పరపల్లి జెడ్పి హెచ్ఎస్ కాసాని కీర్తి ప్రసన్న పదవ తరగతి విద్యార్థిని పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుందర్, జిల్లా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో ముందుండాలని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రతినెల ఆర్యవైశ్యుల అందరి సహకారాలతో మనలోని పేద ఆర్యవైశ్యులకు నిత్యాసరాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మంగళవారం 9 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమానికి వల్లాల సత్యనారాయణ పజూరి కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు వెల గందుల రాజు కార్యవర్గ సభ్యులు కోడుమూరు రమేష్, నోముల హరినాథ్, నాగమల్ల మధుకర్, సిద్దిరవీందర్, కొడిమాల వీరయ్య అక్కినపల్లి రవి గుప్తా , బజూరి సురేంద్రనాథ్ గుప్తా, హరికిషన్ సిడిసి కాలేజ్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఇండ్ల పరిశీలన



నవతెలంగాణ-దామెర

మండలంలోని దుర్గంపేట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకంలో మంజూరైన లబ్దిదారుల గృహాలను నిర్మిం చుకుంటున్న సందర్భంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పురాణం రాజేశ్వరి ఈశ్వర్, ఎంపీటీసీ గండు రామకృష్ణ, కాంతాల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం మండల కమిటీ



నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలో ఏఎంఆర్ గార్డెన్‌లో జరిగిన రెడ్డి సంఘం మండల ఎన్నికలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి హాజరై మండల కమిటీ ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడు కేతిపెల్లి శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్య దర్శి కొండి మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు ఆవాల రవీందర్ రెడ్డి, రామసాని ప్రవీణ్ రెడ్డి, కూనాటి సునీల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎన్ రెడ్డి నరసింహారెడ్డి, గంగిడి రవీందర్‌రెడ్డి,కోశాధికారి గంకిడి బుచ్చిరెడ్డి, మండలంలోని రెడ్డిలందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడమైనది. ఈ సందర్భంగా గోపి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డిలలో ఎంతో మంది పేదవారు ఉన్నారని వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవడమే మన సంఘం లక్ష్యం అని అన్నారు. రెడ్ల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని చాలా మార్లు డిమాండ్ చేసినప్పటికీ ఇప్పటివరకు చేయలేదని అన్నారు ,కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోవడమే మన ఏకైక లక్ష్యం అని అన్నారు, గ్రామాల్లోని రెడ్ల పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా ఆర్థికవద్ధిని సాధించాలని సూచించారు .రెడ్లు తన తోటి పేదవారిని ఆదుకునే మనస్తత్వాన్ని కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కిషన్ రెడ్డి, రావుల నరసింహారెడ్డి ,ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి ,సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ గట్ల విష్ణువర్ధన్ రెడ్డి ,గురజాల శ్రీరామ్ రెడ్డి, మండలంలోని రెడ్డి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్యనాయక్ తండాలో సీత్లా పండుగ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూర్యనాయక్ తండాలో మంగళవారం లంబాడీలు తమ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సీత్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నట్లు సర్పంచ్ భూక్య రమేష్, బానోతు మొగిలి తెలిపారు. మహిళలు, యువతులు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్ళగా, పురుషులు డప్పు వాయిద్యాలతో నృత్యం చేస్తూ అమ్మవారి వద్దకు చేరుకొని మేకలను, గొర్రెలను బలిఇచ్చి నైవేద్యం సమర్పించి, పాడి పంటలు, పిల్లా పాపలను చల్లగా చూడలంటూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవీందర్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మన్ నాయక్, రామన్, లచ్చు నాయక్, మాలోతు రాజు, లింగు నాయక్, మోహన్, అజ్మీర రఘు, కష్ణ పాల్గొన్నారు.

గుండెపోటుతో ఏఆర్ కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ అరికిళ్ల శ్రీధర్ (30) గుండెపోటుతో మరణించాడు. మైలారం గ్రామానికి చెందిన అరికిళ్ల సరోజన-పోషయ్య దంపతులకు ముగ్గురు కుమారులు.మూడో కుమారుడు శ్రీధర్ 2020లో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేపట్టి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఎస్సై సెలక్షన్ కోసం ఈవెంట్స్ ప్రాక్టీస్ చేస్తుండగా గుండెనొప్పి రావడంతో చికిత్స చేయించుకుంటూ సెలక్షన్ కు దూరంగా ఉన్నాడు. మూడురోజుల క్రితం అనారోగ్యం బారినపడగా హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. ఎంపీ పసునూరి దయాకర్,సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్ సందర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నేటి నుంచి బియాబానీ దర్గా ఉర్సుఉత్సవాలు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట దర్గాలోని అఫ్జల్ బియాబాని దర్గా ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైంది. ఈ దర్గా సమైక్యతకు ప్రతిరూపంగా, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. క్రీస్తుశకం 1795లో దర్గా ప్రాంతానికి చెందిన సయ్యద్ గులామ్ మొహియుద్దీన్ దంపతులకు హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ జన్మించాడు. ఆయన జీవిత కాలంలో ప్రదర్శించిన మహిమలు, బాధితుల పట్ల చూపిన దయాగుణం వల్ల అనేక మంది స్ఫూర్తిదాయక జీవితంగడిపారు. 1856లో హజరత్ భగవంతుడిలో లీనమైనట్టు చరిత్ర చెబుతోంది. హజరత్ షా బియాబానీ భక్తులు అప్పుడే దర్గాను నిర్మించి ఉర్సు ఉత్సవాలను మొదలెట్టారు. నేటికీ క్రమం తప్పకుండా ఉత్సవాలను

మతసామరస్యానికి ప్రతి కథ కాజీపేట దర్గా
ఉత్సవాలకు హాజరుకానున్న లక్షలాదిమంది భక్తులు



నిర్వహిస్తుండడం విశేషం. వంశంలోని ఆ రోతరానికి చెందిన హజరత్ ఫాజిల్ బియాబానీని రాజమండ్రి జాగీర్దార్కు దివాన్గా నియమించారు. కొంతకాలం తర్వాత మహమ్మద్ ప్రవక్తకు భక్తునిగా మారి పంచ్గాంజ్ గ్రంథాన్ని పార్సీ భాషలో రాశారు. ఆయన గ్రామాల్లో ఇస్లామ్ ప్రచారం చేస్తూ కాజీపేటకు చేరారు. వీరిలో ఉన్న మత ఆసక్తిని గుర్తించిన నిజాం ప్రభువు కాజీపేట జాగీర్దార్‌తోపాటు ఖాజీ అధికారాలను అప్పగించారు. అది ఖాజీపేట నగర నామకరణకు తోడ్పడిందని పెద్దలు తెలిపారు. వారి కుటుంబంలో జన్మించి వ్యక్తి హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ.

హజరత్ అఫ్జల్ బియాబానీ చరిత్ర ...

విశిష్ట వారసత్వంలోని బియాబానీ వంశంలో జన్మించిన హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానికి చిన్ననాటి నుండే భక్తి భావాలు అలవడ్డాయి. చిన్న వయసులో మిత్రులతో ఆటలాడుతూ తవ్విన గుంట నీళ్లతో నిండటం అందరిని ఆశ్చర్య జాగీర్దార్కు దివాన్గా నియమించారు. కొంతకాలం తర్వాత మహమ్మద్ ప్రవక్తకు భక్తునిగా మారి పంచ్గాంజ్ గ్రంథాన్ని పార్సీ భాషలో రాశారు. ఆయన గ్రామాల్లో ఇస్లామ్ ప్రచారం చేస్తూ కాజీపేటకు చేరారు. ఉత్సవాల ప్రారంభం నుండి నేటి వరకు కోరిన కోరికలు తీర్చే దర్గాగా ప్రసిద్ధిగాంచి వరంగల్ నగరంలోనే కాకుండా దేశం నలుమూలల నుండి భక్తులు ఉత్సవాలకు హాజరవుతారు. ప్రపంచంలోనే ఆకుపచ్చ దర్గాగా కాజీపేట అఫ్జల్ బీయాబానీ దర్గా ప్రసిద్ధిగాంచింది. ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలు 2023 సంవత్సరానికి గాను 13,14,15 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నారు.

దర్గా ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్నదానం : ఖుస్రూపాషా

వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు దర్గా పీఠాధిపతి ఖుస్రు పాషా తెలిపారు. దర్గా ఉత్సవాల్లో భాగంగా ఇస్లామ్ సాంప్రదాయంలో మహామహిమాన్వితుడైన వారివర్గాలకు మాత్రమే ఆకుపచ్చ రంగు వేస్తారని, దర్గా కాజీపేటలోని సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ పేరిట వెలిసిన దర్గాఅని అందువల్ల కాజీపేట దర్గా ప్రత్యేకతను సంతరించుకున్నదని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజలు ఏటా దర్గాను దర్శించుకొని మొక్కులు చెల్లిస్తారని చెప్పారు. 13న గంధం సందల్, 14న ఉర్సు షరీఫ్, 15న బదావా జరుగుతాయనిఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.

నేడు గంధం

దర్గా పీఠాధిపతి ఖుస్రు పాషా భక్తిశ్రద్ధలతో తన ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థనలు చేసి అత్యంత పవిత్రత కలిగిన గంధాన్ని పకీర్ల నత్యాల మధ్య దర్గాకు తీసుకొచ్చి దర్గాలో ఉన్న సమాధిపై లేపనం చేస్తారు. కొన్ని గంటలపాటు పీఠాధిపతి దర్గాకు వచ్చే వరకు భక్తులు ఆ గంధాన్ని తాకి దర్శనం చేసుకుంటారు.

గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని గొర్రెల పెంపకం సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కే లింగయ్యా అన్నారు. మేకలకు బివైద్యం అందించాలని పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్ల పంపిణీ వేగవంతం నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఎలుకతుర్తి మండల సదస్సు గొర్ల కాపర్ల కమ్యూనిటీ హాల్లో కడారి సురేందర్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ, గొల్ల కురుమల అభివద్ధి కోసం గొర్ల పంపిణీ స్కీము ప్రవేశపెట్టి రెండో విడత గొర్ల పంపిణీ కోసం గొల్ల కురుమలు అప్పులు తెచ్చి, డీడీలు కట్టి సంవత్సరాలు దాటుతున్న, తెచ్చిన వాటికి అప్పులు పెరుగుతున్నాయి తప్ప , నేటికీ గొర్ల పంపిణీ చేయలేదని తీవ్రస్థాయిలో ప్రభుత్వ పై మండిపడ్డారు. జిల్లాలో 7735 మందికి గొర్ల పంపిణీ జరగాలి కానీ, గ్రామము లో 10 నుండి 15 మందిని మాత్రమే ఎంపిక చేసి పంపిస్తున్నారని, దీంట్లో కూడా ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని గ్రామాలలో ,ఎంపిక చేసిన క్రమసంఖ్య ప్రకారం పంపకుండా తన ఇష్టం వచ్చినవారికి ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, లేకుంటే ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. దీనివల్ల గొల్ల కురుమల మధ్య అల్లర్లకు కారణమవుతున్నారని, వెంటనే గొర్ల పంపినిలో ఎమ్మెల్యే జోక్యం ఉండకూడదని, . గొర్ల మేకల పెంపకం దారుల గ్రామీణ సొసైటీలకు ఎన్నికలు జరగకుండా అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలఒకేసారి ఎన్నికలు జరపాలని. డిమాండ్ చేశారు. గొర్రెలు మేకల మేత కోసం ప్రభుత్వ భూములు చెరువులు చెరువు శిఖలలో ఉన్న తుమ్మ చెట్లను కేటాయిస్తూ, 1016, 599 జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .



గొర్రెలు మేకలకు సంవత్సరానికి మూడుసార్లు వేయవలసిన నటల మందులు నేటికీ గొర్లకు మేకలకు వేయకపోవడం చాలా దురదష్టకరమని అన్నారు.తగినన్ని వైద్యశాలలు లేవని ఖాళీగా ఉన్న పశు వైద్య పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మండలం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మండల నూతన కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవ సలహాదారులుగా అల్లి సమ్మయ్య, భాష బోయిన సురేష్, గడ్డం రవి, అధ్యక్షులుగా కడారి సురేందర్ , కార్యదర్శిగా వంగ రమేష్, ఉపాధ్యక్షులుగా కూకట్ల. చంద్రయ్య,దుంద్రు రవీందర్, కోర రవి, సహాయ కార్యదర్శిలుగా కోరే బిక్షపతి, రోడ్డబోయిన సురేష్, భాష బోయిన కుమార్, వెంకటేష్, ఈ కార్యక్రమంలో కోరే అర్జున్, గడ్డం రాజ్ కుమార్, గడ్డం రవీందర్ ,రాజేష్, రవి, వెంకటస్వామి, రాజు కొమురయ్య, రాజయ్య, చంద్రమౌళి ,అల్లి శ్రీనివాస్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులర్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ దశరథం డిమాండ్ చేశారు మంగళవారం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ అనేక సంవత్సరం నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ లిడాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి వివిధ విశ్వవిద్యాలయలో పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గత 131 రోజుల నుంచి వివిధ రకాలుగా ఆందోళన పోరాటాలు చేస్తున్న కానీ ప్రభుత్వం దిగిరాకపోవటం మూలంగా గత్యంతరం లేని పరిస్థితులలో ఈ టెంట్ వేసి నిరసనలు తెలియజేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డాదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అద్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుడు తూర్పాటి వెంకటేష్‌లి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వము విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులని రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ దీక్ష శిబిరంలో డాక్టర్ సంగీత్ కుమార్, డాక్టర్ భాగ్య, డాక్టర్ డాక్టర్ సుజాతలి కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ చంద్రశేఖర్' డాక్టర్ నాగయ్య, మంజుల, డాక్టర్ కల్పన, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయ్‌కుమార్, సంతోష్, కుమార్, ఫాతిమా, నీలిమ, స్వప్న , చీకటి శ్రీనివాస్, సాయితరుణ్, డాక్టర్ రణధీర్ రెడ్డి, రాజశ్రీ వాణిశ్రీ ,సాహితీ, సురేందర్, వైష్ణవి, వినుత, రాజేష్ రెడ్డి, యశ్వంత్, ఓవైసీ, బ్లెస్సి ప్రియాంక, సునీత, డాక్టర్ గడ్డం కృష్ణ, విద్యాసాగర్, దయాకర్, విజయ్ కుమార్, రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి ఇంటిముందు మున్సిపల్ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్నట్లుగా ఇరవై ఒక్క వేల కనీస వేతనం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండవ పిఆర్సి కమిషన్ సిఫారస్ చేయబోయే మధ్యంతర భతి నీ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా ఇవ్వాలని, ఖమ్మం కరీంనగర్ కార్పొరేషన్లలో ఇస్తున్నట్లుగా జవాన్లు, డ్రైవర్లకు రూ.19500లు ఇవ్వాలని, గత రెండు సంవత్సరాల క్రితం నియమించిన 452 మంది పారిశుధ్య కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 60 ప్రకారం 15,600 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో పరిష్కరించవలసిన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా మంత్రి కమిషనర్‌ని ఆదేశించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి తీసుకు పోవాల్సిన డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకుపోయి మునిసిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి ఉప్పలయ్య, టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోట్ల బిక్షపతి, మున్సిపల్ జేఏసీ నాయకులు ఏ ధర్మరాజు ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల ప్రాణాలను కాపాడటం కోసం పారిశుధ్య కార్మికుల తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కరోనా లాంటి మహమ్మారి వైరస్ ని ఎదుర్కొని, ఈ క్రమంలో అనేక మంది ప్రాణాలు పోగొట్టుకొని, తెలంగాణ ప్రజలను రక్షించడం జరిగింది. ఇంట్లో నుంచి ఎవరు బయటికి రాకుండా, లక్షల రూపాయల జీతాలు ఎత్తుకునే ఉద్యోగులు కూడా ప్రాణాలకు భయపడి ఎవరింట్లో వాళ్ళు ఉంటే, అనేకమంది తల్లిదండ్రులు చనిపోతే వారి పిల్లలు బిడ్డలు, కొడుకులు, బంధువులు, ఎవరు పట్టించుకోకుంటే, కనీసం చనిపోయిన వారి దగ్గరికి కూడా రాకుండా ఉంటే, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, కరోనా జబ్బుతో చనిపోయిన శవాలను తమ భుజాలపై ఎత్తుకొని తీసుకెళ్లి దహనం చేసి, మానవత్వాన్ని చాటుకోవడం జరిగింది. అయినా కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి కి అంతటి సేవలు చేసిన, అందరికన్నా ఎక్కువ కష్టపడి, అందరికన్నా తక్కువ జీతాలు పొందుతున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులను మాత్రం పర్మనెంట్ చేయకుండా, కనీస వేతనాలు రూ.21వేలు ఇవ్వకుండా, కనీస కనికరం లేకుండా వ్యవహరించడం సరైంది కాదని కార్మిక సంఘాల నాయకులువిమర్శించారు.కావున ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల సేవలను గుర్తించిన వెంటనే ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ కోసం, పారిశుధ్య కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని, 21 వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని, లేనట్లయితే మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తమ యొక్క పోరాటాన్ని మరింత ఉధతంగా నిర్వహించాల్సి వస్తుందని, చివరికి సమ్మెలోకి వెళ్లడానికి అయినా సిద్ధమని, అందుకు ఈ ప్రభుత్వమే కారణమని గుర్తించి మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, యాస బాబు, ఎం నవనీత, నాగరాజు, టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడుమున్నంగి రఘు, జిల్లా కార్యదర్శి వై, మూర్తి రాజు, దామోదర్, బొక్క ఏలియా, జవాన్లు కార్మికులు పాల్గొన్నారు.

కేయూ జాక్ విద్యార్థుల బంద్ విజయవంతం

నవతెలంగాణ-హన్మకొండ

కేయూ విద్యార్థులపై పోలీసులు అకారణంగా చితకబాదిన సంఘటనపై మంగళవారం వచ్చిన బంద్ విజయవంతం అయిందని బందుకు మద్దతు ఇచ్చిన వివిధ రాజకీయ పార్టీల నేతలకు కతజ్ఞతలని కేయూ జేఏసీ విద్యార్థులు ప్రకటించారు. పీజీ అడ్మిషన్లపై అక్రమాలు చేసినవి వీసీ, రిజిస్ట్రార్ ల సీనియర్ ప్రొఫెసర్ ప్రమోషన్లపై హైకోర్టులో కేసు నడుస్తుందని అన్నారు.వీసీ రమేష్ నిరంకుశ పాలనలో హైకోర్టులో విచ్చల విడిగా కేసులు నమోదు అవుతున్న వీసీ పక్కన కూర్చొన్న సీపీ కోర్టులను ఆశ్రయించండి అనడం బాధాకరం అని అన్నారు. కేయూ వీసీ ప్రో.తాటికొండ రమేష్ 2021 నే నెలలో ఛార్జ్ తీసుకున్నప్పటి నుండి ఇప్పటి వరకు దాదాపు 20 కి పైన బాధితులు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించారని అంటే ఎంతటి నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాడో అర్థం అవుతుంది. ఇటువంటి నిరంకుశ పాలన నుండి ముక్తి సాధించాలంటే ఉద్యమం తీవ్రతరం చేయాల్సిందేనని విద్యార్థి నాయకులు పిలుపునిస్తున్నారు.

పీహెచ్‌డీ అవకతవకలపై రిజిస్ట్రార్‌పై కోర్టు ధిక్కరణ కేసు ....

కేటగిరీ-1 పీ.ఎచ్.డీ లో అవకతవకలకు పాల్పడ్డారని ఇంగ్లీష్ విభాగానికి చెందిన వరలక్ష్మి వేసిన కేసు లో వీసీ ఇంటర్వ్యూలు అయ్యాక నిబంధనలు మార్చి తప్పు చేసారని హైకోర్టు అడ్మిషన్ల ప్రక్రియను ఆపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయినా కూడా ఉత్తర్వులను లెక్క చేయకుండా అడ్మిషన్లు



జరపడంలో అవినీతి వెళ్ళు ఎంతవరకు పాకాయో అర్థం అవుతుందని అన్నారు. హైకోర్టు దిక్కరణకు అప్పటి రిజిస్ట్రార్ ప్రో.వెంకట రామిరెడ్డి పాల్పడ్డారని వారిని శిక్షించాలని వరలక్ష్మి వేసిన కేసుకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ను హైకోర్టుకు హాజరు కావాలని పిలిచిందంటే యూనివర్సిటీ ప్రతిష్టను అధికారులు ఎంత మంట గలిపారో అర్థం అవుతుంది. ఇలా అడ్మిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆ కేసు పూర్తి డిస్పోజల్ కాకుండానే మళ్ళీ కేటగిరీ -2 పీ.ఎచ్.డీ అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టడం కూడా కోర్టు దిక్కరనే అవుతుందని అన్నారు.

సమస్యలు వచ్చినప్పుడే ధైర్యంగా ఎదుర్కోవాలి
షీటీం సబ్ ఇన్‌స్పెక్టర్ కంచి విద్యాసాగర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమస్యలు వచ్చినప్పుడే ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలని షీటీం సబ్ ఇన్‌స్పెక్టర్ కంచి విద్యాసాగర్ విద్యార్థినీలకు ధైర్యం చెప్పారు. ఏకశిల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థుల పై జరుగుతున్న అఘాయిత్యాలపై వరంగల్ షీటీం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చన్నారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి పిర్యాదు చేయాలన్నారు. అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. షీ టీమ్ మొబైల్ నంబర్లు సీపీ వాట్సాప్ నెంబర్ 8712685257, సీఐ వాట్సాప్‌నెంబర్ 8712685142, ఎస్సై వాట్సాప్ నెంబర్ 8712685270కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పంచుకోవాలన్నారు. అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జితేందర్ రెడ్డి, ప్రిన్సిపల్స్ తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, అధ్యాపకులు విజేందర్‌రెడ్డి బి.రమేష్, సంతోష్, అంజలి, ఇందు, మౌనిక, షీ టీమ్ నుండి హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

15న యువతకు ఎన్‌వైకే వరంగల్ వక్తృత్వ పోటీలు

నవతెలంగాణ-వరంగల్

గాంధీ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 15న నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్ లోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మహాత్మా గాంధీ జీవన విధానం వారి ఆలోచనలు అనే అంశం పైన ఉపన్యాస పోటీలు నిర్వహించబడునని నెహ్రూ యువజన కేంద్రం అధికారి అన్వేష్ చింతల పేర్కొన్నారు. ఈ పోటీలు ఉదయం 10 గంటలకు ప్రారంభమగును, ఈ పోటీలో అక్టోబర్ 1నాటికి వయస్సు 15 నుంచి 29 వరకు ఉండవలెను. ఈ పోటీ హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో మాత్రమేలి పాల్గొనగలరు, పోటీ సమయ పరిమితి (3) నిమిషములు, ఆసక్తి కలిగిన యువతీ యువకులు వారి యొక్క పేర్లను నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో నమోదు నమోదు చేసుకోవాలన్నారు. లేదా గూగుల్‌ఫామ్ ద్వారా నమోదు చేసుకోగలరు https://forms.gle/4CpbvgMPshBWpxMq జిల్లాస్థాయిలో గెలుపొందిన అభ్యర్థులను రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయిలో గెలుపొందిన అభ్యర్థులను జాతీయస్థాయి పార్లమెంటు హాల్లో జరుగు పోటీలకు నెహ్రూ యువ కేంద్రం ద్వారా పంపబడును. ఇదివరకే పార్లమెంట్ ప్రోగ్రాంకు ఎంపికైన వారు అనర్హులు అన్వేష్ చింతల జిల్లా యువజన అధికారి నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్ పేర్కొన్నారు.

మండలంలో ఖాళీ అవుతున్న ప్రతిపక్ష పార్టీలు

నవతెలంగాణ-ఖానాపురం



నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైన ప్రతిపక్ష పార్టీల నాయకులు స్వంత పార్టీలను విడనాడి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరు తున్నారు. మంగళవారం బుధరావుపేటలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జుభేర్‌ఖాన్, జిలానీ, జాబీర్, జానీ, హైమద్, అబిద్, షకీల్, ఆల్తాఫ్, జునేద్, రిజ్వన్, హమాజ్, రహీమ్, ఇద్రిష్, జాన్ షరీఫ్, హమ్జా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, కుంచారపు వెంకట్ రెడ్డి, సర్పంచ్ కాస ప్రవీణ్, ఎంపిటిసి శుభాన్ భీ మౌలానా పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-శాయంపేట

విద్యాసంస్థల బందుకు కేయూ జాక్ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలోని విద్యా సంస్థలను బందు చేయించినట్లు ఏబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ అన్నారు. పిహెచ్డి కేటగిరి - 2 లో జరిగిన అక్రమాలపై విద్యార్థి సంఘాల నాయకులు వీసీ ని ప్రశ్నించడంతో పోలీసులతో విద్యార్థి ఉద్యమ నాయకులను కొట్టి అక్రమ కేసులు పెట్టడంతో కేయూ జాక్ మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చిందని అన్నారు.

దీనిలో భాగంగా మండల కేంద్రంలోని విద్యాసంస్థలను బందు చేయించినట్లు తెలిపారు. సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపి విద్యార్థులు న్యాయం చేయాలని అన్నారు. విద్యాసంస్థల బందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పవన్ కళ్యాణ్ కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నరేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద దళితులకు జీవనోపాధి కల్పించడానికి ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దళిత ఉద్యమకారులకు కట్టబెట్టాలని సిపిఐ నాయకులు మారపల్లి క్రాంతి కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రారంభానికి వచ్చిన వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి కి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రాంత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఎన్నో కేసుల పాలైన అర్హులైన దళిత ఉద్యమకారులకు పార్టీలకతీతంగా దళిత బంధు పథకం అందజేయాలని కోరారు.

హుస్సేన్‌పల్లి సర్పంచ్‌కి సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామపంచాయతీ స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ అవార్డు అందుకోవడంతో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ రజిత శ్రీనివాస్‌లను పాలకవర్గ సభ్యులు శాలువాతో సత్కరించారు. స్వీట్లు తినిపించారు. ఈనెల 10న డిఆర్డిఓ కార్యాలయంలో హుస్సేన్ పల్లి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శి కె. సంధ్యారాణి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాయరాకుల మొగిలి, వార్డ్ సభ్యులు వజ్జిరు శంకర్రావు, గుండెకారి సాంబశివరావు, సుధాకర్ రావు, కోలే రాజు, కోఆప్షన్ సభ్యులు లడే మాధవి, శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ కొడతాల రాజేందర్, జి పి సిబ్బంది పాల్గొన్నారు.

నేటి కాంగ్రెస్ సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు అబ్రపూరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణవరదరాజేశ్వర్ రావు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిధులుగా వస్తున్న పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఏఐసీసీ అబ్జర్వర్ రవీందర్ ఉత్తమ్‌రావు దళ్వి, బంద్రు శోభరాణి హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశానికి మండలంలోని పీసీసీ కార్యవర్గం, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్, ఫ్రంటల్ అర్గనైజెషన్ అన్ని కమిటీ అధ్యక్షులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని ఈ కార్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆడెపు కుమారస్వామి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి దబ్బెట నర్సయ్య, ఎర్రబోయిన సాంబరాజు యాదవ్, లూనావత్ మంగ్య, కత్తుల శ్రీశైలం, వద్దే స్వామి, రాజేష్, నారాయణపురం, కందికట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చెరువు కొమ్ము తండా కు చెందిన బానోత్ శ్రీనివాస్ సోమవారం రోడ్డు ప్రమాదం లో మతి చెందగా మంగళవారం పర్వతగిరి సొసైటీ చైర్మెన్ మనోజ్ కుమార్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బీ తండా సర్పంచ్ మాలోత్ ప్రమీల గోపి నాయక్,గోరు గుట్ట తండా సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్,టి. సోమారం మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపిటిసి మహ్మద్ అలీ, సి కే తండా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఆయా తండాల గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీసీ సెల్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వర్ధన్నపేట

సోమవారం జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండల బీసీ సెల్ అధ్యక్షులుగా మండల కేంద్రంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి యాదగిరి గౌడ్‌ను నియమించినట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నల్ల తీగల రవిని నియమిస్తున్నట్లు తెలపడం జరిగింది. వర్ధన్నపేట బీసీ సెల్ అధ్యక్షులుగా పుల్ల శ్రీనివాస్ గౌడ్ ని నియమించినట్లు తెలపడం జరిగింది.

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అంగనవాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని వందల వేదికలలో చెప్పిన సీఎం కేసీఆర్ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న నేటికి అంగన్‌వాడీ టిచర్స్, ఆయాలను పర్మినెంట్ చేయకుండ వారితో వెట్టి చాకిరి పనులను చేయిస్తూ మోసం చేస్తున్నాడని, అంగన్ వాడీ ఉద్యోగులకు నెలకు రూ.26 వేల వేతనం అందించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టిచర్లకు పది లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు చెల్లించాలని, ఐసిడిఎస్ కు కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని, అంగన్ వాడీ కేంద్రాలు లేని సెంటర్స్‌లలో పక్కభవనాలు నిర్మించి, వంటగది, ఆట స్థలం ఉండే విధంగా, పిల్లలకు ఆట వస్తువులు ప్రభుత్వం అందించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 11 నుండి ప్రారంభమైన దీక్షలకు హసన్‌పర్తి మండల కేంద్రంలో మంగళవారం రోజున దీక్షలను సందర్శించి సంఘిభావం ప్రకటించారు. అంగన్‌వాడీ ఉద్యోగులు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుంచు కర్ణాకర్, నరేష్, యన్.మొగిళి, ప్రేమ్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కీర్తి పాలి క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కీర్తి పాలి క్లినిక్ వారి ఆధ్వర్యంలోఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరం బుధవారం మధ్యాహ్నం ఒకటి నుండి ఏడు గంటల వరకు ఉచితంగా ఊపిరితిత్తుల వైద్య శిబిరం నిర్వహించడం దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరడం జరిగింది. స్థలం కీర్తి పాలిక్లినిక్, వీణామెడికేర్ ప్రక్కన, కాకాజి కాలనీ, హన్మకొండ. మా దగ్గర ముఖ్యంగా ఈ క్రింది జబ్బులు ఉన్నవారు సంప్రదించగలరు. ఆస్తమాదగ్గు,యూక్న్యూమోనియా, సిఒపిడి ఊపిరితిత్తులలో నీరు/చీము చేరడం,ఆయాసం, గురక, అనిద్రబ్రాంకైటిస్ ఛాతిలో గాలి చేరడంపిల్లి కూతలు క్షయ వ్యాధి ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లుఛాతినొప్పిడాక్టర్ కన్సల్టేషన్ ఉచితం, అవసరమైన వారికి రూ.1000లకే విలువగల కంప్యూట్ ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్ష ఉచితంల్యాబ్ పరీక్షలలో 50శాతం డిస్కౌంట్ ఇవ్వబడును. రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన కీర్తి పాలి క్లినిక్ వీణా మెడికేర్ ప్రక్కన, కాకాజి కాలనీ, హన్మకొండ నెంబర్ 8328137622లో సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యేల కబ్జాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు

ఏఐసీసీ సభ్యులు బక్క జడ్సన్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌లు తమ బినామీలతో హన్మకొండ నయీమ్ నగర్ నాలాపై అక్రమ కట్టడాలతో, కమర్షియల్ కాంప్లెక్స్‌లతో, పెట్రోల్ పంపుతో నిర్మాణాలు చేశారని ఈ అక్రమ కట్టడాలలో హొటల్ ను కూడా ఇటీవల ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు కలిసి ప్రారంభోత్సవం చేశారని వరంగల్ నగరం నీటితో జలమయమై ప్రజలు నష్టపోవడానికి కారణం ఈఎమ్మెల్యేలు, రాష్ట్రమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లేనని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ చైర్మన్ బక్క జడ్సన్ ఆరోపించారు. హనుమకొండ లష్కర్ సింగారం శివారు సర్వేనెంబర్ 325 లో నాలా సగానికి పైగా అక్రమ కట్టడాలతో నిండిపోయి ఉన్నదని నయీమ్ నగర్ పెద్దమోరీ నాలాకు ఆనుకొని సుమారు 1-23 ఎకరాలు ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 182, 183లలో ఒక పెట్రోల్ పంప్, కమర్షియల్ కాంప్లెక్స్ లు సుమారు ఐదు ఆరు నూతనంగా వెలిశాయని ఇందులోనే ఒక హొటల్ కూడా వెలిసిందని ఇవన్నీ కూడా స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి లకు సంబంధించిన బినామీలయేనని బక్క జడ్సన్ ఆరోపించారు. ఇందుకు నిదర్శనమే ఇటీవల ఇక్కడ ఒక హొటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవం చేయడమేనని బక్క జడ్సన్ అన్నారు. ప్రభుత్వ భూమిలో ఇంటి నంబర్లతో తప్పుడు పత్రాలను సష్టించి పర్మిషన్లతో నిర్మాణాలు చేస్తున్న దానికి మున్సిపల్ శాఖ అధికారులు, కూడా అధికారులు, రాష్ట్ర మునిసిపల్ మంత్రి కేటీ రామారావు బాధ్యత వహించాలని బక్క జడ్సన్ అన్నారు.రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ లకు సంబంధం లేకుంటే వెంటనే సర్వేనెంబర్ 182,183 లో ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేయించి పూర్తిగా హద్దులు నాటి ప్రహరీ నిర్మాణం చేసి ప్రజలకు భే షరతుగా జవాబు చెప్పుకోవాలని ఈ నాలాపై అక్రమ కట్టడాలు వెంటనే కూల్చివేయాలని బక్క జడ్సన్ డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ గ్రేటర్ వరంగల్ నగరం వర్షాలకు మునగలేదని రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన గత తొమ్మిది ఏండ్లకు పైగా వరంగల్ నగర ప్రజలు మామూలు వర్షాలకే సతమతమవుతూ తమ ఆస్తులను నిత్యవసర వస్తువులను తమ ఆరోగ్యాలను నష్టపోతూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 2020లో కురిసిన వర్షాలలో నష్టపోయిన వరద బాధితులకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇస్తానన్న రాష్ట్ర మునిసిపల్ మంత్రి కేటీఆర్,బిఆర్ఎస్ ప్రభుత్వం ఇటీవల కురిసిన వర్షాలలో నష్టపోయిన ప్రజలకు నాటి నుండి నేటి వరకు మొండిచే చూపించారని నష్టపోయిన ప్రజలందరికీ వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బక్క జడ్సన్ డిమాండ్ చేశారు.కాకతీయ యూనివర్సిటీ నుండి కాజీపేట ఫాతిమా నగర్ వైపు వెళ్లే 100 ఫీట్ల రహదారిని మరమ్మత్తుల పేరుతో, నాళాల నిర్మాణం పేరుతో గత సంవత్సరం నర నుండి నిర్లక్ష్యం చేసినందుకే ఇటీవల కురిసిన వర్షాలకు సమ్మయ్య నగర్ నుండి వరద నీటిని మళ్లించడం వల్ల హన్మకొండ రాంనగర్, కిషన్ పుర, లష్కర్ సింగారం తదితర కాలనీలలో ప్రజల ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించి తమ నిత్యవసర వస్తువులతో పాటు టీవీలు, ఫ్రిజ్జులు, వాషింగ్ మిషన్లు, టూవీలర్లు, కార్లు తదితర వస్తువులన్నీ పూర్తిగా నష్టపోయి లక్షలలో ఆస్తులు నష్టపోయినారని వారికి నేటి వరకు ఎలాంటి నష్టప రిహారం కొరకు ఎవ్వరు మాట్లాడలేదని నాటి వర్షంలో కేవలం అన్నం పొట్లాలు మరియు 25 కిలోల బియ్యం ఇచ్చి మేమే సహాయం చేశామని, ఆదుకున్నామని ప్రజలను తప్పుదోవ పట్టించారని దీనంతటికీ కారణం బిఆర్ఎస్ స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు, సంబంధిత అధికారులేనని బక్క జడ్సన్ ఆరోపించారు.

వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, స్థానిక రెవెన్యూ తహసిల్దార్లు, ఆర్డీవోలు, ఏడి సర్వే అధికారులు పూర్తిగా ఈ నాలాపై అక్రమ కట్టడాలకు ప్రభుత్వ భూమిపై వెలసిన కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణాలకు బాధ్యులని వీరందరిపై సంబంధిత శాఖల లో ఫిర్యాదు చేస్తానని వరంగల్ ఏడి సర్వే పై కొందరు అక్రమార్కులను వారు చేస్తున్న అక్రమార్జలపై పూర్తి సాక్షాధారాలతో ఈడి, విజిలెన్స్ సిబిఐ లకు ఫిర్యాదు చేస్తానని బక్క జడ్సన్ తెలియజేశారు.ప్రభుత్వ భూములను నాళాలను కాపాడలేని ఎమ్మెల్యేలు, మంత్రులు, సంబంధిత అధికారులు ఎందుకని బక్క జడ్సన్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వం బాధ్యత వహించాలని బక్క జడ్సన్ అన్నారు.

ఎస్సార్‌యూలో ముగిసిన అప్లికేషన్ ఇన్ ఐఓటీ సదస్సు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ యూనివర్సిటీలో గత రెండు రోజులుగా సీఎస్‌సీ, ఏఐ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అప్లికేషన్ ఇన్ ఐఓటీ సదస్సు మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా సదస్సు ముఖ్య అతిథిగా ఢిల్లీ ఇందిరాగాంధీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ ఉమెన్ రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ ఎస్సార్‌ఎన్‌రెడ్డి మాట్లాడుతూ రియల్ వరల్డ్ అప్లికేషన్, నెట్‌వర్కింగ్‌లు ఐఓటీ టెక్నాలజీలో ఎంతో అవసరమన్నారు. లేటెస్ట్ టూల్స్, టెక్నాలజీలతో ఐఓటీ సాఫ్ట్‌వేర్ డివైజెస్‌ను రూపొందించడం జరుగుతుందన్నారు. రెండవ రోజు కార్యక్రమంలో విద్యార్థులకు ఐఓటీ ఐమీద శిక్షణనివ్వడం జరిగిందన్నారు. ఎస్సార్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దీపక్‌గార్గ్ మాట్లాడుతూ ఐఓటీ పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులకు తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సదస్సు నిర్వహిస్తున్న సీఎస్, ఏఐ విభాగాన్ని అభినందించారు.

ఈ సదస్సులో డీన్ డాక్టర్ సీవీ.గురురావు, హెడ్ డాక్టర్ శశికళ, సదస్సు నిర్వాహకులు డాక్టర్ సురేష్, ఎం.రాజేశ్‌తో పాటు 120 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



విజయ డైరీ పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ లోని మంగళవారం రోజున ములుగు రోడ్డు సమీపంలో విజయ డైరీ వరంగల్ మిల్క్ షెడ్ లో విజయ కాకతీయ పాడి రైతుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది.వరంగల్ జిల్లా పాడి రైతుల అధ్యక్షులు ఇరుకు దేవేందర్ రావు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటించిన 4 రూపాయలు రైతులకు చెల్లించి సహకరించాలని విజయ డైరీ వరంగల్ 1967 సంవత్సరంలో నిర్మించబడింది పురాతన డైరీని నూతన టెక్నాలజీ నిర్మించి నూతన ఉత్పత్తులకు అవకాశం కల్పించి వరంగల్ పాడి రైతులకు వినియోగదారులకు న్యాయం చేయాలని వరంగల్ జిల్లా యూనియన్ ఏర్పాటు చేసి రైతుల అభివద్ధికి సహకరించాలని డిమాండ్లను విజయడైరీ డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ ద్వారా హైదరాబాద్ విజయడైరీకి సమర్పించడం తిరిగి ఇలాంటి స్పందన లేకుంటే అంచలవారిగా రైతుల ఉద్యమం కొనసాగుతున్న అందులో రైతుల ఉత్తర ఉద్యమం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలను మంత్రులను కలిసి మెమోరం ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ రత్నాకర్ రావు ఉపాధ్యక్షులు, రోసాల సమ్మయ్య కోశాధికారి, పరుచూరి నరేంద్ర సహాయ కార్యదర్శి, పి మహేందర్ కోశాధికారి, కే.సాంబయ్య ఈసీమెంబర్, భూక్య తిరుపతి ఈసీ మెంబర్, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ మహిళల ప్రతిభను సీఈఓకు వివరించిన ఇల్లంద మహిళ ఎడ్ల అరుణ ఉపన్యాసాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తాన



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళా సంఘంలో సభ్యురాలుగా చేరిన పేద మహిళలు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లక్ష్యాన్ని చేరుటకు క్షేత్రస్థాయి సిబ్బంది, జిల్లా అధికారుల అందించిన కృషి సంపూర్ణ సహకారంతో వరంగల్ మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివద్ధి చెందడమే కాకుండా నాడు గడప దాటని మహిళా నేడు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సంఘాలను బలోపేతం చేసి, అక్కడి అధికారులకు వివిధ రకాల శిక్షణ ఇవ్వగల శక్తిసామర్థ్యాలు కలిగిన వరంగల్ మహిళలు సాధికారతను చాటుతున్నారని వర్ధన్నపేట మండల సమైక్య ఓఎంఎస్ అధ్యక్షురాలు ఎడ్ల అరుణ అధికారులకు వివరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సెర్ప్ సిబ్బందికి పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తాన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ముందుగా సెర్ప్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తాన్య, జిల్లా కలెక్టర్ ప్రావిణ్యలను మర్యాదపూర్వకంగా కలిసిపూల బొకెను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని మహిళల ఆర్థిక సామాజిక అభివద్ధికి మహిళా సంఘాలు దోహదపడుతున్న తీరును క్షుణ్ణంగా వివరించడంతో అధికారులు మంత్రముగ్ధులయ్యారు. దీంతో సీఈఓ సందీప్ కుమార్ సుల్తాన్య వరంగల్ మహిళల ప్రతిభను అభినందించారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అదనపు కలెక్టర్ తానాజీ సెర్ప్ బ్యాంక్ లింకేజీ ఐబీ డైరెక్టర్ నరసింహ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సంపత్ రావు, డైరెక్టర్లు రజిత కరుణాకర్, ఏపీడి శ్రీనివాస్ వివిధ విభాగాల డీపీఎంలు ఏపీఎంలు సీసీలు సీనియర్ సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు లు సాధించిన చరిత్రే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్

నవతెలంగాణ-మట్టెవాడ



నైజాం పాలనలో లక్షల ఎకరాలు దొరల చేతుల్లో ఉండి పేదలు ఇబ్బందులు పడుతున్న సందర్భంలో నైజాం పాలకులకు తిరుగుబాపూట ఎగుర వేస్తూ ప్రజలతో కలిసి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను కమ్యూనిస్టులు నిర్వహించిన చరిత్రను బిజెపి హిందూ ముస్లిం గొడవగా చిత్రీకరిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ అన్నారు.సిపిఎం కరీంబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి అధ్యక్షతన మంగళవారం ఉర్సు గుట్ట సిపిఎం కార్యాలయంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభ నిర్వహించరా .ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ హాజరై మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే జరగలేదనీ దుష్ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ది కోసం హిందూ ముస్లింల గొడవగా చిత్రీకరిస్తూ పోరాటాన్ని నీరు గారిచే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. అసలు కమ్యూనిస్టులకు నైజాం సర్కారుకు ఎందుకు పంచాయితీ వచ్చింది చరిత్ర తెలుసుకోవాలని అన్నారు.

నైజాం ప్రభుత్వం భూస్వాములకు, దేశ్ముకులకు, దోపిడీదారులకు అండగా ఉంటూ వేల ఎకరాల భూములను భూస్వాములకు కట్టబెట్టడం జరిగిందనీ ఒక్క నైజం వద్ద 55 లక్షల ఎకరాల భూమి ఉండేదని, రాఘవరావు దొరకు లక్షన్నర ఎకరాలు, జన్నారపు ప్రతాపరెడ్డికి లక్ష ఎకరాలు, విష్ణురి రామచంద్రారెడ్డి దొరకు 45 వేల ఎకరాలు, తెలంగాణ ప్రాంతంలో భూములను దోచుకోవడం జరిగిందనీ తెలిపారు. వేల ఎకరాల భూములను దోచుకొని ప్రజల నానా ఇబ్బందులు పెట్టుతూ ప్రజల చేత వెట్టి చాకిరీ చేయించుకున్న పరిస్థితి ఆ రోజులలో ఉందన్నారు. ఆ తరుణంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవానిదే భూమి అనే నినాదంతోని తెలంగాణ ప్రాంతంలో ప్రజలు నైజాం పాలనకు వ్యతిరేకంగా భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలు చేశారన్నారు. ఆ నినాదంతోనే వాటి అమలు కోసం పోరాటం ప్రారంభించింది చిట్యాల ఐలమ్మ తన పొలంలో పండించిన పంట నంత అక్రమంగా తీసుకుపోవడానికి వచ్చిన గుండాలను అడ్డుకున్న తరిమికొట్టిన ఘనత చిట్యాల ఐలమ్మ ది అదే క్రమంలో పోరాటానికి అండగా ఉంటూ ముందుకొచ్చిన మొట్టమొదటి వీరుడు దొడ్డి కొమరయ్యను విష్ణు రామచంద్రారెడ్డి దేశ్ముఖ గుండాలు 1946 జూలై 4న కాపుగాసి చంపినటువంటి పరిస్థితి అప్పుడు జరిగిందని అన్నారు. కమ్యూనిస్టు ఆధ్వర్యంలో ప్రజలు అండగా ఉంటూ దోపిడీకి వ్యతిరేకంగా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా గ్రామాలకు గ్రామాలే బయటికి వచ్చి పోరాటాలు నిర్వహించరని ఆ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకంగా ఉందని బిజెపి వాళ్ళు గుర్తించుకోవాలని అన్నారు. ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసి నైజాం సర్కారుని, భూస్వాములను తరిమికొట్టే విధంగా ఆ పోరాటం కొనసాగిందనీ ,అది మరిచిపోయి చరిత్రను వక్రీకరించి మాట్లాడితే తెలంగాణ ప్రజలు క్షమించరనీ పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టుల నాయకత్వాల పేదలు సంఘటితంగా ముందుకు వచ్చి పోరాటం సాగించారనీ అన్నారు. ఆ క్రమం లోపల నేటికీ భూపోరాటాలు తెలంగాణ రాష్ట్రంలో ఈ జిల్లాలో కొనసాగుతున్నాయి పేదల పక్షాన ఉండాలనుకుంటే ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలిచ్చి పక్కా గహాలు కట్టేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గున్నాల ప్రభాకర్, ఉపేందర్, మీరు సాజియా, దివ్య వాణి, సరిత ,జుబేదా, యాకూబ్ పాషా, విజయ కిరణ్, మురళి, లక్ష్మీ, మహబూబ్ ,తదితరులు పాల్గొన్నారు.

నేతల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని మహిళ సమాఖ్య మండల పరిధిలో పనిచేస్తున్న వివోఏ లకు వేతనాలు పెరుగుదలకు కషిచేసిన ఎమ్మెల్యే పెద్దికి, వేతనాలు పెంచిన సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట రామనరసయ్య, కో-ఆప్షన్ నెంబర్ మస్తాన్, చైతన్య మండల సమైక్య అధ్యక్షురాలు పోలోజు కవిత, కార్యదర్శి బండి జ్యోతి, వీవోఏలు పద్మ రేణుక, లతా, నీరజ, శ్రీదేవి, తదితర టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ధ్వజస్తంభ పునః ప్రతిష్ట

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని ప్రఖ్యాత ప్రసిద్ధిగాంచిన ఊకల్ శ్రీనాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాల యంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు మాచినపల్లి బాపూ రావు, కోశాధికారి కొత్తగట్టు రాజేందర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానఅర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు ధ్వజస్తంభానికి కుంభాభిషేకం నిర్వహించగా జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి కుంభాభిషేకంలో పాల్గొన్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీహర్ష రాజేష్,కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమీక్షా సమావేశం లో బాగంగా ప్రజలకు సంక్షేమ పథకాలు గహలక్ష్మి పథకం, దళిత బంధు పథకం బిసి బంధు పథకం, గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలపై ఏఎంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, సీనియర్ నాయకులు మట్టపెల్లి గోపాల్‌రావు తదితరులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తాశంశెట్టి రఘు, సర్పంచ్ గటిక సుష్మ మహేష్, ఉప సర్పంచ్ దేవేందర్, ఎంపీటీసీలు మౌనిక, సుభాషిణి, జీడి ప్రసాద్, దబ్బేట యాలాద్రి,గొర్ల సాంబయ్య, జీడి గట్టయ్య, నరేష్, పల్లెపాటి ప్రభాకర్‌రావు, దుర్గాల కోటేశ్వరరావు, ధర్మారావు, వద్దే మల్లయ్య, గటిక రామచంద్రు, తాళ్ల యాకూబ్, పూజారి రాజు, గొర్ల మల్లయ్య, తూర్పాటి కృష్ణ, దబ్బెట చిరంజీవి, యాకూబ్ సుభాష్ చంద్రబోస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండలం లోని బూరుగుమల్లలో సర్పంచ్ ఇందిరా జితేందర్ రెడ్డి , కొంకపాకలో సర్పంచ్ రమేష్‌ల ఆధ్వర్యం లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఎంసి మాజీ డైరెక్టర్ రతన్‌రావు, జంగిలి బాబు, బోయినపెల్లి, యుగేందర్‌రావు, గుమ్మడి భాస్కర్‌లు తదితరులు అభివృద్ధి కార్యమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు, నాయకులు జనార్దన్ రెడ్డి,చింతల శ్రీనివాస్,ఎల్లా గౌడ్,వెంకట్ రెడ్డి,మధుకర్ రెడ్డి, రాయబారపు వివేక్, గోపగాని రాజు గౌడ్, దండు అశోక్, డాక్టర్ రాజశేఖర్, మాదాసి భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఖానాపురం

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ అధ్యక్షతన మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ రైతులకు ప్రత్యేకంగా ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. మొక్కలపై 90 శాతం సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు నీటిపారుదల కోసము ప్రత్యేకంగా డ్రిప్ లను సబ్సిడీ రూపకంగా రైతులకు అందిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకునే రైతులకు నాలుగు సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులపై ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. మొక్కలు నాటిన మూడేళ్ల వరకు అంతర్గత పంటలను వేసుకోవచ్చని రైతులకు తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు. మొక్కలు నాటిన నాలుగవ సంవత్సరం నుండి సుమారు 40 సంవత్సరాల వరకు రైతులకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి జ్యోతి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సంతోష్,నాగరాణి, సంధ్య, రాజ్ కుమార్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ జీవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి : ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట సమీపంలో సోమవారం రాత్రి అదుపు తప్పి నవతా ట్రాన్స్‌పోర్టు లారీ ద్విచక్ర వాహనంను ఢీకొన్న ఘటనలో ముగ్గురూ తీవ్ర గాయపాలయ్యారు. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం.... వరంగల్ నుండి నెక్కొండ మీదుగా విజయవాడ తీసుకెళ్తున్న నవత ట్రాన్స్‌పోర్ట్ వాహనం డ్రైవర్ రాజశేఖర్ , కేసముద్రం మార్కెట్ నుండి ద్విచక్ర వాహనం పై పర్వతగిరి మండలం చేర్వు కొమ్ముతండాకు చెందిన బానోత్ శ్రీను, బానోత్ రాంచంద్రులు ఎదురుదురుగా వస్తున్నారు. ఈ క్రమంలో నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట సమీపంలో రాగానే లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటన ప్రదేశానికి సీఐ హతీరామ్, ఎస్సై జానీపాషా చేరుకొని ముగ్గురుతీవ్రంగా గాయపడగా 108లో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో పర్వతగిరి మండలం చెరువుకొమ్ము తండాకు చెందిన శ్రీనివాస్ (30) ఎంజీఎంలో చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మతుడి భార్య బానోతు నీల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

విద్యా సంస్థల బంద్‌కు బీజేపీ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-హసన్‌పర్తి

కేయూ విద్యార్థులపై పోలీసుల దాడులను నిరసిస్తూ మంగళవారం జిల్వా వ్యాప్తంగా విద్యా సంస్థల బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బీజేపీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, బీజేపీ నాయకులు విద్యా సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి విద్యాసంస్థలను బంద్ చేయించి కేయూ విద్యార్థులకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, బీజేపీ నాయకులు మట్టెడ సుమన్, దాసరి రాజు, తాళ్ల రమేష్, తంగెళ్లపల్లి రమేష్‌లు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు అర్ధరాత్రి గుడిసె దగ్ధం



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని బండతండగ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మాలోతు రాజు తండ్రి కిషన్ కు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన సోమవారం అర్ధరాత్రి 12గంటలకు చోటుచేసుకుంది. సర్పంచ్ సంపత్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి కుటుంబం నిద్రలో ఉన్న సమయంకి గుడిసె దగ్ధమవుతున్న పరిస్థితిని రాజు కుటుంబ సభ్యులు భార్య సరిత, కూతురు అరుణ గమనించి బయటకి పరుగుతీసి కేకలు వేయడంతో గ్రామస్తులు వెళ్లి మంటలు ఆర్పినట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ లేదా దీపం వల్ల మంటలు చెలరేగి ఉంటాయని గ్రామస్తులు అంటున్నారు. సంఘటనలో సుమారు 50 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం ఇంట్లోని టీవీ, దుస్తులు అన్నిరకాల వస్తువులు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదానికి గురైన కుటుంబసభ్యులు, గ్రామస్తులు సర్పంచ్ సంపత్ తో కలిసి గ్రామపంచాయతీ సిబ్బంది అయిన మాలోతు రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం : ఐసీడీఎస్



నవతెలంగాణ-శాయంపేట

గర్భిణీలు, తల్లులు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుండడమే కాక ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం జాతీయ పోషణ మాసం పురస్కరించుకొని పౌష్టికాహారం, ఆకుకూరలపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, పిల్లల పెరుగుదల పై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతను, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధి భానుమతి, అంగన్వాడి టీచర్లు రమాదేవి, హైమావతి, చంద్రకళ, రత్నమాల, స్వప్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తొట్ల రాజుయాదవ్



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మడికొండ గ్రామానికి చెందిన మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ నియమితులవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడుగా నియమించిన పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, పదవికి సహకరించిన నాయిని రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, జంగా రాఘవ రెడ్డి, నామిండ్ల శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాజీపేట మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కలుపుకొని త్వరలో జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కషి చేస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు.

నేషనల్ సైన్స్ సెమినార్‌లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

వరంగల్ జిల్లా నేషనల్ సైన్స్ సెమినార్ మామునూరు క్యాంప్ కార్యాలయంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం జరిగిన చిరుధాన్యాలు ఆరోగ్యకరమా! ఆరోగ్య వ్యామోహమా! అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామములోని మోడల్ స్కూల్ విద్యార్థిని మన్నెం స్రవంతి 9వ తరగతి ఉప్పరపల్లి జెడ్పి హెచ్ఎస్ కాసాని కీర్తి ప్రసన్న పదవ తరగతి విద్యార్థిని పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుందర్, జిల్లా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో ముందుండాలని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రతినెల ఆర్యవైశ్యుల అందరి సహకారాలతో మనలోని పేద ఆర్యవైశ్యులకు నిత్యాసరాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మంగళవారం 9 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమానికి వల్లాల సత్యనారాయణ పజూరి కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు వెల గందుల రాజు కార్యవర్గ సభ్యులు కోడుమూరు రమేష్, నోముల హరినాథ్, నాగమల్ల మధుకర్, సిద్ధిరవీందర్, కొడిమాల వీరయ్య అక్కినపల్లి రవి గుప్తా , బజూరి సురేంద్రనాథ్ గుప్తా, హరికిషన్ సిడిసి కాలేజ్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఇండ్ల పరిశీలన



నవతెలంగాణ-దామెర

మండలంలోని దుర్గంపేట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకంలో మంజూరైన లబ్ధిదారుల గృహాలను నిర్మిం చుకుంటున్న సందర్భంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పురాణం రాజేశ్వరి ఈశ్వర్, ఎంపీటీసీ గండు రామకృష్ణ, కాంతాల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం మండల కమిటీ



నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలో ఏఎంఆర్ గార్డెన్‌లో జరిగిన రెడ్డి సంఘం మండల ఎన్నికలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి హాజరై మండల కమిటీ ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడు కేతిపెల్లి శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్య దర్శి కొండి మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు ఆవాల రవీందర్ రెడ్డి, రామసాని ప్రవీణ్ రెడ్డి, కూనాటి సునీల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎన్ రెడ్డి నరసింహారెడ్డి, గంగిడి రవీందర్‌రెడ్డి,కోశాధికారి గంకిడి బుచ్చిరెడ్డి, మండలంలోని రెడ్డిలందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడమైనది. ఈ సందర్భంగా గోపి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డిలలో ఎంతో మంది పేదవారు ఉన్నారని వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవడమే మన సంఘం లక్ష్యం అని అన్నారు. రెడ్ల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని చాలా మార్లు డిమాండ్ చేసినప్పటికీ ఇప్పటివరకు చేయలేదని అన్నారు ,కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోవడమే మన ఏకైక లక్ష్యం అని అన్నారు, గ్రామాల్లోని రెడ్ల పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా ఆర్థికవద్ధిని సాధించాలని సూచించారు .రెడ్లు తన తోటి పేదవారిని ఆదుకునే మనస్తత్వాన్ని కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కిషన్ రెడ్డి, రావుల నరసింహారెడ్డి ,ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి ,సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ గట్ల విష్ణువర్ధన్ రెడ్డి ,గురజాల శ్రీరామ్ రెడ్డి, మండలంలోని రెడ్డి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్యనాయక్ తండాలో సీత్లా పండుగ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూర్యనాయక్ తండాలో మంగళవారం లంబాడీలు తమ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సీత్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నట్లు సర్పంచ్ భూక్య రమేష్, బానోతు మోగిలి తెలిపారు. మహిళలు, యువతులు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్ళగా, పురుషులు డప్పు వాయిద్యాలతో నృత్యం చేస్తూ అమ్మవారి వద్దకు చేరుకొని మేకలను, గొర్రెలను బలిఇచ్చి నైవేద్యం సమర్పించి, పాడి పంటలు, పిల్లా పాపలను చల్లగా చూడలంటూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవీందర్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మన్ నాయక్, రామన్, లచ్చు నాయక్, మాలోతు రాజు, లింగు నాయక్, మోహన్, అజ్మీర రఘు, కష్ణ పాల్గొన్నారు.

గుండెపోటుతో ఏఆర్ కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ అరికిళ్ల శ్రీధర్ (30) గుండెపోటుతో మరణించాడు. మైలారం గ్రామానికి చెందిన అరికిళ్ల సరోజన-పోషయ్య దంపతులకు ముగ్గురు కుమారులు.మూడో కుమారుడు శ్రీధర్ 2020లో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేపట్టి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఎస్సై సెలక్షన్ కోసం ఈవెంట్స్ ప్రాక్టీస్ చేస్తుండగా గుండెనొప్పి రావడంతో చికిత్స చేయించుకుంటూ సెలక్షన్ కు దూరంగా ఉన్నాడు. మూడురోజుల క్రితం అనారోగ్యం బారినపడగా హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతిచెందారు. ఎంపీ పసునూరి దయాకర్,సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్ సందర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నేటి నుంచి బియాబానీ దర్గా ఉర్సుఉత్సవాలు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట దర్గాలోని అఫ్జల్ బియాబాని దర్గా ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైంది. ఈ దర్గా సమైక్యతకు ప్రతిరూపంగా, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. క్రీస్తుశకం 1795లో దర్గా ప్రాంతానికి చెందిన సయ్యద్ గులామ్ మొహియుద్దీన్ దంపతులకు హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ జన్మించాడు. ఆయన జీవిత కాలంలో ప్రదర్శించిన మహిమలు, బాధితుల పట్ల చూపిన దయాగుణం వల్ల అనేక మంది స్ఫూర్తిదాయక జీవితంగడిపారు. 1856లో హజరత్ భగవంతుడిలో లీనమైనట్లు చరిత్ర చెబుతోంది. హజరత్ షా బియాబానీ భక్తులు అప్పుడే దర్గాను నిర్మించి ఉర్సు ఉత్సవాలను మొదలెట్టారు. నేటికీ క్రమం తప్పకుండా ఉత్సవాలను నిర్వహిస్తుండడం విశేషం. వంశంలోని ఆరోతరానికి చెందిన హజరత్ ఫాజిల్ బియాబానీని రాజమండ్రి జాగీర్దార్కు దివాన్గా నియమించారు. కొంతకాలం తర్వాత మహమ్మద్ ప్రవక్తకు భక్తునిగా మారి పంచ్గాంజ్ గ్రంథాన్ని పార్సీ భాషలో రాశారు. ఆయన గ్రామాల్లో ఇస్లామ్ ప్రచారం చేస్తూ కాజీపేటకు చేరారు. వీరిలో ఉన్న మత ఆసక్తిని గుర్తించిన నిజాం ప్రభువు కాజీపేట జాగీర్దార్‌తోపాటు ఖాజీ అధికారాలను అప్పగించారు. అది ఖాజీపేట నగర నామకరణకు తోడ్పడిందని పెద్దలు తెలిపారు. వారి కుటుంబంలో జన్మించి వ్యక్తి హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ.

మతసామరస్యానికి ప్రతి కథ కాజీపేట దర్గా

ఉత్సవాలకు హాజరుకానున్న లక్షలాదిమంది భక్తులు



హజరత్ అఫ్జల్ బియాబానీ చరిత్ర ...

విశిష్ట వారసత్వంలోని బియాబానీ వంశంలో జన్మించిన హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానికి చిన్ననాటి నుండే భక్తి భావాలు అలవడ్డాయి. చిన్న వయసులో మిత్రులతో ఆటలాడుతూ తవ్విన గుంట నీళ్లతో నిండటం అందరిని ఆశ్చర్య జాగీర్దార్కు దివాన్గా నియమించారు. కొంతకాలం తర్వాత మహమ్మద్ ప్రవక్తకు భక్తునిగా మారి పంచ్గాంజ్ గ్రంథాన్ని పార్సీ భాషలో రాశారు. ఆయన గ్రామాల్లో ఇస్లామ్ ప్రచారం చేస్తూ కాజీపేటకు చేరారు. ఉత్సవాల ప్రారంభం నుండి నేటి వరకు కోరిన కోరికలు తీర్చే దర్గాగా ప్రసిద్ధిగాంచి వరంగల్ నగరంలోనే కాకుండా దేశం నలుమూలల నుండి భక్తులు ఉత్సవాలకు హాజరవుతారు. ప్రపంచంలోనే ఆకుపచ్చ దర్గాగా కాజీపేట అఫ్జల్ బీయాబానీ దర్గా ప్రసిద్ధిగాంచింది. ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలు 2023 సంవత్సరానికి గాను 13,14,15 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నారు.

దర్గా ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్నదానం : ఖుస్రూపాషా

వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు దర్గా పీఠాధిపతి ఖుస్రు పాషా తెలిపారు. దర్గా ఉత్సవాల్లో భాగంగా ఇస్లామ్ సాంప్రదాయంలో మహామహిమాన్వితుడైన వారివర్గాలకు మాత్రమే ఆకుపచ్చ రంగు వేస్తారని, దర్గా కాజీపేటలోని సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ పేరిట వెలిసిన దర్గాఅని అందువల్ల కాజీపేట దర్గా ప్రత్యేకతను సంతరించుకున్నదని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజలు ఏటా దర్గాను దర్శించుకొని మొక్కులు చెల్లిస్తారని చెప్పారు. 13న గంధం సందల్, 14న ఉర్సు షరీఫ్, 15న బదావా జరుగుతాయనిఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.

నేడు గంధం

దర్గా పీఠాధిపతి ఖుస్రు పాషా భక్తిశ్రద్ధలతో తన ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థనలు చేసి అత్యంత పవిత్రత కలిగిన గంధాన్ని పకీర్ల సత్యాల మధ్య దర్గాకు తీసుకొచ్చి దర్గాలో ఉన్న సమాధిపై లేపనం చేస్తారు. కొన్ని గంటలపాటు పీఠాధిపతి దర్గాకు వచ్చే వరకు భక్తులు ఆ గంధాన్ని తాకి దర్శనం చేసుకుంటారు.

గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని గొర్రెల పెంపకం సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కే లింగయ్యా అన్నారు. మేకలకు బివైద్యం అందించాలని పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్ల పంపిణీ వేగవంతం నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఎలుకతుర్తి మండల సదస్సు గొర్ల కాపర్ల కమ్యూనిటీ హాల్లో కడారి సురేందర్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ, గొల్ల కురుమల అభివద్ధి కోసం గొర్ల పంపిణీ స్కీము ప్రవేశపెట్టి రెండో విడత గొర్ల పంపిణీ కోసం గొల్ల కురుమలు అప్పులు తెచ్చి, డీడీలు కట్టి సంవత్సరాలు దాటుతున్న, తెచ్చిన వాటికి అప్పులు పెరుగుతున్నాయి తప్ప , నేటికీ గొర్ల పంపిణీ చేయలేదని తీవ్రస్థాయిలో ప్రభుత్వ పై మండిపడ్డారు. జిల్లాలో 7735 మందికి గొర్ల పంపిణీ జరగాలి కానీ, గ్రామము లో 10 నుండి 15 మందిని మాత్రమే ఎంపిక చేసి పంపిస్తున్నారని, దీంట్లో కూడా ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని గ్రామాలలో ,ఎంపిక చేసిన క్రమసంఖ్య ప్రకారం పంపకుండా తన ఇష్టం వచ్చినవారికి ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, లేకుంటే ఎమ్మెల్యేల ఇండ్లు ముందు ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. దీనివల్ల గొల్ల కురుమల మధ్య అల్లర్లకు కారణమవుతున్నారని, వెంటనే గొర్ల పంపినిలో ఎమ్మెల్యే జోక్యం ఉండకూడదని, . గొర్ల మేకల పెంపకం దారుల గ్రామీణ సొసైటీలకు ఎన్నికలు జరగకుండా అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలఒకేసారి ఎన్నికలు జరపాలని. డిమాండ్ చేశారు. గొర్రెలు మేకల మేత కోసం ప్రభుత్వ భూములు చెరువులు చెరువు శిఖలలో ఉన్న తుమ్మ చెట్లను కేటాయిస్తూ, 1016, 599 జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .



గొర్రెలు మేకలకు సంవత్సరానికి మూడుసార్లు వేయవలసిన నటల మందులు నేటికీ గొర్లకు మేకలకు వేయకపోవడం చాలా దురదష్టకరమని అన్నారు.తగినన్ని వైద్యశాలలు లేవని ఖాళీగా ఉన్న పశు వైద్య పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మండలం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మండల నూతన కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవ సలహాదారులుగా అల్లి సమ్మయ్య, భాష బోయిన సురేష్, గడ్డం రవి, అధ్యక్షులుగా కడారి సురేందర్ , కార్యదర్శిగా వంగ రమేష్, ఉపాధ్యక్షులుగా కూకట్ల. చంద్రయ్య,దుండ్రు రవీందర్, కోర రవి, సహాయ కార్యదర్శిలుగా కోరే బిక్షపతి, రోడ్డబోయిన సురేష్, భాష బోయిన కుమార్, వెంకటేష్, ఈ కార్యక్రమంలో కోరే అర్జున్, గడ్డం రాజ్ కుమార్, గడ్డం రవీందర్ ,రాజేష్, రవి, వెంకటస్వామి, రాజు కొమురయ్య, రాజయ్య, చంద్రమౌళి ,అల్లి శ్రీనివాస్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

మంత్రి ఎర్రబెల్లి ఇంటిముందు మున్సిపల్ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్నట్లుగా ఇరవై ఒక్క వేల కనీస వేతనం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండవ పిఆర్సి కమిషన్ సిఫారస్ చేయబోయే మధ్యంతర భతి నీ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా ఇవ్వాలని, ఖమ్మం కరీంనగర్ కార్పొరేషన్లలో ఇస్తున్నట్లుగా జవాన్లు, డ్రైవర్లకు రూ.19500లు ఇవ్వాలని, గత రెండు సంవత్సరాల క్రితం నియమించిన 452 మంది పారిశుధ్య కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 60 ప్రకారం 15,600 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో పరిష్కరించవలసిన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా మంత్రి కమిషనర్‌ని ఆదేశించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి తీసుకు పోవాల్సిన డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకుపోయి మునిసిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి ఉప్పలయ్య, టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోట్ల బిక్షపతి, మున్సిపల్ జేఏసీ నాయకులు ఏ ధర్మరాజు ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల ప్రాణాలను కాపాడటం కోసం పారిశుద్ధ్య కార్మికుల తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కరోనా లాంటి మహమ్మారి వైరస్ ని ఎదుర్కొని, ఈ క్రమంలో అనేక మంది ప్రాణాలు పోగొట్టుకొని, తెలంగాణ ప్రజలను రక్షించడం జరిగింది. ఇంట్లో నుంచి ఎవరు బయటికి రాకుండా, లక్షల రూపాయల జీతాలు ఎత్తుకునే ఉద్యోగులు కూడా ప్రాణాలకు భయపడి ఎవరింట్లో వాళ్ళు ఉంటే, అనేకమంది తల్లిదండ్రులు చనిపోతే వారి పిల్లలు బిడ్డలు, కొడుకులు, బంధువులు, ఎవరు పట్టించుకోకుంటే, కనీసం చనిపోయిన వారి దగ్గరికి కూడా రాకుండా ఉంటే, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, కరోనా జబ్బుతో చనిపోయిన శవాలను తమ భుజాలపై ఎత్తుకొని తీసుకెళ్లి దహనం చేసి, మానవత్వాన్ని చాటుకోవడం జరిగింది. అయినా కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి కి అంతటి సేవలు చేసిన, అందరికన్నా ఎక్కువ కష్టపడి, అందరికన్నా తక్కువ జీతాలు పొందుతున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను మాత్రం పర్మనెంట్ చేయకుండా, కనీస వేతనాలు రూ.21వేలు ఇవ్వకుండా, కనీస కనికరం లేకుండా వ్యవహరించడం సరైంది కాదని కార్మిక సంఘాల నాయకులువిమర్శించారు.కావున ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల సేవలను గుర్తించిన వెంటనే ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ కోసం, పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని, 21 వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని, లేనట్లయితే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తమ యొక్క పోరాటాన్ని మరింత ఉధతంగా నిర్వహించాల్సి వస్తుందని, చివరికి సమ్మెలోకి వెళ్లడానికి అయినా సిద్ధమని, అందుకు ఈ ప్రభుత్వమే కారణమని గుర్తించి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, యాస బాబు, ఎం నవనీత, నాగరాజు, టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడుమున్నంగి రఘు, జిల్లా కార్యదర్శి వై, మూర్తి రాజు, దామోదర్, బొక్క ఏలియా, జవాన్లు కార్మికులు పాల్గొన్నారు.

కేయూ జాక్ విద్యార్థుల బంద్ విజయవంతం

నవతెలంగాణ-హన్మకొండ

కేయూ విద్యార్థులపై పోలీసులు అకారణంగా చితకబాదిన సంఘటనపై మంగళవారం వచ్చిన బంద్ విజయవంతం అయిందని బందుకు మద్దతు ఇచ్చిన వివిధ రాజకీయ పార్టీల నేతలకు కతజ్ఞతలని కేయూ జేఏసీ విద్యార్థులు ప్రకటించారు. పీజీ అడ్మిషన్లపై అక్రమాలు చేసినవి వీసీ, రిజిస్ట్రార్ ల సీనియర్ ప్రొఫెసర్ ప్రమోషన్లపై హైకోర్టులో కేసు నడుస్తుందని అన్నారు.వీసీ రమేష్ నిరంకుశ పాలనలో హైకోర్టులో విచ్చల విడిగా కేసులు నమోదు అవుతున్న వీసీ పక్కన కూర్చొన్న సీపీ కోర్టులను ఆశ్రయించండి అనడం బాధాకరం అని అన్నారు. కేయూ వీసీ ప్రొ.తాటికొండ రమేష్ 2021 నే నెలలో ఛార్జ్ తీసుకున్నప్పటి నుండి ఇప్పటి వరకు దాదాపు 20 కి పైన బాధితులు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించారని అంటే ఎంతటి నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాడో అర్థం అవుతుంది. ఇటువంటి నిరంకుశ పాలన నుండి ముక్తి సాదించాలంటే ఉద్యమం తీవ్రతరం చేయాల్సిందేనని విద్యార్థి నాయకులు పిలుపునిస్తున్నారు.

పీహెచ్‌డీ అవకతవకలపై రిజిస్ట్రార్‌పై కోర్టు ధిక్కరణ కేసు ....

కేటగిరీ-1 పీ.ఎచ్.డీ లో అవకతవకలకు పాల్పడ్డారని ఇంగ్లీష్ విభాగానికి చెందిన వరలక్ష్మి వేసిన కేసు లో వీసీ ఇంటర్వ్యూలు అయ్యాక నిబంధనలు మార్చి తప్పు చేసారని హైకోర్టు అడ్మిషన్ల ప్రక్రియను ఆపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయినా కూడా ఉత్తర్వులను లెక్క చేయకుండా అడ్మిషన్లు జరపడంలో అవినీతి వెళ్ళు ఎంతవరకు పాకాయో అర్థం అవుతుందని అన్నారు. హైకోర్టు దిక్కరణకు అప్పటి రిజిస్ట్రార్ ప్రొ.వెంకట రామిరెడ్డి పాల్పడ్డారని వారిని శిక్షించాలని వరలక్ష్మి వేసిన కేసుకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ను హైకోర్టుకు హాజరు కావాలని పిలిచిందంటే యూనివర్సిటీ ప్రతిష్టను అధికారులు ఎంత మంట గలిపారో అర్థం అవుతుంది. ఇలా అడ్మిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆ కేసు పూర్తి డిస్పోజల్ కాకుండానే మళ్ళీ కేటగిరీ -2 పీ.ఎచ్.డీ అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టడం కూడా కోర్టు దిక్కరనే అవుతుందని అన్నారు.



కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులర్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ దశరథం డిమాండ్ చేశారు మంగళవారం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ అనేక సంవత్సరం నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ లిడాక్టర్ శ్రీధర్ కుమార్‌లోధ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి వివిధ విశ్వవిద్యాలయలో పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గత 131 రోజుల నుంచి వివిధ రకాలుగా ఆందోళన పోరాటాలు చేస్తున్న కానీ ప్రభుత్వం దిగిరాకపోవటం మూలంగా గత్యంతరం లేని పరిస్థితులలో ఈ టెంట్ వేసి నిరసనలు తెలియజేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డాదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అద్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుడు తూర్పాటి వెంకటేష్‌లి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వము విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులని రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ దీక్ష శిబిరంలో డాక్టర్ సంగీత్ కుమార్, డాక్టర్ భాగ్య, డాక్టర్ డాక్టర్ సుజాతలి కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ చంద్రశేఖర్' డాక్టర్ నాగయ్య, మంజుల, డాక్టర్ కల్పన, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయ్‌కుమార్, సంతోష్, కుమార్, ఫాతిమా, నీలిమ, స్వప్న , చీకటి శ్రీనివాస్, సాయితరుణ్, డాక్టర్ రణధీర్ రెడ్డి, రాజశ్రీ వాణిశ్రీ ,సాహితీ, సురేందర్, వైష్ణవి, వినుత, రాజేష్ రెడ్డి, యశ్వంత్, ఓవైసీ, బ్లేస్సి ప్రియాంక, సునీత, డాక్టర్ గడ్డం కృష్ణ, విద్యాసాగర్, దయాకర్, విజయ్ కుమార్, రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వచ్చినప్పుడే ధైర్యంగా ఎదుర్కోవాలి

షీటీం సబ్ ఇన్‌స్పెక్టర్ కంచి విద్యాసాగర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమస్యలు వచ్చినప్పుడే ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలని షీటీం సబ్ ఇన్‌స్పెక్టర్ కంచి విద్యాసాగర్ విద్యార్థినీలకు ధైర్యం చెప్పారు. ఏకశిల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలపై వరంగల్ షీటీం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చన్నారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి పిర్యాదు చేయాలన్నారు. అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. షీ టీమ్ మొబైల్ నంబర్లు సీపీ వాట్సాప్ నెంబర్ 8712685257, సీఐ వాట్సాప్‌నెంబర్ 8712685142, ఎస్సై వాట్సాప్ నెంబర్ 8712685270కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పంచుకోవాలన్నారు. అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జితేందర్ రెడ్డి, ప్రిన్సిపల్స్ తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, అధ్యాపకులు విజేందర్‌రెడ్డి బి.రమేశ్, సంతోష్, అంజలి, ఇందు, మౌనిక, షీ టీమ్ నుండి హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.